www.aakshitha.com
People's voice
# అక్షిత
జాతీయ దినపత్రిక
AKSHITHA NATIONAL DAILY

AKSHITHA TV
ప్రతిక్షణం... ప్రజాపక్షం

సంపుటి : 16
సంచిక: 308
శుక్రవారం అక్టోబర్ 16, 2026

aakshithanews | akshithatelugudaily | epaper.aakshitha.com

SIMULTANEOUSLY PUBLISHED FROM NALGONDA | RANGAREDDY | HYDERABAD | KHAMMAM | WARANGAL | MAHABUB NAGAR | KARIMNAGAR | NIZAMABAD | AMARAVATHI

చీఫ్ ఎడిటర్ : ఎం.దాస్ | పేజీలు : 08 | వెల: రూ.5.00

www.aakshitha.com
People's Voice
అక్షిత
AKSHITHA NATIONAL DAILY
For ADVERTISE HERE !
AKSHITHA TV
ప్రతిక్షణం... ప్రజాపక్షం
తక్కువ ఖర్చుతో ... విశాల పబ్లిసిటీ
పుట్టినరోజు, పెళ్ళిరోజు శుభాకాంక్షలు
ఉద్యోగ విరమణ శుభాకాంక్షలు
కోర్ట్ నోటీసులు
పబ్లిక్ & కంపెనీ నోటీసులు
మొదలగు ప్రకటనలకు....
Contact : 8341 855 444
9000 556 444




# సేవ్ వాటర్ సేవ్ పవర్!

- "ఇది ఒక ప్రకృతి విపత్తు"
- కోవిడ్ లాంటి సంక్షోభం
- సంక్షోభంలో తెలంగాణ !!
- వట్టిపోతున్న జలాశయాలు
- యాసంగిలో వరి వద్దు.. తాగునీటికే ప్రాధాన్యం
- సీఎం రేవంత్ రెడ్డి

**హైదరాబాద్, అక్షిత ప్రతినిధి:** సూపర్ ఎల్ నినోతో తెలంగాణ తీవ్ర సంక్షోభంలో చిక్కుకుందని, రాబోయే 8 నుంచి 10 నెలలు అత్యంత క్లిష్టంగా ఉండబోతున్నాయని ముఖ్యమంత్రి ఎ. రేవంత్ రెడ్డి హెచ్చరించారు. అందుబాటులో ఉన్న మంత్రులు, ఉన్నతాధికారులతో ఎల్ నినో ప్రభావంపై చర్చించి కార్యాచరణ రూపొందించామని తెలిపారు. గురువారం సచివాలయంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో సీఎం మాట్లాడుతూ.. "ఇది ఒక ప్రకృతి విపత్తు. 100 దేశాల్లో ఎల్ నినో ప్రభావం ఉంటుందని ప్రకటించారు. తీవ్ర ఎండలు, తాగునీటి కొరత ఏర్పడబోతుందని శాస్త్రవేత్తలు 2026 ప్రారంభంలోనే హెచ్చరించారు. ప్రపంచాన్ని వణికిస్తున్న అతిపెద్ద విపత్తు ఇది. కోవిడ్ వల్ల గతంలో ప్రపంచమే స్తంభించింది. అలాంటి సంక్షోభమే ఎల్ నినో. భూమిపై ఉన్న ప్రతి జీవరాశిపై దీని ప్రభావం ఉంటుంది. 1950 తర్వాత చాలాసార్లు ఎల్ నినో వచ్చింది, కరువుగా పరిగణించాం. కానీ ఈసారి వచ్చిన కరువు పెద్ద విపత్తు. సూపర్ ఎల్ నినోగా పరిగణిస్తున్నారు" అని అన్నారు. వానాకాలంలోనే ఆరుతడి పంటలు వేసుకోవాలని రైతులకు విజ్ఞప్తి చేశామని, తెలంగాణలో వరి పండించే రైతులు ఎక్కువగా ఉన్నా 13 లక్షల ఎకరాల్లో వరి కాకుండా ఇతర పంటలు వేశారని, 56 లక్షల ఎకరాల్లో వరి వేశారని తెలిపారు. అక్టోబర్ నెలలో 15 వేల మెగావాట్లు ఉండాల్సిన విద్యుత్ డిమాండ్ 20 వేల మెగావాట్లకు పెరిగిందని, అదనంగా 5 వేల మెగావాట్ల డిమాండ్ పెరిగిందని చెప్పారు. రాష్ట్రంలోని 30 లక్షల పంప్ సెట్లు ఆన్ అయ్యాయని, మార్చిలో ఉండాల్సిన ఉష్ణోగ్రత అక్టోబర్‌లో ఉందని తెలిపారు. డిప్యూటీ సీఎం భట్టి, విద్యుత్ శాఖ అధికారులను మనస్ఫూర్తిగా అభినందిస్తున్నానని, ఈరోజు 20,003 మెగావాట్ల విద్యుత్ వినియోగం జరిగిందని అన్నారు. మార్కెట్ డిమాండ్‌కు అనుగుణంగా విద్యుత్ సరఫరా చేయడం ద్వారా విద్యుత్ శాఖ మంత్రి, అధికారులు చిత్తశుద్ధిని చూపించారని అన్నారు. ఈ 13 ఏళ్లలో 14 వేల మెగావాట్ల అదనపు డిమాండ్ పెరిగితే, ఈ రెండేళ్లలోనే 6, 7 వేల మెగావాట్ల డిమాండ్ పెరిగిందని తెలిపారు.

మరో 20 రోజుల్లో వానాకాలం పంటలు కోతకు వస్తాయని, చేతికొచ్చిన పంట ఎండిపోకూడదన్న లక్ష్యంతో మార్కెట్‌లో ఏ ధరకు విద్యుత్ దొరికినా కొనుగోలు చేసి రైతులకు అందిస్తున్నామని చెప్పారు.



కర్ణాటక, తమిళనాడు, కేరళ, ఆంధ్రప్రదేశ్, మహారాష్ట్ర రాష్ట్రాలు కూడా విద్యుత్ కొరతతో ఉన్నాయని, రైతులు మనోధైర్యం కోల్పోకుండా తమ ప్రభుత్వం విద్యుత్ సరఫరా చేస్తోందని అన్నారు. కృష్ణా బేసిన్‌లో 72 శాతం, గోదావరి బేసిన్‌లో 40 శాతం నీటి నిల్వలు తక్కువగా ఉన్నాయని, 23 శాతం లోటు వర్షపాతం ఉందని, అన్ని రిజర్వాయర్లు వట్టిపోయే దశలో ఉన్నాయని తెలిపారు. 24 వేల గ్రామాలకు మంచినీటి సరఫరా చేయాల్సి ఉందని, తాగునీటికే క్లిష్ట పరిస్థితి ఉందని, చలికాలం ఎండాకాలంలా ఉందని అన్నారు. సాధారణంగా 460 టీఎంసీలు ఉండాల్సిన చోట ఇప్పుడు కేవలం 209 టీఎంసీలు మాత్రమే అందుబాటులో ఉన్నాయని, ఈ నీటిని పంటలకు మిగతా 2లో..



## అద్దాల మెడలో కూర్చోలే?

- రాహుల్ యాత్రపై మండిపడ్డ సిజెఐ
- సీఈసీ, ఎన్నికల కమీషనర్లకు నోటీసులు

**హైదరాబాద్, అక్షిత ప్రతినిధి:**

ప్రధాన ఎన్నికల కమిషనర్‌కు వ్యతిరేకంగా పిటిషన్ దాఖలు చేయడానికి ప్రతిపక్ష నాయకుడు రాహుల్ గాంధీ సుప్రీంకోర్టు కు చేపట్టిన పాదయాత్ర, నిరసన ప్రదర్శనలపై గురువారం అత్యున్నత న్యాయస్థానం తీవ్రస్థాయిలో వ్యాఖ్యలు చేసింది.

రాహుల్ ర్యాలీపై ప్రధాన న్యాయమూర్తి జస్టిస్ సూర్య కాంత్ స్పందిస్తూ 'న్యాయవ్యవస్థను ఎవ్వరూ బెదిరించలేరు' అని స్పష్టం చేశారు. రాహుల్ గాంధీ తాను సుప్రీంకోర్టు వరకు చేపట్టిన ర్యాలీపై తప్పనిసరిగా వివరణ ఇవ్వాలని కోర్టు సూచించింది.

ఎస్ఐఆర్ ప్రక్రియపై నిర్ణయాలకు సంబంధించి కేంద్ర ఎన్నికల సంఘం పనితీరును ప్రశ్నిస్తూ రాహుల్ గాంధీ, ఇతర 'ఇండియా' కూటమి నాయకులు దాఖలు చేసిన పిటిషన్లపై సుప్రీంకోర్టు ప్రధాన న్యాయమూర్తి జస్టిస్ సూర్యకాంత్, జస్టిస్ జోయ్‌మాల్యా బాగ్చి ఆధ్వర్యంలోని ద్విసభ్య ధర్మాసనం విచారణ చేపట్టింది.

ఈ పిటిషన్లపై ఎన్నికల సంఘం, సీఈసీ, ఇద్దరు ఎన్నికల కమిషనర్లకు కోర్టు నోటీసులు జారీ చేసింది. అయితే నోటీసులు ఇచ్చినంత మాత్రాన రాజకీయ నాయకుల మిగతా 2లో..

## సింగరేణికి మరణ శాసనం

- విదేశీ బొగ్గుకు వెంపర్లాట
- రూ.3 వేల కోట్ల విదేశీ బొగ్గు స్కామ్ ఆపండి
- రేవంత్‌రెడ్డికి కేటీఆర్‌బహిరంగ లేఖ
- భోత్రా లాజిస్టిక్స్‌తోప్రభుత్వం, సింగరేణి
- రహస్య అగ్రిమెంట్లు బయటపెట్టాలి
- కుంభకోణంపై స్వతంత్ర సంస్థతో విచారణ జరిపించాలి
- మాజీ మంత్రి కేటీఆర్



**హైదరాబాద్, అక్షిత ప్రతినిధి:**

రాష్ట్రంలో కావాలనే బొగ్గు, కరెంటు సంక్షోభాన్ని సృష్టించి.. విదేశీ బొగ్గు దిగుమతి ముసుగులో రూ.3 వేల కోట్ల భారీ స్కామ్‌కు రేవంత్ రెడ్డి కుట్ర చేస్తున్నారని బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ ఆరోపించారు. భోత్రా లాజిస్టిక్స్ అనే అనుమానాస్పద కంపెనీతో ముఖ్యమంత్రి ముందే చీకటి ఒప్పందం కుదుర్చుకుందన్నారు. మిగతా 2లో..

## భూ మాయ?

- ధరణి, భూ భారతిలో అక్రమాలు
- 24 లక్షల ఎకరాల అటవీ భూమి ఏమైంది?
- మహేశ్వర్ రెడ్డి

**హైదరాబాద్, అక్షిత ప్రతినిధి:**

తెలంగాణలో దాదాపు 24 లక్షల ఎకరాల అటవీ భూమి లెక్కల్లో వ్యత్యాసం కనిపిస్తోందని, ఆ భూమి ఏమైందో ప్రభుత్వం స్పష్టం చేయాలని బీజేపీ శాసన సభాపక్ష నేత ఏలేటి మహేశ్వర్ రెడ్డి డిమాండ్ చేశారు. రాష్ట్రంలో లక్షలాది ఎకరాల ప్రభుత్వ, అసైన్డ్ భూములు అన్యాక్రాంతమవుతున్నాయని, ప్రముఖ నాయకులే ఈ భూకబ్జాలకు



పాల్పడుతున్నారని ఆయన తీవ్ర ఆరోపణలు చేశారు. నేడు హైదరాబాద్‌లోని బీజేపీ రాష్ట్ర కార్యాలయంలో ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో, పవర్‌పాయింట్ ప్రజెంటేషన్ ద్వారా భూముల అక్రమాలకు సంబంధించిన గణాంకాలను ఆయన వివరించారు. అధికారిక రికార్డుల ప్రకారం రాష్ట్రంలో 66,33,313 ఎకరాల అటవీ భూమి ఉండాల్సి ఉండగా, మిగతా 2లో..



## వరంగల్ వస్త్ర పరిశ్రమకు మహర్దశ!

- కాకతీయ మెగా టెక్స్‌టైల్ పార్క్‌లో పరిశ్రమల తనిఖీ
- వరంగల్‌లో వస్త్ర పరిశ్రమ
- అభివృద్ధికి ప్రత్యేక చర్యలు
- సబ్యసాచి ఘోష్

**వరంగల్, అక్షిత బ్యూరో :** వరంగల్ జిల్లాలో వస్త్ర పరిశ్రమ అభివృద్ధికి ఉన్న అపారమైన అవకాశాలను సద్వినియోగం చేసుకోవాలని, పరిశ్రమల పురోగతికి అవసరమైన చర్యలపై ప్రత్యేక దృష్టి సారించాలని తెలంగాణ ప్రభుత్వ పరిశ్రమలు, వాణిజ్య శాఖ ప్రత్యేక ప్రధాన కార్యదర్శి సబ్యసాచి ఘోష్, ఐఏఎస్ అధికారులకు సూచించారు.

గురువారం ఆయన వరంగల్‌లోని కాకతీయ మెగా టెక్స్‌టైల్ పార్క్‌ను సందర్శించారు. పార్క్‌లో కార్యకలాపాలు నిర్వహిస్తున్న కిటెక్స్, యంగ్‌వన్, గణేశా కంపెనీలను స్వయంగా తనిఖీ చేశారు. ఆయా పరిశ్రమల్లోని ఉత్పత్తి కార్యకలాపాలు, మిగతా 2లో..

## నీటి లభ్యతపై పక్కా ప్లాన్

- తాగునీటి సమస్యలు తలెత్తొద్దు
- తాగునీటి సరఫరాకు
- ప్రత్యామ్నాయ ప్రణాళికలు
- రానున్న 15-20 రోజులు
- పంటలకు కీలకం
- సాగుకు నిరంతర విద్యుత్ సరఫరా
- ప్రధాన కార్యదర్శి సంజయ్ జాజు



**సంగారెడ్డి, అక్షిత బ్యూరో:**

రాష్ట్రంలో ఎల్‌నినో ప్రభావంతో వాతావరణ పరిస్థితుల్లో చోటు చేసుకుంటున్న మార్పులు, నీటి లభ్యతపై వాటి ప్రభావాన్ని అంచనా వేసేందుకు రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి సంజయ్ జాజు నేడు క్షేత్రస్థాయి పర్యటనకు శ్రీకారం చుట్టారు. ఇందులో భాగంగా సింగూరు, మంజీరా జలాశయాల్లో నీటి లభ్యతను పరిశీలిస్తూ, హైదరాబాద్‌తో పాటు సంగారెడ్డి, కామారెడ్డి, నిజామాబాద్, మెదక్ జిల్లాల్లో తాగునీటి సరఫరాకు ఎలాంటి ఇబ్బందులు తలెత్తకుండా ప్రభుత్వం రూపొందించిన ప్రత్యామ్నాయ ప్రణాళికల అమలుపై సంబంధిత ఉన్నతాధికారులతో మిగతా 2లో..




## సంపద సృష్టికర్తలకు సర్కార్ అండ

- సింగిల్ విండోతో అనుమతులు
- భూమి, విద్యుత్, నీటి వసతుల కల్పన
- పారిశ్రామికవేత్తలకు గార్డియన్‌గా ఉంటా
- డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క



**హైదరాబాద్, అక్షిత ప్రతినిధి:**

"తెలంగాణలో పెట్టుబడులు పెట్టండి.. మీ అభివృద్ధికి ప్రభుత్వం అండగా ఉంటుంది. పరిశ్రమల స్థాపనకు సింగిల్ విండో అనుమతులు, భూమి, విద్యుత్, నీటి సదుపాయాలు కల్పిస్తాం. హైదరాబాద్ పెట్టుబడులకు అత్యంత సురక్షితమైన, అనుకూలమైన గమ్యస్థానం. ప్రపంచవ్యాప్తంగా ఉన్న పారిశ్రామికవేత్తలు తెలంగాణలో పెట్టుబడులు పెట్టి రాష్ట్ర ప్రగతిలో భాగస్వాములు కావాలి" అని ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్క పిలుపునిచ్చారు. సమాఖ్య చాంబర్ ఆఫ్ కామర్స్‌కు తాను గార్డియన్‌గా వ్యవహరిస్తానని, రాష్ట్ర ఆర్థికాభివృద్ధికి దోహదపడే పారిశ్రామికవేత్తలకు అవసరమైన సహకారం అందించేందుకు కృషి చేస్తానని స్పష్టం చేశారు. హైటెక్స్‌లో నిర్వహించిన సమాఖ్య చాంబర్ ఆఫ్ కామర్స్ గ్లోబల్ బిజినెస్ మీట్-2026లో ఆయన మాట్లాడుతూ, సంపద మిగతా 2లో..

## తారాస్థాయికి 'సర్' లొల్లి

- 17 రాష్ట్రాలు/కేంద్రపాలిత ప్రాంతాల్లో 'స్పెషల్ సమ్మరీ రివిజన్'
- ఓటర్ల జాబితా స్పెషల్
- ఇంటెన్సివ్ రివిజన్‌పై తీవ్ర వివాదం
- 17 రాష్ట్రాల్లో స్పెషల్
- సమ్మరీ రివిజన్‌కు ఈసీ ఆదేశం
- 2027 జనవరి 1ని అర్హత తేదీగా నిర్ణయించిన ఎన్నికల సంఘం

**హైదరాబాద్, అక్షిత ప్రతినిధి:**

దేశవ్యాప్తంగా ఓటర్ల జాబితా 'స్పెషల్ ఇంటెన్సివ్ రివిజన్' (సర్) ప్రక్రియపై చెలరేగుతున్న వివాదాల నేపథ్యంలో భారత ఎన్నికల సంఘం (ఈసీఐ) కీలక నిర్ణయం తీసుకుంది. 'సర్' నిర్వహణలో తలెత్తిన లోపాలను సరిదిద్దే లక్ష్యంతో, 17 రాష్ట్రాలు/కేంద్రపాలిత ప్రాంతాల్లో ఓటర్ల జాబితాకు "స్పెషల్ సమ్మరీ రివిజన్" (ఎస్ఎస్ఆర్) చేపట్టాలని గురువారం ఆదేశాలు జారీ చేసింది. మిగతా 2లో..






## కార్మికుల సంక్షేమ బోర్డు ప్రక్షాళన!

- ఏళ్ల తరబడి అధికారుల తిష్ట !!
- 2018 నుంచి క్లెయిమ్‌లపై సమగ్ర విజిలెన్స్ విచారణ
- అక్రమాలకు పాల్పడిన వారెవరైనా ఉపేక్షించం
- నా సిఫారసు లేఖతో
- క్లెయిమ్ మంజూరైనట్లు వచ్చిన వార్తలు అవాస్తవం
- మంత్రి వివేక్ వెంకటస్వామి

**హైదరాబాద్, అక్షిత ప్రతినిధి :**

కార్మికుల సంక్షేమ నిధులను పరిరక్షించడంతో పాటు పరిపాలనలో పారదర్శకతే లక్ష్యంగా కార్మిక శాఖలో సమూల ప్రక్షాళన చేపట్టనున్నట్లు శక్తి, గనుల శాఖ మంత్రి వివేక్ వెంకటస్వామి తెలిపారు. తెలంగాణ భవన మరియు ఇతర నిర్మాణ కార్మికుల సంక్షేమ బోర్డులో క్లెయిమ్‌ల పరిష్కార ప్రక్రియను ప్రక్షాళన చేయడంతో పాటు, ఏళ్ల తరబడి ఒకే చోట తిష్టవేసిన అధికారులను మిగతా 2లో..

www.aakshitha.com
People's voice
అక్షిత
జాతీయ దినపత్రిక
AKSHITHA NATIONAL DAILY


# అద్దాల మెడలో కూర్చోలేదు?

(మొదటి పేజీ తరువాయి)

ప్రవర్తనను సమర్థించినట్లు కాదని సుప్రీంకోర్టు స్పష్టం చేసింది. "మేము నోటీసులు జారీ చేస్తున్నాం, కానీ తదుపరి విచారణ నాటికి ఆయన (రాహుల్ గాంధీ) ప్రవర్తన ఏమిటో తెలుసుకోవాలనుకుంటున్నాం" అని సీజేఐ సూర్య కాంత్ పేర్కొన్నారు.

నిరసన వ్యవహారాన్ని సొలిసిటర్ జనరల్ తుషార్ మెహతా, న్యాయవాది గౌరవ్ భాటియాలు కోర్టు దృష్టికి తీసుకురావడంతో ధర్మాసనం ఈ ఘాటు వ్యాఖ్యలు చేసింది. "రాజకీయ ర్యాలీలతో ఈ కోర్టును చుట్టుముట్టడం ఆమోదయోగ్యం కాదు. సుప్రీంకోర్టులో జరుగకూడనిది జరిగింది" అని గౌరవ్ భాటియా గుర్తుచేశారు. ఈ సమయంలో సీజేఐ స్పందిస్తూ 'న్యాయవ్యవస్థను ఎవ్వరూ బెదిరించలేరు' అని తేల్చి చెప్పారు. ఈ నిరసనలు, మార్చ్ అనేవి న్యాయస్థానంపై ఒత్తిడి తెచ్చే ప్రయత్నమేనని భాటియా పేర్కొనగా, ఆ ప్రయత్నాలను 'బలహీనమైనవి'గా సీజేఐ అభివర్ణించారు.

"ఇలాంటి బలహీనమైన ప్రయత్నాలను ఎవరూ పట్టించుకోరు. బయట వాళ్లు రకరకాల ప్రకటనలు చేస్తుంటారు. మేమేమీ అద్దాల మేడల్లో కూర్చోలేదు, బయట ఏం జరుగుతుందో మాకు అన్నీ తెలుసు" అని ధర్మాసనం వ్యాఖ్యానించింది. అలాగే, సుప్రీంకోర్టుకు చేపట్టిన ప్రదర్శన విషయంలో దాఖలైన ప్రత్యేక పిటిషన్‌పై రాహుల్ గాంధీ, అఖిలేష్ యాదవ్‌లతో పాటు మరికొందరికి కోర్టు నోటీసులు జారీ చేసింది. ఇండియా కూటమి నిరసన సమయంలో సుప్రీంకోర్టు ప్రాంగణంలో నమోదైన సీసీటీవీ రికార్డింగులను భద్రపరచాలని కోర్టు ఆదేశించింది.

సోమవారం, అక్టోబర్ 12న సెంట్రల్ ఢిల్లీలోని బారాఖంబా రోడ్ నుంచి రాహుల్ గాంధీ నాయకత్వంలో 'ఇండియా' కూటమి మార్చ్ ప్రారంభమై సుప్రీంకోర్టు వరకు సాగింది. ఈ నిరసన వల్ల కోర్టు ప్రాంగణంలో భారీగా జనం గుమిగూడారు. అంతకుముందు, ఎస్ఐఆర్ ప్రక్రియ, ఎన్నికల సంఘం పనితీరుకు సంబంధించిన అంశాలపై చర్చించేందుకు రాహుల్ గాంధీ కోరిన అపాయింట్‌మెంట్‌ను సీజేఐ సూర్య కాంత్ తిరస్కరించారు.

సదరు అంశాలు ఇప్పటికే సుప్రీంకోర్టు పరిధిలో పెండింగ్‌లో ఉన్నాయని పేర్కొంటూ సీజేఐ ఆ అభ్యర్థనను తోసిపుచ్చారు. పాలనాపరమైన అంశాల్లో ప్రభుత్వం పనిచేసే తీరులో కోర్టు జోక్యం చేసుకోలేదని, అయితే సరైన ఉపశమనం కోసం న్యాయపరంగా కోర్టును ఆశ్రయించేందుకు నాయకులకు పూర్తి స్వేచ్ఛ ఉందని స్పష్టం చేశారు.

ఎన్నికల సంఘానికి వ్యతిరేకంగా రాహుల్ గాంధీ, కాంగ్రెస్ అధ్యక్షుడు మల్లికార్జున ఖర్గే, తృణమూల్ కాంగ్రెస్ ఎంపీ సౌగత రాయ్, ఎస్పీ అధినేత అఖిలేష్ యాదవ్, ఆర్జేడీ నేత తేజస్వి ప్రసాద్ యాదవ్, ఎన్సీపీ (ఎస్పీ)కి చెందిన సుప్రియా సూలే, శివసేన (యూబీటీ) నేత సంజయ్ రౌత్, సీపీఐకి చెందిన డి. రాజా, జార్ఖండ్ ముక్తి మోర్చాకు చెందిన మహువా మాజీ, సీపీఎం నేత ఎంఏ బేబీ, ఇండియన్ యూనియన్ ముస్లిం లీగ్ నేత ఇటి మహమ్మద్ బషీర్ ఈ పిటిషన్ దాఖలు చేశారు.

ఈ పిటిషన్‌లో 'ఇండియా' కూటమి తన పది ప్రధాన డిమాండ్లను కోర్టు ముందుంచింది. ఎస్ఐఆర్‌కు సంబంధించిన అన్ని రికార్డులను సమర్పించేలా ఆదేశించడం, ఎస్ఐఆర్ నిర్వహణ రాజ్యాంగ చెల్లుబాటును పరిశీలించడం, బాధ్యులైన అధికారులపై చర్యలు తీసుకోవడం, పిటిషన్లపై ఫిర్యాదులను పరిష్కరించడం, స్వతంత్ర కమిటీతో ఆడిట్ జరిపించడం వంటివి అందులో ఉన్నాయి. ఇదే సమయంలో జంతర్ మంతర్ అంశంపై కూడా కోర్టు స్పందించింది. జంతర్ మంతర్‌ను నిరసన ప్రదేశ జాబితా నుంచి ఢిల్లీ ప్రభుత్వం తొలగించిన సంగతి తెలిసిందే. ఈ అంశంపై స్పందించిన కోర్టు ఢిల్లీ ప్రభుత్వం తీసుకున్న నిర్ణయంపై వివరణ ఇవ్వాలని నోటీసులు జారీ చేసింది. సీఈసీ జ్ఞానేష్ కుమార్ రాజీనామా డిమాండ్‌తో సీజేపీ నేతలు జంతర్ మంతర్ వద్ద ఆందోళన నిర్వహించాలనుకున్నారు.

దీంతో ఆ ప్రదేశాన్ని నిరసన ప్రదేశంగా తొలగిస్తూ ఢిల్లీ ప్రభుత్వం ఆదేశాలు జారీ చేసింది. ఈ నిర్ణయాన్ని సవాలు చేస్తూ సీజేపీ తరఫున సుప్రీంకోర్టులో పిటిషన్ దాఖలైంది. జంతర్ మంతర్‌ను తిరిగి నిరసన ప్రదేశంగా మార్చాలని ఆ పిటిషన్‌లో కోరారు. దీన్ని విచారణకు స్వీకరించిన కోర్టు ఢిల్లీ ప్రభుత్వానికి నోటీసులు ఇచ్చింది.

# భూ మాయ?

(మొదటి పేజీ తరువాయి)

మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి కేవలం 42.53 లక్షల ఎకరాలు మాత్రమే ఉన్నట్లు పేర్కొన్నారని మహేశ్వర్ రెడ్డి తెలిపారు. ఈ భారీ వ్యత్యాసంపై ఆయన ప్రభుత్వాన్ని నిలదీశారు. ప్రభుత్వం అసైన్డ్ భూముల విక్రయానికి సిద్ధమవుతోందని, ఇది పేద ప్రజలకు తీరని అన్యాయం చేయడమేనని ఆయన విమర్శించారు. గతంలోని ధరణి పోర్టల్ నుంచి నేటి భూభారతి వరకు కేవలం పేర్లు మాత్రమే మారాయని, అక్రమాలు మాత్రం యథాతథంగా కొనసాగుతున్నాయని మహేశ్వర్ రెడ్డి ఆరోపించారు. గతంలో న్యాయస్థానం రాజ్యాంగ విరుద్ధమని స్పష్టం చేసిన సెక్షన్ 22ఏను, ప్రభుత్వం కొన్ని సవరణలతో నేటికీ కొనసాగించడంపై ఆయన తీవ్ర అభ్యంతరం వ్యక్తం చేశారు. గత బీఆర్ఎస్ ప్రభుత్వ హయాంలో జరిగిన అవినీతిపై సీబీఐ విచారణ జరిపించేందుకు ప్రస్తుత కాంగ్రెస్ ప్రభుత్వం ఎందుకు వెనుకాడుతోందని ఆయన ప్రశ్నించారు. ఈ ఆరోపణలతో తెలంగాణలో భూ రికార్డులు, ప్రభుత్వ భూముల పరిరక్షణపై రాజకీయ చర్చ మరింత ఊపందుకుంది.

# నీటి లభ్యతపై పక్కా ప్లాన్

(మొదటి పేజీ తరువాయి)

సమీక్ష నిర్వహించారు.సింగూరు, మంజీరా జలాశయాల్లో నీటి నిల్వలు తగ్గుతున్న నేపథ్యంలో అందుబాటులో ఉన్న నీటి వనరులను సమర్థవంతంగా వినియోగించుకోవాలని, రానున్న రోజుల్లో తాగునీటి అవసరాలను దృష్టిలో ఉంచుకుని ముందస్తు కార్యాచరణను పటిష్టంగా అమలు చేయాలని అధికారులకు సూచించారు. భూగర్భ జలమట్టాలు తగ్గుతున్న పరిస్థితుల్లో నీటి వినియోగంపై ప్రత్యేక దృష్టి సారించాలని, రానున్న 15 రోజులకు నీటి లభ్యతను అంచనా వేసుకుని తగిన నిర్వహణ చర్యలు చేపట్టాలని స్పష్టం చేశారు.

ఫిబ్రవరి నెలలో సాధారణ పరిస్థితులతో పోలిస్తే ఉష్ణోగ్రతలు సుమారు 2–-3 డిగ్రీల మేర అధికంగా నమోదవుతున్నాయని, ఈ కాలానికి ఇది అసాధారణ పరిస్థితి అని ప్రధాన కార్యదర్శి పేర్కొన్నారు. ఈ వాతావరణ మార్పులు పంటలపై చూపే ప్రభావాన్ని సంబంధిత శాఖలు నిశితంగా పరిశీలించాలని సూచించారు. ముఖ్యంగా రానున్న 15–20 రోజులు పొలాల్లో ఉన్న పంటలకు అత్యంత కీలకమైనందున రైతులు అప్రమత్తంగా ఉండాలని, వ్యవసాయ శాఖ అధికారులు క్షేత్రస్థాయిలో రైతులకు అవసరమైన సూచనలు అందించాలని తెలిపారు.

వ్యవసాయ అవసరాలకు అంతరాయం లేకుండా విద్యుత్ సరఫరా చేయాలని విద్యుత్ శాఖ అధికారులకు ఆదేశాలు జారీ చేసినట్లు ప్రధాన కార్యదర్శి తెలిపారు. ప్రస్తుత వాతావరణ పరిస్థితులు, నీటి లభ్యతను దృష్టిలో ఉంచుకుని వ్యవసాయ, విద్యుత్, నీటిపారుదల తదితర శాఖలు సమన్వయంతో పనిచేయాలని సూచించారు.క్షేత్రస్థాయిలో వాస్తవ పరిస్థితులను స్వయంగా అంచనా వేయడంతో పాటు, రైతులు, స్థానిక ప్రజలతో మాట్లాడి వారి అవసరాలను తెలుసుకోవాలని, ప్రభుత్వం చేపడుతున్న ముందస్తు చర్యలపై ప్రజలకు అవగాహన కల్పించాలని అధికారులకు సూచించారు. ఈ సమీక్షలో నారాయణఖేడ్ ఎమ్మెల్యే సంజీవరెడ్డి, జిల్లా కలెక్టర్‌తో పాటు రాష్ట్రస్థాయి, జిల్లా స్థాయి అధికారులు పాల్గొన్నారు.

# వరంగల్ వస్త్ర పరిశ్రమకు మహర్దశ!

(మొదటి పేజీ తరువాయి)

పనితీరును పరిశీలించి, సంబంధిత అంశాలపై అధికారులు, పరిశ్రమల ప్రతినిధులతో ముచ్చటించారు.అనంతరం అధికారులతో నిర్వహించిన సమీక్షలో వస్త్ర పరిశ్రమ అభివృద్ధికి సంబంధించిన పలు అంశాలపై చర్చించారు. వరంగల్ ప్రాంతంలో వస్త్ర పరిశ్రమలకు మరింత ప్రోత్సాహం కల్పించాలని, స్థానిక ఉత్పత్తులకు మార్కెటింగ్ అవకాశాలను పెంపొందించాలని సూచించారు. పరిశ్రమల అభివృద్ధికి తీసుకోవాల్సిన చర్యలను క్షుణ్ణంగా పరిశీలించి, తగిన ప్రతిపాదనలతో ముందుకు రావాలని అధికారులను ఆదేశించారు.వస్త్ర పరిశ్రమ రంగం అభివృద్ధి చెందడం ద్వారా స్థానికంగా పరిశ్రమల విస్తరణకు, ఈ ప్రాంత ఆర్థిక పురోగతికి దోహదపడుతుందని ఆయన అభిప్రాయపడ్డారు. సంబంధిత శాఖలన్నీ సమన్వయంతో పనిచేసి, పరిశ్రమలకు అవసరమైన సహకారాన్ని సకాలంలో అందించాలని సూచించారు. ఈ కార్యక్రమంలో వరంగల్ అదనపు కలెక్టర్ (రెవెన్యూ)





ఎల్. కిషోర్ కుమార్, చేనేత మరియు వస్త్ర శాఖ అదనపు సంచాలకులు ఎన్. వెంకటేశ్వరరావు, ఏడీ శ్రీకాంత్ రెడ్డి, టీజీఐఐసీ జోనల్ మేనేజర్ స్వామి, నారాయణ రెడ్డి, టీటీడీఓ, సంగెం తహసీల్దార్ జి. రాజ్ కుమార్ తదితరులు పాల్గొన్నారు.

# కార్మికుల సంక్షేమ బోర్డు ప్రక్షాళన!

(మొదటి పేజీ తరువాయి)

త్వరలోనే బదిలీ చేస్తామని తెలిపారు. కార్మికుల సంక్షేమానికి సంబంధించిన ప్రతి రూపాయి సక్రమంగా వినియోగమయ్యేలా పటిష్ఠమైన వ్యవస్థను రూపొందిస్తామన్నారు.

సచివాలయంలో గురువారం నిర్వహించిన మీడియా సమావేశంలో మంత్రి మాట్లాడారు. కార్మిక శాఖలో క్లెయిమ్‌ల ప్రాసెసింగ్‌లో అవకతవకలు జరిగినట్లు గుర్తించిన వెంటనే ప్రభుత్వం చర్యలు ప్రారంభించిందని తెలిపారు. ప్రాథమిక ఆధారాల మేరకు ఇద్దరు అధికారులను ఇప్పటికే సస్పెండ్ చేశామని, వ్యవహారంపై సమగ్ర విజిలెన్స్ విచారణకు ఆదేశించామని వెల్లడించారు. విచారణలో ఎవరిపాత్ర బయటపడినా కఠిన చర్యలు తీసుకుంటామని స్పష్టం చేశారు.

కార్మికుల పరిహార క్లెయిమ్‌ల పరిష్కారంలో పారదర్శకత లోపించడాన్ని ప్రభుత్వం తీవ్రంగా పరిగణిస్తోందని మంత్రి తెలిపారు. బోగస్ పత్రాలు, నకిలీ మరణ ధ్రువీకరణ పత్రాల ఆధారంగా అక్రమంగా క్లెయిమ్‌లు పొందినట్లు ఆరోపణలు రావడంతో 2018 నుంచి ఇప్పటివరకు నమోదైన అన్ని రకాల క్లెయిమ్‌లను సమగ్రంగా పరిశీలించాలని ఆదేశించినట్లు చెప్పారు. జాయింట్ లేబర్ కమిషనర్ స్థాయిలో ప్రాథమిక విచారణ జరిపి ఇద్దరు అధికారులపై చర్యలు తీసుకున్నామని వివరించారు. దాని ఆధారంగా విజిలెన్స్ విచారణకు ఆదేశించినట్లు తెలిపారు.

విజిలెన్స్ నివేదిక నెల, రెండు నెలల్లో వచ్చే అవకాశం ఉందని, నివేదిక అందిన వెంటనే బాధ్యులపై చట్టప్రకారం చర్యలు తీసుకుంటామని పేర్కొన్నారు. తప్పు చేసిన అధికారులు ఎంతటి వారైనా ఉపేక్షించబోమని స్పష్టం చేశారు.

క్లెయిమ్‌ల పరిశీలన, పరిహారం మంజూరు, చెల్లింపుల బాధ్యత సంబంధిత కార్మిక శాఖ అధికారులదేనని మంత్రి తెలిపారు. బోర్డులోని విధానాలను సమీక్షించి, అక్రమాలకు ఆస్కారం లేకుండా ప్రక్రియలను మరింత పటిష్ఠం చేస్తామన్నారు. వివిధ సంస్థలు, నిర్మాణదారుల నుంచి వసూలు కావాల్సిన వందల కోట్ల రూపాయల లేబర్ సెస్సును నిబంధనల ప్రకారం పెనాల్టీలతో సహా వసూలు చేస్తామని వెల్లడించారు.తన సిఫారసు లేఖ ఆధారంగా కార్మికుల పరిహార క్లెయిమ్ మంజూరైనట్లు ఒక పత్రికలో వచ్చిన కథనాలు అవాస్తవమని మంత్రి వివేక్ వెంకటస్వామి స్పష్టం చేశారు. ప్రజలు తమ సమస్యల పరిష్కారం కోసం ప్రజాప్రతినిధులను ఆశ్రయించడం సహజమని, సంబంధిత అధికారులకు నిబంధనల ప్రకారం పరిశీలించాలని సూచించడం సాధారణ విధానమని చెప్పారు. తన వద్దకు వచ్చిన దరఖాస్తుపై నిబంధనల ప్రకారం పరిశీలించి తగిన చర్యలు తీసుకోవాలని మాత్రమే సూచించానని వివరించారు. అధికారులు నిబంధనలకు విరుద్ధంగా ఉండటంతో ఆ దరఖాస్తును తిరస్కరించారని, దరఖాస్తుదారుడికి ప్రభుత్వం నుంచి ఎలాంటి పరిహారం చెల్లించలేదని తెలిపారు. చెల్లింపే జరగనప్పుడు తన సిఫారసుతో క్లెయిమ్ మంజూరైనట్లు ప్రచారం చేయడం సరికాదన్నారు. వాస్తవాలను నిర్ధారించుకున్న తర్వాతే వార్తలు ప్రచురించాలని మీడియాకు విజ్ఞప్తి చేశారు.

సింగరేణి సంస్థ పరిస్థితిపై బీఆర్ఎస్ నేతలు మాట్లాడటం విడ్డూరంగా ఉందని మంత్రి అన్నారు. బీఆర్ఎస్ పదేళ్ల పాలనలో సింగరేణిలో ఉద్యోగుల సంఖ్య లక్ష నుంచి 38 వేలకు పడిపోయిందని, దాదాపు 62 వేల ఉద్యోగాలు తగ్గిపోయాయని అన్నారు. ఆ పదేళ్లలో ఒక్క కొత్త బొగ్గు గని కూడా సంస్థకు రాలేదని పేర్కొన్నారు.

బొగ్గు గనుల వేలం చట్టానికి పార్లమెంట్‌లో అనుకూలంగా ఓటేసింది బీఆర్ఎస్ ఎంపీలేనని మంత్రి గుర్తుచేశారు. రాష్ట్ర ప్రభుత్వ రంగ సంస్థలకు గనులు కేటాయించే అవకాశాలపై కేంద్ర ప్రభుత్వం లేఖ రాసినా అప్పటి ప్రభుత్వం స్పందించలేదని అన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి సహకారంతో వేలంలో పాల్గొని ఆర్కేఓసీ మైన్, తాడిచర్లలో మరో గనిని సింగరేణికి దక్కేలా చర్యలు తీసుకున్నామని తెలిపారు.

కొత్త గనుల ఏర్పాటు ద్వారా బొగ్గు ఉత్పత్తి పెరగడంతో పాటు స్థానిక యువతకు ఉపాధి అవకాశాలు పెరుగుతాయని చెప్పారు. సంస్థ భవిష్యత్తు అవసరాలను దృష్టిలో పెట్టుకుని పెట్టుబడులు పెట్టడం అత్యవసరమని, సింగరేణి థర్మల్ విద్యుత్ ప్లాంట్ విస్తరణకు అవసరమైన నిధులను క్యాపిటల్ ఎక్స్‌పెండిచర్ కింద కేటాయించడం సంస్థ దీర్ఘకాలిక ప్రయోజనాల కోసమేనని వివరించారు.

సింగరేణి ప్రభావిత ప్రాంతాలైన మంచిర్యాల, బెల్లంపల్లి, చెన్నూరుకు దక్కాల్సిన డీఎంఎఫ్‌టీ నిధులను గత బీఆర్ఎస్ పాలనలో సిద్దిపేట, సిరిసిల్ల, గజ్వేల్ ప్రాంతాలకు మళ్లించారని మంత్రి అన్నారు. బొగ్గు గనుల ప్రభావిత ప్రాంతాల అభివృద్ధి, స్థానిక ప్రజల సంక్షేమానికి ప్రాధాన్యం ఇవ్వాల్సిన నిధులను ఇతర ప్రాంతాలకు మళ్లించడం సమంజసం కాదన్నారు.

సింగరేణి సంస్థపై గత ప్రభుత్వం బకాయిల భారాన్ని మోపిందని, కాంట్రాక్టర్ల బిల్లులు, ఉద్యోగుల బకాయిలు పెండింగ్‌లో పెట్టిందని విమర్శించారు. సంస్థ ఆర్థిక స్థితిగతులను బలోపేతం చేస్తూ, భవిష్యత్తులో పోటీని తట్టుకునేలా పెట్టుబడులు పెట్టడం ప్రస్తుత ప్రభుత్వ విధానమని తెలిపారు.

బీఆర్ఎస్ ప్రభుత్వం పదేళ్ల పాలనలో రాష్ట్ర ఆర్థిక వ్యవస్థను అప్పుల ఊబిలోకి నెట్టిందని మంత్రి అన్నారు. రాష్ట్రంపై సుమారు రూ.8 లక్షల కోట్ల అప్పుల భారం మోపిందని, గత ప్రభుత్వ హయాంలో పేరుకుపోయిన బకాయిలు, అప్పులపై వడ్డీల చెల్లింపులు ప్రస్తుత ప్రభుత్వానికి భారంగా మారాయని అన్నారు.

ప్రజాధనాన్ని అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాలకు వినియోగించాల్సిన అవసరం ఉందని పేర్కొన్నారు. గత ప్రభుత్వ హయాంలో చేపట్టిన ప్రాజెక్టుల వ్యయం, నిధుల వినియోగంపై ప్రజలకు సమాధానం చెప్పాల్సిన బాధ్యత బీఆర్ఎస్ నేతలపై ఉందన్నారు.

# సేవ్ వాటర్ సేవ్ పవర్!

(మొదటి పేజీ తరువాయి)

ఇస్తే నారుమళ్లకే సరిపోతాయని ఆవేదన వ్యక్తం చేశారు.

1947లో కరువు వచ్చినప్పుడు దేశమంతా రైతుల ముందు మోకరిల్లిందని, దేశంలో ఎప్పుడు సమస్య వచ్చినా రైతులు ముందు నిలబడ్డారని, రైతాంగం ఎప్పుడూ రాజులాగానే వ్యవహరించిందని, పేదలైనా రాజులా వ్యవహరించారు, అందుకే దేశం ముందుకు పోయిందని అన్నారు.

దేనినైనా కొనుగోలు చేయవచ్చు, కానీ నీళ్లను కొనలేమని, అందుబాటులో ఉన్న 200 టీఎంసీల నీటిని పొదుపుగా వాడుకోవాలని, ఈ నీటిని కేవలం తాగునీటి కోసమే వాడుకోవాలని విజ్ఞప్తి చేస్తున్నానని అన్నారు. రైతులు పెద్ద మనసు చేసుకుని యాసంగిలో పంటలు వేయడం తగ్గించుకోవాలని, ఉన్న నీటిని పొదుపుగా వాడుకోవాలని, దుబారా చేయొద్దని, బండ్లు, కార్లు కడుక్కోవడానికి నీటిని వాడొద్దని, చుక్క చుక్కను ఆదా చేసుకోవాలని కోరారు. తప్పుడు ప్రచారాన్ని నమ్మి వరి వేస్తే నారుమడి దశలోనే ఎండిపోయే ప్రమాదం ఉందని, మోటార్లు, ట్రాన్స్‌ఫార్మర్లు ఖాళీ అయ్యే అవకాశం ఉందని, వచ్చే సీజన్‌లో వరి వేయడాన్ని వాయిదా వేసుకోవాలని సూచించారు. ఉపాధి హామీ ద్వారా పనులు చేపట్టడానికి కార్యాచరణ రూపొందిస్తున్నామని, గత ఏడాది ఈ సమయంలో 25 వేల మంది ఉపాధి హామీ పనులు చేస్తే, ప్రస్తుతం రెండున్నర లక్షల మంది పనుల్లో పాల్గొంటున్నారని తెలిపారు. చెరువులు, కుంటలను ప్రాధాన్యతగా తీసుకుని మరమ్మతులు చేయాలని అన్నారు. వానాకాలంలో నష్టపోయిన పంటతో పాటు వచ్చే సీజన్‌లో పంట వేయకుండా నష్టపోయిన రైతులను కేంద్రం ఉదారంగా ఆదుకోవాలని, కేంద్రం 60 శాతం, రాష్ట్రం 40 శాతం నిధులు ఇచ్చే పథకాల ద్వారా రైతులను ఆదుకోవాలని, కేంద్రం నుంచి ఉదారంగా సాయం తీసుకునే అంశంపై అధికారులు నివేదికలు తయారు చేయాలని ఆదేశించారు. ఓవర్ లోడ్ వల్ల విద్యుత్ సరఫరాకు అంతరాయం జరుగుతోందని, ప్రస్తుతం 20 వేల మెగావాట్ల డిమాండ్ ఉందని అన్నారు. కొంతమంది పైశాచిక ఆనందంతో నర్తిస్తున్నారని మండిపడ్డారు. విద్యుత్ ఉత్పత్తి చేయగలిగిన రాష్ట్రాల నుంచి విద్యుత్‌ను తీసుకుని, మిగిలిన రాష్ట్రాలకు తక్కువ ధరకు కేంద్రం అందించాలని కోరారు. కోవిడ్ సమయంలో ప్రధాని మోదీ ఏం చేయమన్నా చేశామని, ఆ రోజు విధానాలు, జెండాలు చూడలేదని, ఒకే విధానంలో ముందుకు వెళ్లాలన్న ప్రధాని అప్పీల్‌కు అనుగుణంగా ముందుకు వచ్చామని గుర్తుచేశారు. ప్రస్తుతం రాష్ట్రంలోని రాజకీయ పార్టీలు అదే స్ఫూర్తితో వ్యవహరించాలని, అన్ని పార్టీలు, ప్రతి పౌరుడు ప్రభుత్వానికి సహకరించాలని, ప్రభుత్వ సూచనలను ప్రజల వద్దకు తీసుకెళ్లాలని, ప్రకృతి విపత్తును కలిసికట్టుగా నిలబడి ఎదుర్కోవాలని, అందరి సహకారం కావాలని, మీడియా సహకారం వందకు వంద శాతం అవసరమని అన్నారు.ప్రభుత్వం నుంచి మీడియా కోసం నోడల్ ఆఫీసర్‌ను నియమిస్తామని, టోల్ ఫ్రీ నంబర్ ఇస్తామని, ప్రతిపక్షాలు, కార్మిక సంఘాలు అందరితో మాట్లాడి భవిష్యత్తు కార్యాచరణ రూపొందిస్తామని తెలిపారు.సాగునీటి విషయంలో పొదుపు పాటించాలని, విద్యుత్‌ను పొదుపుగా వాడాలని, పశువులకు తాగునీరు, పశుగ్రాసం అత్యంత ముఖ్యమని, లేకుంటే పిట్టల్లా రాలిపోయే ప్రమాదం ఉందని, వాతావరణ మార్పుల వల్ల వచ్చే సమస్యలపై వైద్య ఆరోగ్య శాఖను అప్రమత్తం చేశామని, పేదలకు ఏ కష్టం వచ్చినా తక్షణమే ఆదుకోవాలన్న కార్యాచరణ రూపొందించామని చెప్పారు.ఎల్ నినోను ఎదుర్కోవడంలో ప్రజలంతా భాగస్వాములు కావాలని, రాష్ట్ర ప్రభుత్వానికి కేంద్ర ప్రభుత్వం సహకరించాలని, ఈ సమస్యను ఎదుర్కోవడంపై సంపూర్ణ విశ్వాసం ఉందని, ప్రభుత్వం నిత్యం అప్రమత్తంగా ఉందని తెలిపారు. డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క నాయకత్వంలో దసరా తర్వాత అఖిలపక్ష సమావేశం ఏర్పాటు చేసి పరిస్థితిని వివరిస్తామని, ముఖ్యమంత్రి నాయకత్వంలో అఖిలపక్షాన్ని ఢిల్లీకి తీసుకెళ్లి కేంద్ర హోంశాఖ మంత్రిని, ఇతర మంత్రులను కలుస్తామని, ప్రజలను చైతన్యపరచడానికి కళాజాతాలను ఏర్పాటు చేస్తామని, సీనియర్ జర్నలిస్టులు, నిపుణులు పత్రికల్లో వ్యాసాలు రాయాలని, సినీ నటుడు విజయ్ దేవరకొండ ఎల్ నినోపై విజ్ఞప్తి చేశారని, మిగిలిన సినీ నటులు, క్రీడాకారులు, కళాకారుల సహకారం తీసుకుని వారితో ప్రజలకు విజ్ఞప్తి చేయించి అప్రమత్తం చేస్తామని, అందరి సమస్య.. అందరం కలిసి విజయవంతంగా ఎదుర్కోవాలని పిలుపునిచ్చారు.

# సింగరేణికి మరణ శాసనం

(మొదటి పేజీ తరువాయి)

కాంగ్రెస్ ప్రభుత్వం, సింగరేణి చేసుకున్న అన్ని రహస్య అగ్రిమెంట్లు బయటపెట్టాలన్నారు. ఏ ప్రాతిపదికన సదరు కంపెనీని ఎంపిక చేశారో రేవంత్ సమాధానం చెప్పాలన్నారు. మొత్తం కుంభకోణంపై స్వతంత్ర సంస్థతో విచారణ జరిపించాలని డిమాండ్ చేశారు. ఈమేరకు గురువారం సీఎం రేవంత్‌రెడ్డికి కేటీఆర్ బహిరంగ లేఖ రాశారు.

కావాలనే కృత్రిమ బొగ్గు కొరత, కరెంట్ సంక్షోభం సృష్టించి అదను చూసి కంపెనీని రేవంత్ రంగంలోకి దింపారు. విదేశీ బొగ్గు దిగుమతి పేరిట సింగరేణికి మరణశాసనం రాస్తున్నారు. కాంగ్రెస్–బీజేపీ కలిసి చేస్తున్న ఈ కుట్రలను బీఆర్ఎస్ పార్టీ చూస్తూ ఊరుకునే ప్రసక్తే లేదు. యాదాద్రి పవర్ ప్లాంట్‌కు సరఫరా చేసేందుకు సింగరేణిలో జీ9 బొగ్గు లేదని అబద్ధాలు చెప్పడం సరికాదు. సింగరేణి సంస్థకు రూ. 60 వేల కోట్ల బాకీ చెల్లించకుండా సంస్థను కుప్పకూల్చే కుతంత్రం చేస్తున్నారు.దేశీయ సంస్థలను పక్కనపెట్టి కమీషన్ల కోసమే విదేశీ బొగ్గు కోసం వెంపర్లాడుతున్నారు. కమీషన్ల ముసుగులో ప్రతి టన్నుపై రూ.1,500 చొప్పున ఏకంగా రూ.3,000 కోట్ల దోపిడీకి సీఎం రేవంత్, డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క రంగం సిద్ధం చేశారు. కేంద్ర బొగ్గు గనుల శాఖ మంత్రి కిషన్ రెడ్డి అడ్డుకోవాల్సింది పోయి సహకరిస్తున్నారు. సింగరేణిని బలహీనపరిచి.. విదేశీ బొగ్గు దిగుమతికి జరుగుతున్న కుట్రలను చూస్తూ ఊరుకోబోం అని కేటీఆర్ లేఖలో హెచ్చరించారు.

# సంపద సృష్టికర్తలకు సర్కార్ అండ

(మొదటి పేజీ తరువాయి)

సృష్టికర్తలకు రాష్ట్ర ప్రభుత్వం పూర్తి సహకారం అందిస్తుందని స్పష్టం చేశారు. పరిశ్రమల స్థాపనకు అవసరమైన అనుమతులను సింగిల్ విండో విధానం ద్వారా అందించడంతోపాటు, పారిశ్రామిక పార్కుల ద్వారా భూమి, అవసరమైన విద్యుత్, నీటి సదుపాయాలు కల్పిస్తామని హామీ ఇచ్చారు. శాంతిభద్రతలు, మౌలిక సదుపాయాలు, నైపుణ్యం కలిగిన మానవ వనరులు, అనుకూలమైన వ్యాపార వాతావరణం హైదరాబాద్‌ను పెట్టుబడులకు అత్యంత అనువైన గమ్యస్థానంగా నిలుపుతున్నాయని పేర్కొన్నారు. తెలంగాణలో పరిశ్రమల స్థాపనకు అనేక అనుకూలతలు ఉన్నాయని ఉప ముఖ్యమంత్రి వివరించారు. దేశంలో భౌగోళికంగా అనువైన ప్రాంతంలో ఉండటం, పారిశ్రామిక అవసరాలకు తగిన భూమి అందుబాటులో ఉండటం, మెరుగైన మౌలిక సదుపాయాలు, విద్యాసంస్థల ద్వారా అభివృద్ధి చెందిన నైపుణ్యవంతమైన మానవ వనరులు రాష్ట్రానికి ప్రధాన బలాలని అన్నారు. హైదరాబాద్ వాతావరణం, బహుభాషా సంస్కృతి, వివిధ ప్రాంతాల ప్రజలను ఆదరించే సంప్రదాయం కూడా పెట్టుబడిదారులకు అనుకూలంగా ఉంటాయని చెప్పారు.ప్రాచీన కాలం నుంచి హైదరాబాద్ ప్రపంచవ్యాప్తంగా ఉన్న వ్యాపారులను, పెట్టుబడిదారులను ఆకర్షిస్తోందని, మారుతున్న ఆర్థిక పరిస్థితులకు అనుగుణంగా తెలంగాణ ప్రభుత్వం మరిన్ని పెట్టుబడులను తీసుకురావడానికి ప్రణాళికాబద్ధంగా ముందుకు సాగుతోందని వివరించారు.

### మూడు ప్రాంతాలుగా అభివృద్ధి ప్రణాళిక

హైదరాబాద్ పరిసర ప్రాంతాల అభివృద్ధికి కోర్ అర్బన్ రీజియన్ (కోర్), పెరి అర్బన్ రీజియన్ (ప్యూర్), రూరల్ అగ్రికల్చర్ రీజియన్ (రేర్) విధానాల ద్వారా ప్రణాళికలు రూపొందిస్తున్నట్లు భట్టి విక్రమార్క తెలిపారు. కోర్ అర్బన్ ప్రాంతంలో ఐటీ, మౌలిక సదుపాయాలు, సేవారంగానికి ప్రాధాన్యమిస్తామని చెప్పారు. పెరి అర్బన్ ప్రాంతంలో పరిశ్రమల అవసరాలకు అనుగుణంగా ప్రత్యేక క్లస్టర్లను అభివృద్ధి చేస్తామని వెల్లడించారు. ఔటర్ రింగ్ రోడ్డు, భవిష్యత్తులో నిర్మించనున్న రీజినల్ రింగ్ రోడ్డు మధ్య ప్రాంతాన్ని అనుసంధానిస్తూ రేడియల్ రోడ్ల అభివృద్ధికి చర్యలు చేపట్టామని తెలిపారు. ఇప్పటికే 21 రేడియల్ రోడ్లకు సంబంధించి మంజూరు, రూపకల్పన ప్రక్రియ చేపట్టినట్లు పేర్కొన్నారు. ఈ రహదారుల అనుసంధానంతో ఫార్మా, బయోటెక్నాలజీ, విద్య, సాఫ్ట్‌వేర్, ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్ వంటి రంగాలకు ప్రత్యేక పారిశ్రామిక క్లస్టర్లను అభివృద్ధి చేసే అవకాశం ఏర్పడుతుందని వివరించారు. రూరల్ అగ్రికల్చర్ రీజియన్‌లో వ్యవసాయ ఆధారిత పరిశ్రమలను పెద్దఎత్తున ప్రోత్సహించేందుకు అవసరమైన వ్యవస్థను అభివృద్ధి చేస్తున్నామని తెలిపారు. గ్రామీణ ప్రాంతాల్లో స్థానిక వనరులకు విలువ జోడించే పరిశ్రమలు ఏర్పాటు కావడం ద్వారా ఉపాధి అవకాశాలు పెరుగుతాయని, ప్రాంతీయ ఆర్థిక వ్యవస్థ బలోపేతమవుతుందని పేర్కొన్నారు.

### సంపద సృష్టిలో పారిశ్రామికవేత్తలే కీలకశీ

మారుతున్న ఆర్థిక పరిస్థితుల్లో సంపద సృష్టికి వ్యవసాయంతో పాటు పరిశ్రమలు, సేవారంగం కీలకంగా మారాయని ఉప ముఖ్యమంత్రి అన్నారు. తెలంగాణ స్థూల రాష్ట్ర దేశీయోత్పత్తి (జీఎస్‌డీపీ)లో వ్యవసాయ రంగం వాటా సుమారు 16 శాతం ఉండగా, పరిశ్రమలు, సేవారంగం కలిపి ఆర్థిక వ్యవస్థకు ప్రధానంగా దోహదపడుతున్నాయని వివరించారు. సేవారంగం వాటా సుమారు 65 శాతంగా ఉందని, పారిశ్రామిక రంగం కూడా ఆర్థిక వృద్ధిలో కీలక పాత్ర పోషిస్తోందని చెప్పారు. ఫార్మా, కోర్ ఇండస్ట్రీలు, ఆక్వా, ఎగుమతులు, దిగుమతులు, ఐటీ, పారిశ్రామిక మౌలిక సదుపాయాలు వంటి విభిన్న రంగాల్లో ఉన్న వ్యాపారవేత్తలు రాష్ట్ర ఆర్థిక ప్రగతికి మరింతగా తోడ్పడాలని పిలుపునిచ్చారు. సంపద సృష్టించేవారికి ప్రతి రాష్ట్రం, ప్రతి సమాజం అండగా నిలవాల్సిన అవసరం ఉందన్నారు. పారిశ్రామికవేత్తలు ఎదగడంతోపాటు రాష్ట్రానికి ఉపాధి, పెట్టుబడులు, ఆదాయం పెరగడానికి దోహదపడాలని ఆకాంక్షించారు.

### పరిశ్రమలకు సర్కార్ అండ

సమాఖ్య చాంబర్ ఆఫ్ కామర్స్‌కు రాష్ట్ర ప్రభుత్వం అన్ని విధాలా సహకరిస్తుందని భట్టి విక్రమార్క హామీ ఇచ్చారు. ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి, ఐటీ, పరిశ్రమల శాఖ మంత్రి శ్రీధర్‌బాబు సహా రాష్ట్ర మంత్రివర్గం మొత్తం పెట్టుబడిదారులకు అవసరమైన సహకారం అందించేందుకు సిద్ధంగా ఉందన్నారు. పరిశ్రమల స్థాపనలో ఎదురయ్యే సమస్యలను ప్రభుత్వం దృష్టికి తీసుకువస్తే పరిష్కరించేందుకు కృషి చేస్తామని తెలిపారు. పెట్టుబడులకు అవసరమైన అనుమతులు, భూమి, విద్యుత్, నీరు వంటి సదుపాయాల కల్పనలో ప్రభుత్వ సహకారం ఉంటుందని స్పష్టం చేశారు. రాజకీయాలు, వ్యాపారం, సినీ పరిశ్రమ, వ్యవసాయం, ఐటీ, ఏరోస్పేస్, రక్షణ రంగం తదితర అన్ని రంగాల్లో అభివృద్ధికి ప్రభుత్వం తోడ్పడుతుందని చెప్పారు.

### అందరినీ కలుపుకొనిఅభివృద్ధి సాధించాలి

సంపద కొద్దిమంది చేతుల్లోనే కేంద్రీకృతం కాకుండా, అభివృద్ధి ఫలాలు సమాజంలోని అన్ని వర్గాలకు అందాలని ఉప ముఖ్యమంత్రి ఆకాంక్షించారు. పారిశ్రామికవేత్తలు తమ అనుభవం, పరిజ్ఞానాన్ని ఇతర వర్గాలతో పంచుకోవాలని, కొత్తగా వ్యాపారాలు ప్రారంభించాలనుకునే వారికి మార్గదర్శకత్వం అందించాలని సూచించారు. సమాఖ్య వంటి సంస్థల ద్వారా ఈ తరహా కార్యక్రమాలకు వేదికలు కల్పించేందుకు ప్రభుత్వం సిద్ధంగా ఉందన్నారు. ఒక వర్గం మాత్రమే అభివృద్ధి చెందడం సంపూర్ణ ప్రగతి కాదని, తమతోపాటు మరో పదిమందిని ముందుకు తీసుకెళ్లినప్పుడే సమాజం సమగ్రంగా అభివృద్ధి చెందుతుందని పేర్కొన్నారు.

# తారాస్థాయికి 'సర్' లొల్లి

(మొదటి పేజీ తరువాయి)

కొత్తగా ఓటు హక్కు పొందే యువతతో పాటు, సాంకేతిక కారణాల వల్ల జాబితాలో పేర్లు నమోదు కాని వారిని చేర్చేందుకు ఈ ప్రక్రియ దోహదపడనుంది.

పశ్చిమ బెంగాల్, ఉత్తరప్రదేశ్, పంజాబ్, బీహార్, తమిళనాడు వంటి కీలక రాష్ట్రాలు ఈ జాబితాలో ఉన్నాయి. 2027 జనవరి 1వ తేదీని అర్హత తేదీగా ఎన్నికల సంఘం నిర్ణయించింది. తాజా షెడ్యూల్ ప్రకారం, నవంబర్ 12న ముసాయిదా ఓటర్ల జాబితాను ప్రచురించి, అభ్యంతరాల స్వీకరణ అనంతరం 2027 జనవరి 4న తుది జాబితాను విడుదల చేస్తారు. కాగా, 2027 ఫిబ్రవరి నాటికి ఉత్తరప్రదేశ్, పంజాబ్ రాష్ట్రాల్లో అసెంబ్లీ ఎన్నికలు జరగనున్న తరుణంలో ఈ ప్రక్రియ ప్రాధాన్యత సంతరించుకుంది.

### వివాదానికి దారితీసిన సర్

'సర్' ప్రక్రియలో భాగంగా భారీస్థాయిలో ఓటర్ల పేర్లను తొలగించడంపై ప్రతిపక్షాలు తీవ్ర అభ్యంతరం వ్యక్తం చేస్తున్నాయి. ముఖ్యంగా, ఫారం–6తో పాటు ఓటర్లు ఒక అదనపు డిక్లరేషన్ సమర్పించాలన్న నిబంధన వివాదానికి కేంద్ర బిందువుగా మారింది. సుమారు 20 ఏళ్ల క్రితం జరిగిన 'సర్' వివరాలతో ప్రస్తుత దరఖాస్తుదారుల తల్లిదండ్రుల వివరాలను అనుసంధానం చేయాలని కోరడాన్ని ప్రతిపక్షాలు తీవ్రంగా వ్యతిరేకిస్తున్నాయి. ఈ నిబంధనలు అసంబద్ధంగా ఉన్నాయని, ఓటర్లను ఇబ్బందులకు గురిచేసేలా ఉన్నాయని ఆరోపిస్తున్నాయి. ఈ వివాదం నేపథ్యంలో 'ఇండియా' కూటమి పార్టీలు, కాక్రోచ్ జనతా పార్టీ (సీజేపీ) వంటి యువజన సంఘాలు ఢిల్లీలో నిరసనలు చేపట్టాయి. తక్షణమే చీఫ్ ఎలక్షన్ కమిషనర్ జ్ఞానేశ్ కుమార్‌ను పదవి నుంచి తొలగించాలని వారు డిమాండ్ చేస్తున్నారు.

ప్రస్తుతం 'సర్' ప్రక్రియ కొనసాగుతున్న లేదా ఇటీవలే పూర్తయిన ఆంధ్రప్రదేశ్, తెలంగాణ, కర్ణాటక, మహారాష్ట్ర, హర్యానా, ఢిల్లీ సహా పలు రాష్ట్రాల్లో 'ఎస్ఎస్ఆర్' షెడ్యూల్‌ను త్వరలో ప్రకటిస్తామని ఎన్నికల సంఘం స్పష్టం చేసింది. అదేవిధంగా, వాతావరణ పరిస్థితుల దృష్ట్యా ఇప్పటివరకు 'సర్' ప్రారంభం కాని హిమాచల్ ప్రదేశ్, జమ్మూ కాశ్మీర్, లడఖ్‌లలో కూడా ఓటర్ల జాబితా సవరణ షెడ్యూల్‌ను తగిన సమయంలో వెల్లడిస్తామని ఈసీ తన ఉత్తర్వుల్లో పేర్కొంది. సెప్టెంబర్ 29న ఇచ్చిన ఆదేశాల మేరకు, అర్హులైన ప్రతి ఒక్కరినీ ఓటరుగా నమోదు చేసేందుకు ప్రత్యేక డ్రైవ్ చేపట్టాలని రాష్ట్రాల అధికారులకు సూచించినట్లు ఈసీ గుర్తు చేసింది.

www.aakshitha.com
People's voice
అక్షిత
AKSHITHA NATIONAL DAILY
జాతీయ దినపత్రిక
General
నల్గొండ, రంగారెడ్డి, హైదరాబాద్
జనరల్



# స్వంతింటి కలకు సాకారం

- గణేష్‌పాడులో నూతన
- ఇందిరమ్మ ఇళ్లను ప్రారంభించిన ఎమ్మెల్యే బిఎల్ఆర్

**దామరచర్ల/మిర్యాలగూడ, అక్షిత ప్రతినిధి :** దామరచర్ల మండలం గణేష్‌పాడు గ్రామంలో నూతనంగా నిర్మించిన ఇందిరమ్మ ఇళ్లను మిర్యాలగూడ శాసనసభ్యులు బత్తుల లక్ష్మారెడ్డి బిఎల్ఆర్ గురువారం ప్రారంభించారు. నూతన గృహాల్లోకి అడుగుపెడుతున్న లబ్ధిదారుల కుటుంబ సభ్యులకు ఎమ్మెల్యే బిఎల్ఆర్ శుభాకాంక్షలు తెలిపారు. సొంత ఇంటి కలను సాకారం చేసుకుంటూ నూతన గృహాల్లో సంతోషంగా జీవించాలని ఆకాంక్షించారు. పేద, మధ్యతరగతి కుటుంబాలకు సొంత ఇల్లు కల్పించాలనే



లక్ష్యంతో ప్రభుత్వం అమలు చేస్తున్న ఇందిరమ్మ ఇళ్ల పథకం నిరుపేదలకు ఎంతో ఉపయోగకరంగా నిలుస్తుందన్నారు.

అర్హులైన పేద కుటుంబాలకు గృహ వసతి కల్పించేందుకు ప్రభుత్వం కృషి చేస్తోందన్నారు. కార్యక్రమంలో స్థానిక ప్రజాప్రతినిధులు, కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు, లబ్ధిదారుల కుటుంబ సభ్యులు, గ్రామస్థులు పాల్గొన్నారు.

# గుండెపోటుతో వీరభద్రం మృతి

### నివాళులర్పించిన కాంగ్రెస్ నాయకులు

**అక్షిత న్యూస్, వేములపల్లి:** వేములపల్లి మండల కేంద్రం ఎన్ఎస్పీ క్యాంపుదుర్గానగర్ కు చెందినరాచూరివీరభద్రం గత 15 సంవత్సరాలుగా సంతోష్ రైస్ మిల్లులో గుమాస్తా పనిచేస్తున్న వీరభద్రం వయసు (40) సంవత్సరాలు గురువారం తెల్లవారుజామున గుండెపోటుతో మృతి చెందారు. ఇతనికి భార్యతో



పాటు ఇద్దరు ఆడపిల్లలు కలరు.

వీరభద్రం మరణ వార్త తెలుసుకున్న మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు రెగట్టి రవీందర్ రెడ్డి, స్థానిక కాంగ్రెస్ పార్టీ నాయకులతో కలిసి మృతుని నివాసానికి చేరుకునిపార్థివదేహానికి పూలమాలలువేసినివాళులర్పించారు. వీరభద్రం మృతి పట్ల సంతాపం వ్యక్తంచేస్తూ, కుటుంబ సభ్యులకు ప్రగాఢ సానుభూతి తెలియజేశారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు పుట్టల కృపయ్య, రావు యల్లారెడ్డి, పుట్టల వెంకన్న, ఏలే నాగేశ్వర్ రావు,తోట సైదులు, సుధాకర్, తదితరులు పాల్గొన్నారు.

# ముస్లిం పెద్ద కరీం మృతికి సంతాపం తెలిపిన మాజీ ఎమ్మెల్యే భాస్కర్ రావు

**మిర్యాలగూడ, అక్షిత ప్రతినిధి:** మిర్యాలగూడ పట్టణం అశోక్ నగర్‌కు చెందిన ముస్లిం పెద్ద ఎంఏ.కరీం 93ఏళ్ల అనారోగ్యానికి గురై మంగళవారం రాత్రి మరణించారు. ఆయన ఇద్దరు కుమారులు అమెరికా నుండి గురువారం అంత్యక్రియలు నిర్వహించారు. విషయం తెలుసుకున్న మాజీ ఎమ్మెల్యే నల్లమోతు భాస్కర్ రావు కరీం పార్థివదేహాన్ని సందర్శించి పూలమాలలు వేసి నివాళులర్పించారు. అనంతరం కుటుంబ





సభ్యులను పరామర్శించి తన ప్రగాఢ సానుభూతిని తెలిపారు.

ఆయన వెంట మున్సిపల్ ఫ్లోర్ లీడర్ ఎండి.ఇలియాస్ ఖాన్, మగ్దుం పాషా, మోహసీన్ అలీ, మాజీద్, మస్తాన్, గయాస్, అలీం, ఖలీల్, డాక్టర్ ఎఏ.ఖాన్, షేక్ అహ్మద్, మౌలానా హకీమ్, మతపెద్దలు పాల్గొన్నారు.

# అడవి పంది ఢీకొని పంచాయతీ కార్యదర్శికి తీవ్ర గాయాలు

**నాగర్ కర్నూల్, అక్షిత ప్రతినిధి:** లింగాల మండలం తెలకపల్లి - రాంపూర్ గేట్ సమీపంలో అకస్మాత్తుగా అడవి పంది ఎదురు రావటంతో బైక్ ఢీకొని వ్యక్తికి తీవ్ర గాయాలయ్యాయి. స్థానికుల వివరాలు. తెలిపిన ప్రకారం లింగాల మండలం క్యాంప్ రాయవరంలో పంచాయతీ కార్య దర్శిగా విధులు నిర్వహిస్తున్న మల్లేశ్ విధులకు వెళ్తుండగా ప్రమాదం జరిగింది. అతని వెంటనే 108 అంబులెన్స్లో అచ్చంపేట ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు.





# వైద్య చరిత్రలో మరో మైలురాయి

- మన అమ్మ హాస్పిటల్‌లో
- అత్యాధునిక రోబోటిక్ కీళ్ల మార్పిడి సాంకేతికత ప్రారంభం



**సూర్యాపేట, అక్షిత బ్యూరో:** ఉమ్మడి నల్గొండ జిల్లా వైద్య చరిత్రలో మరో కీలక ఘట్టం ఆవిష్కృతమైంది.సూర్యాపేట జిల్లా కేంద్రంలోని "మన అమ్మ" ఆర్థోపెడిక్ హాస్పిటల్‌లో ఉమ్మడి నల్గొండ జిల్లాలోనే మొట్ట మొదటి సారిగా అత్యాధునిక రోబోటిక్ సాంకేతికతతో కీళ్ల మార్పిడి శస్త్ర చికిత్సలు నిర్వహించేందుకు ఏర్పాటు చేసిన రోబోటిక్ వ్యవస్థను జిల్లా కేంద్రానికి చెందిన ప్రముఖ వైద్య నిపుణులు డా.రామకృష్ణ,డా. విజయలక్ష్మిల చేతుల మీదుగా గురువారం ప్రారంభించారు.ఈ సందర్భంగా మన అమ్మ ఆసుపత్రి నిర్వాహకులు డా. సుధీర్ కుమార్,డా.స్వరూప లక్ష్మిలు సంయుక్తంగా మాట్లాడుతూ ఆధునిక వైద్య సాంకేతికతను సామాన్య ప్రజలకు అందుబాటులోకి తీసుకు రావడమే తమ ప్రధాన లక్ష్యమని తెలిపారు.రోబోటిక్ సాంకేతికత ద్వారా కీళ్ల మార్పిడి శస్త్ర చికిత్సల్లో మరింత ఖచ్చితత్వాన్ని సాధించడంతో పాటు,రోగులకు మెరుగైన వైద్య సేవలు అందించేందుకు కృషి చేస్తున్నామని పేర్కొన్నారు.

సూర్యాపేటలో అత్యాధునిక రోబోటిక్ వైద్య సాంకేతికత అందుబాటులోకి రావడం వైద్య రంగంలో ఒక ముఖ్యమైన ముందడు వేయడ మేనని పలువురు వైద్యులు కొనియాడారు.ఈ కార్యక్రమంలో ప్రముఖ వైద్యులు డా.రంగారెడ్డి, డా. రామ్మూర్తి, డా.చంద్రశేఖర్, ఐఎంఏ అధ్యక్షులు డా.రమేష్, బంధు వీరయ్య,బంధు శ్రీధర్, తొగరు మల్లికార్జున్, ఇజ్రాయిల్, వివిధ సంఘాల నాయకులు, కుటుంబ సభ్యులు,మన అమ్మ హాస్పిటల్ వైద్యులు,సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.







# సంస్కృతికి ప్రతీక బతుకమ్మ

### దుండిగల్ సర్కిల్ ఆఫీస్‌లోఘనంగా బతుకమ్మ

**కుత్బుల్లాపూర్, అక్షిత ప్రతినిధి:** తెలంగాణ సంస్కృతి సంప్రదాయాలకు పత్రీక బతుకమ్మ సంబరాలు అని దుండిగల్ సర్కిల్ డిప్యూటీ కమిషనర్ ఎన్, వెంకట మాణికరన్ అన్నారు.

దుండిగల్ సర్కిల్ కార్యాలయంలో బతుకమ్మ సంబరాలు అంగరంగ వైభవంగా ఉత్సాహభరిత వాతావరణంలో జరిగాయి. సర్కిల్ డిప్యూటీ కమిషనర్ డాక్టర్ ఎస్. వెంకట మణి కరణ్ ఆధ్వర్యంలో ఈ వేడుకలను అత్యంత ఘనంగా నిర్వహించారు.ఈ సందర్భంగా మహిళా ఉద్యోగులు, పొదుపు సంఘాల మహిళలు, ఆర్‌పీ లు రంగురంగుల పూలతో బతుకమ్మలను పేర్చి, సాంప్రదాయ పాటలు పాడుతూ, ఆటలతో కోలాహలంగా డిజె పాటలు స్టెప్పులతో సందడిగా వాతావరణం నెలకొంది దుండిగల్ సర్కిల్ కార్యాలయంలో.విజయవంతం చేశారు. తెలంగాణ సంస్కృతీ సంప్రదాయాలకు ప్రతీకగా నిలిచే బతుకమ్మ పండుగను అందరూ కలిసిమెలిసి జరుపుకోవడం సంతోషదాయకమని ఈ సందర్భంగా అధికారులు పేర్కొన్నారు.ఈ వేడుకల్లో ఏఎంసీ లక్ష్మయ్య వార్డు ఆఫీసర్లు బిల్ కలెక్టర్ మహిళలు కార్యాలయం అటెండర్లు సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# తోడేలు గడ్డ గ్రామంలో బాలవికాస ఆధ్వర్యంలో తాగునీటి శుద్ధి ప్లాంట్ ప్రారంభం

**నాగర్ కర్నూల్, అక్షిత ప్రతినిధి:** నాగర్‌కర్నూల్ జిల్లా, బల్మూరు మండలంలోని తోడేలు గడ్డ గ్రామంలో బాలవికాస ఆధ్వర్యంలో గంటకు 500 లీటర్ల శుద్ధి నీటిని ఉత్పత్తి చేసే తాగునీటి శుద్ధి ప్లాంట్‌ను గ్రామ సర్పంచ్ శ్రీలత, రమేష్ చేతుల మీదుగా ప్రారంభించడం జరిగింది.

ఈ కార్యక్రమంలో బాలవికాస మేనేజర్ శ్రీ మధుసూదన్ రెడ్డి మాట్లాడుతూ, కలుషితమైన తాగునీటి వల్ల అనేక ఆరోగ్య సమస్యలు తలెత్తుతున్నాయని తెలిపారు. బాలవికాస ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన ఈ శుద్ధి ప్లాంట్ ద్వారా గ్రామస్తులు నామమాత్రపు ధరకు సురక్షితమైన తాగునీటిని పొందవచ్చని, ప్రతి ఒక్కరూ శుద్ధి చేసిన నీటిని తాగుతూ తమ ఆరోగ్యాన్ని కాపాడుకోవాలని సూచించారు.

అనంతరం బాలవికాస మహబూబ్‌నగర్ ఫెడరేషన్ డైరెక్టర్ శ్రీ రేనయ్య మాట్లాడుతూ, చిన్న గ్రామమైన తోడేలు గడ్డలో గ్రామస్తుల ఐక్యతతో తాగునీటి శుద్ధి ప్లాంట్‌ను ఏర్పాటు చేసుకోవడం ఎంతో సంతోషకరమని అన్నారు. ప్లాంట్‌ను ఏర్పాటు చేయడమే కాకుండా, దాని నిర్వహణపై ప్రత్యేక శ్రద్ధ చూపిస్తూ భవిష్యత్ తరాలకు కూడా సురక్షితమైన తాగునీటిని అందించేలా కమిటీ సభ్యులు బాధ్యతగా పనిచేయాలని సూచించారు. బాలవికాస చేపడుతున్న సామాజిక సేవా కార్యక్రమాలను ఆయన అభినందించారు.




సుమారు రూ. 3.5 లక్షల వ్యయంతో ఏర్పాటు చేసిన ఈ ప్లాంట్ ద్వారా తోడేలు గడ్డ గ్రామంలోని సుమారు 200 కుటుంబాలకు సురక్షితమైన తాగునీరు అందుబాటులోకి రానుంది.

ఈ కార్యక్రమంలో సర్పంచ్ శ్రీలత రమేష్, బాలవికాస కోఆర్డినేటర్ ప్రసూన్ రెడ్డి , గ్రామ తాగునీటి కమిటీ సభ్యులు, గ్రామ పెద్దలు, ఇతర గ్రామస్తులు పాల్గొన్నారు.

# డ్రగ్స్‌కు దూరంగా ఉండండి.. క్రీడలకు చేరువకండి!

### ఉప్పల్ స్టేడియంలో డీజీపీ సీవీ ఆనంద్, మల్కాజిగిరి సీపీ సుమతి ఆధ్వర్యంలో డ్రగ్స్ వ్యతిరేక సంతకాల ప్రచారం

### యువత మత్తు పదార్థాలకు బానిస కావొద్దు.. ఆరోగ్యకర సమాజ నిర్మాణంలో భాగస్వాములు కావాలి

**ఉప్పల్ అక్షిత ప్రతినిధి, అక్టోబర్ 15:** మాదకద్రవ్యాల రహిత సమాజ నిర్మాణమే లక్ష్యంగా పోలీసు శాఖ చేపడుతున్న అవగాహన కార్యక్రమాల్లో భాగంగా గురువారం ఉప్పల్ స్టేడియంలో డ్రగ్స్ వ్యతిరేక సంతకాల ప్రచారం నిర్వహించారు. స్టేడియంలో టీ20 క్రికెట్ మ్యాచ్ సందర్భంగా చేపట్టిన ఈ కార్యక్రమంలో తెలంగాణ రాష్ట్ర పోలీస్ డైరెక్టర్ జనరల్ (డీజీపీ) సీవీ ఆనంద్, మల్కాజిగిరి పోలీస్ కమిషనర్ (సీపీ) సుమతి పాల్గొని మాదకద్రవ్యాల నిర్మూలనపై ప్రజలకు అవగాహన కల్పించారు. డ్రగ్స్‌కు వ్యతిరేకంగా నిర్వహించిన ఈ ప్రచారం ద్వారా యువతలో చైతన్యం తీసుకురావడంతో పాటు, మత్తు పదార్థాలకు దూరంగా ఉండాలనే సందేశాన్ని ప్రజల్లోకి తీసుకెళ్లే ప్రయత్నం చేశారు. ఈ సందర్భంగా డీజీపీ సీవీ ఆనంద్, సీపీ సుమతి మాట్లాడుతూ యువత మాదకద్రవ్యాలకు పూర్తిగా దూరంగా ఉండాలని పిలుపునిచ్చారు. డ్రగ్స్ వినియోగం వ్యక్తిగత ఆరోగ్యానికే కాకుండా కుటుంబ వ్యవస్థకు, సమాజ అభివృద్ధికి కూడా తీవ్ర నష్టం కలిగిస్తుందని పేర్కొన్నారు. ముఖ్యంగా యువత చెడు వ్యసనాలకు ఆకర్షితులు కాకుండా, తమ భవిష్యత్తుపై స్పష్టమైన లక్ష్యాలను ఏర్పరచుకొని ముందుకు సాగాలని సూచించారు. మత్తు పదార్థాలకు బానిస కావడం వల్ల జీవితంలో విలువైన అవకాశాలను కోల్పోయే ప్రమాదం ఉందని, అందువల్ల ప్రతి ఒక్కరూ అప్రమత్తంగా ఉండాలని తెలిపారు. యువత శారీరకంగా, మానసికంగా దృఢంగా ఎదగడానికి క్రీడలు ఎంతో దోహదపడతాయని పోలీసు ఉన్నతాధికారులు పేర్కొన్నారు. క్రికెట్ వంటి క్రీడలు క్రమశిక్షణ, పట్టుదల, జట్టుగా పనిచేసే నైపుణ్యాలను పెంపొందించడంతో పాటు ఆరోగ్యకరమైన జీవనశైలికి మార్గం చూపుతాయని వివరించారు. యువత తమ సమయాన్ని సద్వినియోగం చేసుకుంటూ క్రీడలు, విద్య, నైపుణ్యాభివృద్ధిపై దృష్టి సారించాలని సూచించారు. మాదకద్రవ్యాల రహిత సమాజ నిర్మాణం పోలీసుల బాధ్యత మాత్రమే కాదని, ప్రతి పౌరుడి భాగస్వామ్యంతోనే ఈ లక్ష్యాన్ని సాధించగలమని పేర్కొన్నారు. డ్రగ్స్‌కు వ్యతిరేకంగా ప్రతి ఒక్కరూ తమ వంతు బాధ్యతను నిర్వర్తించాలని పిలుపునిచ్చారు. మరోవైపు, ఉప్పల్ స్టేడియంలో టీ20 మ్యాచ్ నేపథ్యంలో ప్రేక్షకుల భద్రత కోసం పోలీసు శాఖ చేపట్టిన ఏర్పాట్లను డీజీపీ సీవీ ఆనంద్, మల్కాజిగిరి సీపీ సుమతి సమీక్షించారు. స్టేడియానికి వచ్చే ప్రేక్షకులకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా భద్రతా చర్యలు పటిష్టంగా అమలు చేయాలని సూచించారు. మ్యాచ్ సందర్భంగా శాంతిభద్రతల పరిరక్షణ, ప్రేక్షకుల రాకపోకల నిర్వహణ, భద్రతా ఏర్పాట్ల విషయంలో అప్రమత్తంగా ఉండాలని పోలీసు సిబ్బందికి దిశానిర్దేశం చేశారు. క్రీడా వేదికను డ్రగ్స్ వ్యతిరేక అవగాహన ప్రచారానికి ఉపయోగించడం ద్వారా యువతకు సానుకూల సందేశాన్ని అందించడమే ఈ కార్యక్రమం ప్రధాన ఉద్దేశంగా నిలిచింది. యువత మత్తు పదార్థాలకు దూరంగా ఉంటూ క్రీడల వైపు అడుగులు వేయాలని, ఆరోగ్యవంతమైన సమాజ నిర్మాణానికి ప్రతి ఒక్కరూ సహకరించాలని పోలీసు ఉన్నతాధికారులు పిలుపునిచ్చారు.




# శ్రీ లలిత త్రిపుర సుందరి అవతారంలో కోట మైసమ్మ అమ్మవారు

### ఎమ్మెల్సీ నవీన్ కుమార్ రెడ్డి దంపతుల ప్రత్యేక పూజలు

### అమ్మవారి హోమంలో పాల్గొన్న నవీన్ రెడ్డి దంపతులు

### ఎమ్మెల్సీ నవీన్ రెడ్డి ఆధ్వర్యంలో అన్నదాన కార్యక్రమం

### ఎమ్మెల్సీ నవీన్ కుమార్ రెడ్డి దంపతులకు రైతు కాలనీ సంక్షేమ సంఘం ఘన స్వాగతం

**షాద్ నగర్, అక్షిత ప్రతినిధి:** రైతు కాలనీలోని కోట మైసమ్మ దేవాలయంలో శరన్నవరాత్రి ఉత్సవాలు భక్తిశ్రద్ధలతో కొనసాగుతున్నాయి. ఉత్సవాల్లో భాగంగా అమ్మవారిని శ్రీ లలిత త్రిపుర సుందరి అవతారంలో అలంకరించి ప్రత్యేక పూజా కార్యక్రమాలు నిర్వహించారు. మహబూబ్‌నగర్-రంగారెడ్డి ఉమ్మడి జిల్లాల ఎమ్మెల్సీ ఎన్. నవీన్ కుమార్ రెడ్డి, ఆయన సతీమణి లక్ష్మి దంపతులు ఆలయాన్ని సందర్శించి అమ్మవారికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. హోమం తదితర ఆధ్యాత్మిక కార్యక్రమాల్లో పాల్గొన్నారు. వారి ఆధ్వర్యంలో అన్నదాన కార్యక్రమాన్ని ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా రైతు కాలనీ సంక్షేమ సంఘం, కోట మైసమ్మ సేవా సమితి ఆధ్వర్యంలో ఎమ్మెల్సీ నవీన్ కుమార్ రెడ్డి దంపతులకు ఆలయ నిర్వాహకులు ఘన స్వాగతం పలికారు. అనంతరం ప్రత్యేక పూజలు, హోమ కార్యక్రమాలను నిర్వహించారు. ఈ కార్యక్రమంలో న్యాయవాది జగన్మోహన్ రెడ్డి, మాజీ ఎంపీటీసీ రవీందర్, సీనియర్ నాయకులు యుగంధర్, పాలమాకుల చెన్నయ్య, దినేష్ సాగర్, కాలనీ పెద్దలు గోపాల్ రెడ్డి, చెరుకు శివ తదితరులు పాల్గొన్నారు..



తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం
రెవెన్యూ (భూ సేకరణ) శాఖ

జిల్లా కలెక్టర్, జనగాం గారి రూఢీ ప్రకటన

**ఫారం - VII**

(చట్టం 30/2013లోని సెక్షన్ 19(1)లోని సబ్ రూల్-1 రూల్ 25 ప్రకారం)

యస్.డి.సి.ఫైల్ నెం. బి/25/2026 తేది: 15.09.2026
కలెక్టర్, జనగాం ఫైల్ నెం.G2/396/2026 తేది: 21.09.2026
గెజిట్ నెం. 49 తేది: 22.09.2026

ఈ దిగువ నిర్దిష్ట పరిచిన జనగాం జిల్లా పాలకుర్తి మండలము ముత్తారం గ్రామ పరిధిలో ఈ దిగువ షెడ్యూల్‌లో నిర్దిష్టపరిచిన విస్తీర్ణం ఎ.5.35 గుంటలు గల భూమి ప్రజా ప్రయోజనాలకై అనగా వ్యవసాయ భూములకు సాగు నీరు అందించుటకుగాను దేవాదుల ప్రాజెక్ట్‌లో (జె.సి.ఆర్.జి.ఎల్.ఐ.పి) భాగంగా 8 ఆర్ ఆఫ్ 3 ఆర్ ఆఫ్ 7 ఎల్ డిస్ట్రిబ్యూటరీ ఆఫ్ నష్కల్ మెయిన్ కెనాల్ ఆఫ్ నష్కల్ ట్యాంక్ కి.మీ. 0.000 నుండి 0.650 T.E వరకు కెనాల్ నిర్మాణ నిమిత్తం తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వము, జిల్లా కలెక్టర్, జనగాం జిల్లా గారి ద్వారా భూసేకరణ చట్టం 30/2013లోని సెక్షన్ 19(1) ప్రకారము భూమిని సేకరించుటకు నిర్ణయించినారు.

అంతేకాక, పై నీటిపారుదల ప్రాజెక్టుకు సంబంధించిన భూసేకరణను న్యాయమైన పరిహారం మరియు పారదర్శకత హక్కు, పునరావాసం మరియు పునర్నిర్మాణ చట్టం, 2013లోని అధ్యాయం-II (సామాజిక ప్రభావ మదింపు) మరియు అధ్యాయం-III (ఆహార భద్రతకు సంబంధించిన ప్రత్యేక నిబంధనలు) అమలులో నుండి, తెలంగాణ సవరణ చట్టం, 2016 (చట్టం 21 ఆఫ్ 2017) ద్వారా చేర్చబడిన సెక్షన్-10ఎ ప్రకారం, జి.ఓ.ఎం.ఎస్.నెం. 63, రెవెన్యూ శాఖ, తేది: 29.07.2017 ప్రకారం మినహాయించబడినందున, ఈ భూసేకరణకు అధ్యాయం-II మరియు అధ్యాయం-III నిబంధనలు వర్తించవు.

ఈ భూసేకరణ కారణంగా మొత్తం కుటుంబాలు - శూన్యం (Nil) మాత్రమే నిర్వాసితులయ్యే అవకాశం ఉన్నందున, ప్రభావిత కుటుంబాల పునరావాసం మరియు పునర్నిర్మాణం కొరకు అదనపు కలెక్టర్ (రెవెన్యూ), జనగామ గారిని అడ్మినిస్ట్రేటర్‌గా నియమించడమైనది.

కావున పైన తెలిపిన 8 ఆర్ ఆఫ్ 3 ఆర్ ఆఫ్ 7ఎల్ డిస్ట్రిబ్యూటరీ ఆఫ్ నష్కల్ మెయిన్ కెనాల్ ఆఫ్ నష్కల్ ట్యాంక్ కి.మీ. 0.000 నుండి కి.మీ. 0.650 T.E వరకు కెనాల్ నిర్మాణము కొరకు జనగాం జిల్లా పాలకుర్తి మండలములోని ముత్తారం గ్రామములో భూమిని సేకరించుటకుగాను ప్రజా ప్రయోజనం కొరకు రూఢీ ప్రకటన (డిక్లరేషన్) జారీ చేయనైనది.

**అనుబంధము**

8 ఆర్ ఆఫ్ 3 ఆర్ ఆఫ్ 7 ఎల్ డిస్ట్రిబ్యూటరీ ఆఫ్ నష్కల్ మెయిన్ కెనాల్ ఆఫ్ నష్కల్ ట్యాంక్

గ్రామము: ముత్తారం మండలం : పాలకుర్తి జిల్లా : జనగాం

| క్రమ సంఖ్య | సర్వే నెంబర్ | టైటిల్ రకం | భూమి రకం తరి/మెట్ట | భూ సేకరణ విస్తీర్ణం ఎ.గుం. | ఆసక్తి కలిగియున్న వ్యక్తుల పేరు మరియు చిరునామా | రిమార్కులు |
|---|---|---|---|---|---|---|
| 1 | 2 | 3 | 4 | 5 | 6 | 7 |
| 1 | 234/1 | లావుని పట్టా | ఖుష్కి | 0.25 | ఇతరులు | సమాచారం పరిశీలించవలసి ఉంది |
| 2 | 234/1 | లావుని పట్టా | ఖుష్కి | 0.28 | ఇతరులు | సమాచారం పరిశీలించవలసి ఉంది |
| 3 | 234/1 | లావుని పట్టా | ఖుష్కి | 0.11 | ఇతరులు | సమాచారం పరిశీలించవలసి ఉంది |
| 4 | 234/1 | లావుని పట్టా | ఖుష్కి | 0.20 | ఇతరులు | సమాచారం పరిశీలించవలసి ఉంది |
| 5 | 234/1 | లావుని పట్టా | ఖుష్కి | 0.27 | ఇతరులు | సమాచారం పరిశీలించవలసి ఉంది |
| 6 | 234/1 | లావుని పట్టా | ఖుష్కి | 0.09 | ఇతరులు | సమాచారం పరిశీలించవలసి ఉంది |
| | | | మొత్తం | 3.00 | | |
| 7 | 291/5 | లావుని పట్టా | ఖుష్కి | 0.11 | ఇతరులు | సమాచారం పరిశీలించవలసి ఉంది |
| | | | మొత్తం | 0.11 | ఇతరులు | |
| 8 | 290 | పట్టా | ఖుష్కి | 0.0150 | ఇతరులు | |
| 9 | 290 | పట్టా | ఖుష్కి | 0.15 | ఇతరులు | |
| 10 | 290 | పట్టా | ఖుష్కి | 0.17 | ఇతరులు | |
| | | | మొత్తం | 0.3350 | | |
| 11 | 291/1 | లావుని పట్టా | ఖుష్కి | 0.19 | ఇతరులు | సమాచారం పరిశీలించవలసి ఉంది |
| 12 | 291/1 | లావుని పట్టా | ఖుష్కి | 0.3050 | ఇతరులు | సమాచారం పరిశీలించవలసి ఉంది |
| | | | మొత్తం | 1.0950 | | |
| 13 | 291/4 | లావుని పట్టా | ఖుష్కి | 0.1650 | ఇతరులు | సమాచారం పరిశీలించవలసి ఉంది |
| 14 | 291/4 | లావుని పట్టా | ఖుష్కి | 0.02 | గ్యారమైసయ్య తండ్రి సాయిలు | సమాచారం పరిశీలించవలసి ఉంది |
| 15 | 291/4 | లావుని పట్టా | ఖుష్కి | 0.0250 | గ్యార మైసయ్య తండ్రి మల్లయ్య | సమాచారం పరిశీలించవలసి ఉంది |
| | | | మొత్తం | 0.21 | | |
| | పూర్తి మొత్తం | | | 5.35 | | |

**వృక్షములు/నిర్మాణములు**

గ్రామము: ముత్తారం మండలం : పాలకుర్తి జిల్లా : జనగాం

| వ. నం. | సర్వే నం | విస్తీర్ణం | ఆసక్తి కలిగియున్న వ్యక్తుల పేరు మరియు చిరునామా | వృక్షములు | | నిర్మాణములు | | రిమార్కులు |
|---|---|---|---|---|---|---|---|---|
| | | | | రకము | సంఖ్య | రకము | ప్లింత్ఏరియా/సంఖ్య | |
| 1 | 2 | 3 | 4 | 5 | 6 | 7 | 8 | 9 |
| 1 | 234/1 | 0.25 | ఇతరులు | పామాయిల్ | 200 | | | |
| 2 | 234/1 | 0.11 | ఇతరులు | వేప | 4 | | | |
| 3 | 291/5 | 0.11 | ఇతరులు | వేప | 6 | | | |
| 4 | 290 | 0.15 | ఇతరులు | వేప | 1 | | | |
| 5 | 291/1 | 0.19 | ఇతరులు | తాడిచెట్లు | 20 | | | |

సెక్షన్ (15) చట్టం 30/2013 క్రింద భూసేకరణ పై వచ్చిన అభ్యంతరములను పరిశీలించిన పిదప ఇట్టి రూఢీ ప్రకటన (డిక్లరేషన్) జారీచేయనైనది. ఇట్టి ప్రాజెక్ట్ నిర్మాణ భూసేకరణ ద్వారా ఏ ఒక్క కుటుంబం కూడా నిర్వాసితులు కావడం లేదు.

భూసేకరణ తలపెట్టిన భూమిలో బొగ్గు, ఇనుము, స్టిల్ మరియు ఖనిజములు ఇట్టి భూములలో లేదా కొంత భాగాములలో లభ్యమైనచో ఆ ఖనిజాలు ప్రాజెక్ట్ నిర్మాణమునకు ఉపయోగమున్న పక్షములో, వాటిని స్వీకరించబడును లేనిచో స్వీకరించబడవు.

భూసేకరణ అధికారి మరియు ప్రత్యేక ఉప కలెక్టర్, భూసేకరణ, పునరుపాధి మరియు పునరావాసం, యూనిట్-2 నీటి పారుదల శాఖ జనగాం వారి కార్యాలయంలో భూసేకరణకు సంబంధించిన భూముల ప్లానును కార్యాలయ పని దినములలో తనిఖీ చేసుకోవచ్చును.

సం/-.ప్రత్యేక ఉప కలెక్టర్, భూసేకరణ, యల్.ఎ.,ఆర్ & ఆర్, యూనిట్-2, ఇరిగేషన్ ప్రాజెక్ట్, జనగాం
సం/- అదనపు కలెక్టర్, జనగాం
సం/-. జిల్లా కలెక్టర్ జనగాం

DIPR RO.NO: 1025/LA/PP/Advt/Pub/2026-27

# రైతులు వాతావరణ పరిస్థితులకు అనుగుణంగా పంటలు సాగు చేయాలి

**ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్**

**కిషన్ నగర్, చించోడ్, అయ్యవారిపల్లి, వెంకట్ రెడ్డి పల్లి గ్రామాల్లో పర్యటించి అభివృద్ధి పనులకు శంకుస్థాపనలు చేసిన ఎమ్మెల్యే**

**స్మార్ట్ రేషన్ కార్డుల పంపిణీ ప్రారంభం..**

**ఇందిరమ్మ ఇళ్ల మంజూరు..**

**గ్రామ పంచాయతీ భవనాలకు భూమిపూజ**

షాద్ నగర్, అక్షిత ప్రతినిధి : షాద్‌నగర్ నియోజకవర్గంలోని గ్రామాల్లో షాద్‌నగర్ ఎమ్మెల్యే, ప్రభుత్వ రంగ సంస్థల కమిటీ చైర్మన్ వీర్లపల్లి శంకర్ పర్యటించి పలు అభివృద్ధి పనులకు శంకుస్థాపనలు,ఇందిరమ్మ ఇండ్ల ప్రారంభోత్సవాలు, రేషన్ కార్డుల పంపిణీ చేశారు. ఆయా గ్రామాల్లో స్మార్ట్ రేషన్ కార్డుల పంపిణీని ప్రారంభించడంతో పాటు ప్రజలకు ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ పథకాలను వివరించారు.

**కిషన్ నగర్‌లో అభివృద్ధి పనులకు శ్రీకారం**

కిషన్ నగర్ గ్రామంలో 1,020 స్మార్ట్ రేషన్ కార్డుల పంపిణీ కార్యక్రమాన్ని ఎమ్మెల్యే ప్రారంభించారు. మహాత్మా గాంధీ జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకం (MGNREGS) నిధులు రూ.20 లక్షలతో నిర్మించనున్న గ్రామ పంచాయతీ భవనానికి భూమిపూజ చేశారు. అదేవిధంగా రూ.10 లక్షల వ్యయంతో చేపట్టనున్న అండర్‌గ్రౌండ్ డ్రైనేజీ నిర్మాణ పనులకు శంకుస్థాపన చేశారు. గ్రామంలో మొదటి విడతలో 43 ఇందిరమ్మ ఇళ్లను మంజూరు చేసినట్లు తెలిపారు. రెండో దశలో మరో 10 ఇళ్లను మంజూరు చేసినట్లు పేర్కొన్నారు. అవసరమైతే మరో 10 ఇళ్లను కూడా మంజూరు చేయించేందుకు కృషి చేస్తానని హామీ ఇచ్చారు. కిషన్ నగర్‌లో 48 మహిళా సంఘాలు ఆదర్శవంతంగా పనిచేస్తుండటం పట్ల ఎమ్మెల్యే సంతోషం వ్యక్తం చేశారు. మహిళా సంఘాలు ఆర్థికంగా అభివృద్ధి చెందుతూ గ్రామ ప్రగతిలో భాగస్వాములు కావాలని ఆకాంక్షించారు.

**చించోడ్‌లో రేషన్ కార్డుల పంపిణీ.. బీటీ రోడ్డుకు శంకుస్థాపన**

చించోడ్ గ్రామంలో స్మార్ట్ రేషన్ కార్డుల పంపిణీ



కార్యక్రమంలో ఎమ్మెల్యే పాల్గొన్నారు. 2.75 కోట్లతో హెచ్‌ఎండీఏ నిధులతో మంజూరైన చించోడ్ నుంచి వెంకట్ రెడ్డి పల్లి వరకు బీటీ రోడ్డు నిర్మాణ పనులకు శంకుస్థాపన చేశారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ, రాష్ట్రంలో ఎల్‌నినో ప్రభావంతో వాతావరణ పరిస్థితుల్లో మార్పులు చోటుచేసుకుంటున్న నేపథ్యంలో రైతులు అప్రమత్తంగా ఉండాలని సూచించారు. ప్రస్తుత పరిస్థితులను దృష్టిలో ఉంచుకుని వర్షాధారిత పంటల సాగు విషయంలో జాగ్రత్తలు తీసుకోవాలని, ప్రత్యామ్నాయంగా ఆరుతడి పంటలను సాగు చేయాలని కోరారు. విద్యుత్, నీటిని పొదుపుగా వినియోగించాలని రైతులకు సూచించారు. పంటలు చేతికి వచ్చే కీలక సమయంలో రైతులకు ఇబ్బందులు కలగకుండా అదనంగా మరో రెండు గంటల విద్యుత్ సరఫరా చేయాలని ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్కను కోరినట్లు ఎమ్మెల్యే తెలిపారు.

**అయ్యవారిపల్లిలో గ్రామ పంచాయతీ భవనానికి భూమిపూజ**

అయ్యవారిపల్లి గ్రామంలో రూ.20 లక్షల వ్యయంతో మంజూరైన గ్రామ పంచాయతీ భవన నిర్మాణానికి ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్ భూమిపూజ చేశారు. అనంతరం కాంగ్రెస్ పార్టీ జెండాను ఆవిష్కరించారు.

**వెంకట్ రెడ్డి పల్లిలో స్మార్ట్ కార్డుల పంపిణీ.. తండాలో 24 గంటల విద్యుత్ సరఫరా ప్రారంభం**

వెంకట్ రెడ్డి పల్లి గ్రామంలో స్మార్ట్ రేషన్ కార్డుల పంపిణీ కార్యక్రమాన్ని ఎమ్మెల్యే ప్రారంభించారు. అనంతరం పూసల గడ్డ తండాలో 24 గంటల విద్యుత్ సరఫరాను, నూతన ట్రాన్స్‌ఫార్మర్‌ను ప్రారంభించారు. గ్రామీణ ప్రాంతాల్లో విద్యుత్, రహదారులు, పారిశుద్ధ్యం వంటి మౌలిక సదుపాయాలను మెరుగుపరచడమే లక్ష్యంగా అభివృద్ధి పనులు చేపడుతున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమాల్లో మండల కాంగ్రెస్ అధ్యక్షుడు రాయికల్ శ్రీనివాస్,పిఎసిఎస్ చైర్మన్ శ్రీకాంత్ రెడ్డి ,బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షుడు బాల్ రాజ్ గౌడ్,పిఎసిఎస్ వైస్ చైర్మన్ తుపాకుల శేఖర్, సీనియర్ నాయకుడు చెంది తిరుపతి రెడ్డి, జిల్లా ఎస్టీ సెల్ అధ్యక్షుడు శ్రీను నాయక్, తాలూకా ఎస్సీ సెల్ అధ్యక్షుడు జంగారి రవి,తాలూకా ఎస్టీ సెల్ అధ్యక్షుడు గణేష్,సర్పంచులు బాబు నాయక్, నర్సమ్మ, నర్సింహులు, శ్రీనివాస్, రమేష్ నాయక్, శివకుమార్, రామకృష్ణ,వడ్ల జంగయ్య ,మల్లేష్,చందు నాయక్, నాయకులు ముబారక్ అలీ ఖాన్ ,రాజు,కుమార్ నాయక్, శ్రీధర్ రెడ్డి, అనంతం, ప్రకాష్ గౌడ్, కట్ట వెంకటేష్, భరత్ రెడ్డి, వెంకట్ రెడ్డి,తిగాపూర్ ఆంజనేయులు తదితరులు పాల్గొన్నారు.

# నాంపల్లి క్రికెట్ ప్రీమియం లీగ్ ప్రారంభించిన మునుగోడు మాజీ శాసనసభ్యులు కూసుకుంట్ల ప్రభాకర్ రెడ్డి

**- నాంపల్లి ప్రభుత్వ ఆస్పత్రిలో వైద్య సదుపాయాలను పరిశీలించిన కుసుకుంట్ల**

**- ప్రజా ఆరోగ్యం పై కుసుకుంట్ల ప్రత్యేక దృష్టి**

నాంపల్లి, అక్షిత న్యూస్: మండల కేంద్రంలో బుధవారం నాంపల్లి క్రికెట్ క్లబ్ ఆధ్వర్యంలో నాంపల్లి క్రికెట్ ప్రీమియం లీగ్ ప్రారంభోత్సవ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా మునుగోడు మాజీ శాసనసభ్యులు కూసుకుంట్ల ప్రభాకర్ రెడ్డి హాజరై ఈ క్రీడలను ప్రారంభించడం జరిగింది . అనంతరం ఆయన మాట్లాడుతూ ఇలాంటి క్రికెట్ ప్రీమియం లీగ్ మునుగోడు నియోజకవర్గంలో ఎక్కడ లేని విధంగా మొట్టమొదటిసారి నాంపల్లి మండలంలో ఏర్పాటు చేయడం హర్షించదగ్గ విషయమని ఆయన క్రికెట్ నాంపల్లి క్లబ్ ను అభినందించాడు. క్రీడలు మానసిక ఉల్లాసాన్ని ఉత్సాహాన్ని పెంపొందిస్తాయని కులమతాలకు పార్టీలకు ఎలాంటి తావు లేకుండా కలిసికట్టుగా ఆడాలని గెలుపోటములు సహజమని ఓడిపోయిన వాళ్లు నిరుత్సాపడకుండా గెలుపు దిశగా ముందుకెళ్లాలని ఆయన క్రీడాకారులకు మరింత ఉత్తేజాన్ని నింపారు. అనంతరం నాంపల్లి మండల కేంద్రంలోని ప్రభుత్వ ప్రాథమిక వైద్య కేంద్రాన్ని సందర్శించి అక్కడ సమస్యలను ఈరోజు విధులు నిర్వహిస్తున్న ఈ వైద్య కేంద్రంలో పూర్తిస్థాయిలో ఉన్న 22 మంది సిబ్బందికి గాను ఒక నర్సు ఒక అటెండర్ విధులు నిర్వహిస్తున్నారు. విధులు నిర్వహిస్తున్న నర్సును హాస్పిటల్







సమస్యలను అడిగి తెలుసుకుని విధులకు రాని వైద్యాధికారుల యొక్క హాజరు పట్టికను పరిశీలించి ఎలాంటి లీవ్ లెటర్ పెట్టకుండా విధులకు రాకుండా పక్క గ్రామానికి విద్య సేవలకు వెళ్ళినామని అక్కడ వైద్య సేవలు నిర్వహిస్తున్న ఉన్నామని చెప్పుకుంటూ విధులకు హాజరు కాకుండా నెల రాగానే జీతం కోసం హాజరు. రిజిస్టర్ లో సంతకాలు చేస్తూ హాస్పిటల్ కు వచ్చిన రోగులను పట్టించుకోకుండా వారికి అందాల్సిన మందులను పేషెంట్లు ఉండే వార్డులో వారు వాడే మరుగుదొడ్లను స్టోరేజ్ రూముగా ఏర్పాటు చేసుకొని పేషెంట్లకు అందాల్సిన మందులు మరుగు దొడ్లలో పడేసి ఉన్నాయి. ఆసుపత్రికి వచ్చిన పేషెంట్లను పట్టించుకోకుండా ఇక్కడ డాక్టర్లు లేరు మర్రిగూడెం ఆస్పత్రికి వెళ్ళమని విధులు నిర్వహిస్తున్న వారితో చెప్పిస్తూ చెప్పిస్తున్నారు. అనారోగ్య పరిస్థితులలో హాస్పిటల్ కి వచ్చిన ప్రజలు ప్రభుత్వ ఆసుపత్రిలో డాక్టర్లు లేక ఆర్.ఎం.పి డాక్టర్లు ఆశ్రయించి నానా ఇబ్బందులు పడుతూ పెద్ద దావకనులకు వెళ్లి అప్పల బారిని పడుతున్నారని మునుగోడు నియోజకవర్గ మాజీ శాసనసభ్యులు కూసుకుంట్ల ప్రభాకర్ రెడ్డి మండిపడ్డారు.

ఈ కార్యక్రమంలో ఎన్ఆర్ఎఫ్ ఫౌండేషన్ చైర్మన్ ప్రముఖ న్యాయవాది నక్క రవీందర్, బిఆర్ఎస్ నాంపల్లి మండల పార్టీ అధ్యక్షులు గుమ్మడపు నరసింహారావు, సర్పంచులు నక్క చంద్రశేఖర్, జిల్లా శోభ సహదేవ్, కడారి శ్రీశైలం, సాగర్ల యాదయ్య, పల్లె వెంకటేష్ గౌడ్, మాజీ సర్పంచ్ సభావత్ సర్దార్, గౌరీ కిరణ్, నాంపల్లి మండల క్రికెట్ క్లబ్ అధ్యక్షులు పోగుల మల్లారెడ్డి, ఎన్ పి ఎల్ ఫ్రాన్చైజెస్ ఓనర్స్ వడ్లకొండ రమేష్, నేతల ఆంజనేయులు, పగిళ్ల వెంకటయ్య, అమరావది యాదయ్య, మునగాల శ్రీధర్ రెడ్డి, తాజ్ చికెన్ సెంటర్ చైర్మన్ చోటే, ప్రవీణ్ క్రీడాకారులు, బిఆర్ఎస్ పార్టీ ప్రజా ప్రతినిధులు, సీనియర్ నాయకులు, కార్యకర్తలు, అభిమానులు తదితరులు పాల్గొన్నారు.

# చింతకుంట పాత ఎలగందుల రోడ్డులో పారిశుద్ధ్యం పడకేసింది

**చెత్తా చెదారం, పిచ్చిమొక్కలతో నరకయాతన పడుతున్న విద్యార్థులు, పౌరులు**

కరీంనగర్ అక్షిత బ్యూరో: కరీంనగర్ నగరపాలక సంస్థ పరిధిలోని చింతకుంట గాంధీనగర్ ప్రాంతంలో పారిశుధ్య లోపం తీవ్రరూపం దాల్చింది. స్థానిక ఎస్ ఆర్ ఎం డిగ్రీ, పి జి కాలేజీకి వెళ్లే పాత ఎలగందుల రోడ్డు మార్గం పట్ల అధికారులు తీవ్ర అలసత్వం వహిస్తుండటంతో విద్యార్థులు, స్థానిక నివాసితులు నిత్యం నరకయాతన అనుభవిస్తున్నారు.

**చెత్త కుప్పలు. విషకీటకాలకు స్థావరాలు**

రోడ్డుకు ఇరువైపులా టన్నుల కొద్దీ ప్లాస్టిక్, నివాస వ్యర్థాలు పేరుకుపోవడంతో ఆ ప్రాంతమంతా తీవ్ర దుర్గంధం వెదజల్లుతోంది. ఇది ఘన వ్యర్థాల నిర్వహణ నిబంధనల తీవ్ర ఉల్లంఘనేనని స్థానికులు మండిపడుతున్నారు. అంతేకాకుండా, రోడ్డు పక్కన దట్టంగా పెరిగిన పిచ్చిమొక్కలు, ముళ్ల పొదలు పాములు, తేళ్లకు స్థావరాలుగా మారాయి. రాత్రి వేళల్లో సరిపడా వీధి దీపాలు లేకపోవడంతో కాలేజీకి వెళ్లి వచ్చే విద్యార్థులు, బాటసారులు తీవ్ర భయాందోళనల మధ్య రాకపోకలు సాగిస్తున్నారు. స్థానిక సంస్థల నిర్లక్ష్యం వల్ల రాజ్యాంగం కల్పించిన స్వచ్ఛమైన వాతావరణంలో జీవించే ప్రాథమిక హక్కు (ఆర్టికల్ 21) ఉల్లంఘనకు గురవుతోందని ప్రజలు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు.

**అధికారులకు వినతి సమర్పించిన బాధితులు**

ఈ సమస్యలపై స్పందించిన గాంధీనగర్ నివాసితులు సోమవారం జిల్లా అధికారులను కలిసి తమ బాధలను మొరపెట్టుకున్నారు. ఈ సందర్భంగా వారు క్రింది డిమాండ్లను అధికారుల ముందు ఉంచారు

చెత్త తక్షణ తొలగింపు ఎలగందుల రోడ్డు వెంబడి కుప్పలుగా పడి ఉన్న వ్యర్థాలను ఎస్ డబ్ల్యూ ఎం నిబంధనల ప్రకారం పొక్లెయిన్లు, పారిశుధ్య యంత్రాల ద్వారా తక్షణమే శుభ్రం చేయాలి.

""'నో డంపింగ్ జోన్'గా ప్రకటించాలి"" సదరు రోడ్డు మార్గాన్ని ' 'నో డంపింగ్ జోన్'గా ప్రకటించి, అక్రమంగా చెత్త వేసే వారిపై చట్టరీత్యా భారీ జరిమానాలు విధించాలి.

ఎల్ ఈడీ వీధి దీపాల ఏర్పాటు రాత్రి వేళల్లో విద్యార్థులు,



స్థానిక ప్రజల రక్షణార్థం వెంటనే తగినన్ని ఎల్ ఈడీ వీధి దీపాలను అమర్చాలి.

గాంధీనగర్ ప్రజలు ఎదుర్కొంటున్న ఈ పారిశుధ్య, రక్షణ సమస్యలపై జిల్లా యంత్రాంగం ప్రత్యేక దృష్టి సారించి, సంబంధిత మున్సిపల్ అధికారులను క్షేత్రస్థాయి పరిశీలనకు ఆదేశించి తక్షణమే చర్యలు తీసుకోవాలని స్థానికులు కోరుతున్నారు.

# రోడ్డు ప్రమాదాల నివారణ మనందరి బాధ్యత

**45 బ్లాక్ స్పాట్ల వద్ద రోడ్డు ప్రమాద హెచ్చరిక బోర్డుల ఏర్పాటు**

**ప్రారంభించిన కలెక్టర్ తేజస్ నందలాల్ పవార్,ఎస్పీ కె.నరసింహ**

సూర్యాపేట, అక్షిత బ్యూరో: రోడ్డు ప్రమాదాల నివారణ ప్రతి ఒక్కరి బాధ్యతని,అందుకు ట్రాఫిక్ నిబంధనలు పాటిస్తే రోడ్డు ప్రమాదాలను నివారించాలని జిల్లా కలెక్టర్ తేజస్ నందలాల్ పవార్,జిల్లా ఎస్పీ కె.నరసింహ ప్రజలకు సూచించారు.రోడ్డు ప్రమాదాల నివారణ చర్యల్లో భాగంగా సూర్యాపేట జిల్లా పోలీస్ శాఖ ఆధ్వర్యంలో జిల్లాలోని ప్రమాదకర ప్రాంతాలను (బ్లాక్ స్పాట్స్) గుర్తించి ప్రత్యేక ప్రమాద హెచ్చరిక బోర్డులను ఏర్పాటు చేశారు.గురువారం పట్టణంలోని అంజనాపురి చౌరస్తా వద్ద ఏర్పాటు చేసిన హెచ్చరిక బోర్డులను ప్రారంభించిన అనంతరం వారిరువురు మాట్లాడారు.

జిల్లాలో రహదారి భద్రతను మెరుగు పరచడంతో పాటు రోడ్డు ప్రమాదాల నివారణకు జిల్లా యంత్రాంగం, పోలీస్ శాఖ సమన్వయంతో పలు చర్యలు చేపడుతున్నట్లు తెలిపారు.ఎస్పీ నరసింహ ఆధ్వర్యంలో పోలీస్ శాఖ చేపడుతున్న రహదారి భద్రతా కార్యక్రమాలను ఆయన అభినందించారు.జిల్లా వ్యాప్తంగా తరచూ ప్రమాదాలు జరిగే అవకాశం ఉన్న 45 బ్లాక్ స్పాట్లను పోలీసులు గుర్తించినట్లు తెలిపారు.ఆయా ప్రాంతాల్లో వాహన దారులు అప్రమత్తంగా ఉండేలా ప్రత్యేక హెచ్చరిక బోర్డులను ఏర్పాటు చేశామని చెప్పారు. రాత్రి వేళల్లోనూ వాహన దారులకు స్పష్టంగా కనిపించేలా బోర్డులపై రేడియం స్టిక్కర్లను ఏర్పాటు చేసినట్లు వివరించారు. వాహనదారులు ప్రమాదకర ప్రాంతాల్లో వేగాన్ని తగ్గించి అప్రమత్తంగా ప్రయాణించాలని, ట్రాఫిక్ నిబంధనలను కచ్చితంగా పాటించాలని కలెక్టర్ సూచించారు.అత్యవసర పరిస్థితుల్లో తక్షణ సహాయం కోసం 112 నంబర్‌కు ఫోన్ చేయాలని సూచించారు. జిల్లాలో ప్రమాదాలు జరిగే అవకాశమున్న ప్రాంతాలను గుర్తించి వాహనదారుల సురక్షిత ప్రయాణం కోసం ప్రత్యేకంగా కాషన్ బోర్డులు ఏర్పాటు



చేసినట్లు తెలిపారు.జిల్లాలోని జాతీయ రహదారులపై ప్రమాదాలకు ఆస్కారం ఉన్న 45 బ్లాక్ స్పాట్లను గుర్తించామని, ప్రతి బ్లాక్ స్పాట్‌కు ఇరువైపులా 100 మీటర్ల పరిధిలో రెండు చొప్పున హెచ్చరిక బోర్డులను ఏర్పాటు చేసినట్లు వెల్లడించారు.

రాబోయే దసరా,దీపావళి, సంక్రాంతి వంటి పండుగల సందర్భంగా రహదారులపై వాహనాల రద్దీ మరింత పెరిగే అవకాశం ఉన్నందున వాహనదారులు అప్రమత్తంగా ఉండాలని సూచించారు.

ఈ కార్యక్రమంలో డీఎస్పీలు ప్రసన్న కుమార్, శ్రీనివాస్ రెడ్డి,పట్టణ ఇన్‌స్పెక్టర్ వెంకటయ్య,రూరల్ ఇన్‌స్పెక్టర్ రాజశేఖర్,ఎస్ఐలు,పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.

## బొమ్మకల్‌లో సద్దుల బతుకమ్మ వేడుకలకు ఏర్పాట్లను పరిశీలించిన మేయర్ ,డిప్యూటీ మేయర్

కరీంనగర్,అక్షిత బ్యూరో: తెలంగాణ రాష్ట్ర సంస్కృతి, సంప్రదాయాలకు ప్రతీక అయిన బతుకమ్మ పండగను పురస్కరించుకుని గురువారం నగర మేయర్ కొలగాని శ్రీనివాస్, బిజెపి రాష్ట్ర అధికార ప్రతినిధి నగర డిప్యూటీ మేయర్, మాజీ మేయర్ యాదగిరి సునీల్ రావు, నగరపాలక సంస్థ



అధికారులతో కలిసి బొమ్మకల్ లో పర్యటించారు. ఈ ప్రాంత ఆచార వ్యవహారాలకు అనుగుణంగా ఏడు రోజుల్లో సద్దుల బతుకమ్మ వేడుకలు జరుగనున్న నేపథ్యంలో బొమ్మకల్ ప్రాంతంలోని బతుకమ్మ ఆడే పాయింట్లతో పాటు చెరువు కట్ట ప్రాంతంలో గల నిమజ్జనం పాయింట్లను సందర్శించారు. ఏడు రోజుల సద్దుల బతుకమ్మ వేడుకలకు నగరపాలక సంస్థ ఆధ్వర్యంలో చేసిన ఏర్పాట్లను మేయర్ కొలగాని శ్రీనివాస్, బీజేపీ రాష్ట్ర అధికార ప్రతినిధి, నగర డిప్యూటీ మేయర్, మాజీ మేయర్ యాదగిరి సునీల్ రావు స్వయంగా తనిఖీ చేసి పరిశీలించారు. బతుకమ్మ ఆడే పాయింట్లతో పాటు చెరువు కట్ట నిమజ్జనం ఘాట్ వద్ద లైటింగ్, సౌండ్ సిస్టమ్, భారికేడింగ్, చదును, త్రాగు నీటి వసతి తదితర ఏర్పాట్లను క్షుణ్ణంగా తనిఖీ చేసి పరిశీలించారు. బతుకమ్మ వేడుకలకు వచ్చే మహిళలు, భక్తులకు ఎలాంటి అసౌకర్యం కలగకుండా తగిన ఏర్పాట్లు చేయాలని సూచనలు చేస్తూ. ఆదేశాలు జారీ చేశారు. ఈ కార్యక్రమంలో స్థానిక కార్పొరేటర్ మేకల వెంకటేష్ నగరపాలక సంస్థ అధికారులు సిబ్బంది పాల్గొన్నారు.

## వాసవి కన్యకాపరమేశ్వరి ఆలయంలో నవరాత్రి ఉత్సవాలలో జిల్లా ఎస్పీ డాక్టర్ సంగ్రామ్ సింగ్ జి పాటిల్ దంపతులు ప్రత్యేక పూజలు

నాగర్ కర్నూల్, అక్షిత ప్రతినిధి నాగర్ కర్నూల్ జిల్లా కేంద్రంలోని వాసవి కన్యకాపరమేశ్వరి ఆలయంలో నిర్వహిస్తున్న నవరాత్రి ఉత్సవాలలో గురువారం జిల్లా ఎస్పీ డాక్టర్ సంగ్రామ్ సింగ్ జి పాటిల్ దంపతులు పాల్గొని ప్రత్యేక పూజలు నిర్వహించారు.



ఆలయానికి చేరుకున్న దంపతులను ఆర్యవైశ్య పట్టణ అధ్యక్షులు బిల్లా కంటి హరిబాబు ఆలయ అధ్యక్షులు మిడిదొడ్డి అంజయ్య ఆధ్వర్యంలో పూర్ణకుంభంతో స్వాగతం పలికారు ఈ సందర్భంగా ఆలయ అర్చకులు జోషి పాండురంగ శర్మ ప్రత్యేక పూజలు నిర్వహించారు అనంతరం జిల్లా ఎస్పీ దంపతులను సన్మానించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ అమ్మవారి దయతో ప్రజలంతా సుఖసంతోషాలతో ఉండాలని ఆకాంక్షించారు ఈ పూజా కార్యక్రమంలో స్థానిక ఎస్సై వెంకట్ రెడ్డి తో పాటు పోలీసు సిబ్బంది ఆర్యవైశ్య సంఘం నాయకులు పాల్గొన్నారు...

## వంగర ఎస్ఐగా రాజు బాధ్యతల స్వీకరణ

భీమదేవరపల్లి, అక్షిత ప్రతినిధి: హనుమకొండ జిల్లా భీమదేవరపల్లి మండలంలోని పీవీ స్వగ్రామం వంగర పోలీస్ స్టేషన్ ఎస్ఐ గా ఎం రాజు బుధవారం బాధ్యతలు తీసుకున్నారు. గతంలో ఎస్ఐగా పనిచేసిన దివ్య హనుమకొండ కు బదిలీపై వెళ్లారు. వర్ధన్నపేట ఎస్ఐగా పనిచేసిన రాజు వంగర కు బదిలీపై వచ్చారు. ఈ సందర్భంగా రాజు మాట్లాడుతూ గ్రామాల్లో ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరిగిన బాధ్యతగా ప్రజలు పోలీస్ స్టేషన్ కు సమాచారం అందించాలన్నారు.



## ఆదర్శమూర్తి.. అందరికీ స్ఫూర్తి..

**షాద్ నగర్ ఎమ్మెల్యే, రాష్ట్ర ప్రభుత్వ రంగ సంస్థల చైర్మన్ వీర్లపల్లి శంకర్**

**అబ్దుల్ కలాం జయంతి వేడుకల్లో ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్..**

**మాజీ రాష్ట్రపతికి ఘన నివాళి**

షాద్ నగర్, అక్షిత ప్రతినిధి: ఆదర్శమూర్తిగా, అందరికీ స్ఫూర్తిగా బహుముఖ ప్రజ్ఞాశాలిగా నిస్వార్థంగా జీవితాన్ని గడిపిన మహనీయుడు అబ్దుల్ కలాం అని షాద్ నగర్ ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్ అన్నారు. మాజీ రాష్ట్రపతి అబ్దుల్ కలాం జయంతి పురస్కరించుకొని స్థానిక మండల పరిషత్ వద్ద గల ఆయన విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ శాస్త్రవేత్తగా, నిస్వార్ధనేతగా అబ్దుల్ కలాం ప్రయాణం ప్రతి ఒక్కరికి ఆదర్శమని అన్నారు. అలాంటి మహనీయులను నిత్యం స్మరించుకొని వారి మార్గాల్లో నడవాల్సిన అవసరం ఎంతైనా ఉందని పేర్కొన్నారు. ప్రతి ఒక్కరు అబ్దుల్ కలాం జీవితాన్ని ఆదర్శంగా తీసుకొని



ముందుకు సాగాలని ఈ సందర్భంగా ఆయన పిలుపునిచ్చారు. మున్సిపల్ చైర్మన్ అగునూరు బసవేశ్వర్, మాజీ మార్కెట్ చైర్మన్ మహమ్మద్ అలీ ఖాన్ బాబర్, మార్కెట్ డైరెక్టర్ కరుణాకర్, చెంది తిరుపతిరెడ్డి, బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షుడు బాలరాజు గౌడ్, పట్టణ అధ్యక్షుడు నలమోని శ్రీధర్, కౌన్సిలర్లు మురళీమోహన్ అప్పి, కళ్యాణ్ కార్ దిలీప్, ఫరూక్ నగర్ మండల అధ్యక్షుడు రాయికల్ శ్రీనివాస్, ముబారక్, కాంగ్రెస్ నాయకులు మంగ మధు, ఇబ్రహీం, లింగారెడ్డి గూడా అశోక్, చందు నాయక్, బుడ్డ నరసింహ, రఫిక్ పటేల్, శ్రీహరి గౌడ్ తదితరులు కార్యక్రమంలో పాల్గొన్నారు..

## సంగెం గ్రామంలో వైభవంగా దుర్గాదేవి నవరాత్రి ఉత్సవాలు

**పాల్గొన్న మాజీ జడ్పీటీసీ తాండ్ర విశాల శ్రవణ్ రెడ్డి**

షాద్ నగర్, అక్షిత ప్రతినిధి: షాద్‌నగర్ నియోజకవర్గం కేశంపేట మండల పరిధిలోని సంగెం గ్రామంలో దుర్గాదేవి నవరాత్రి ఉత్సవాలు భక్తిశ్రద్ధలతో ఘనంగా నిర్వహిస్తున్నారు. ఈ సందర్భంగా మాజీ జడ్పీటీసీ తాండ్ర విశాల శ్రవణ్ రెడ్డి, కేశంపేట సర్కిల్ ఇన్‌స్పెక్టర్ శ్రీనివాస్, సబ్‌ఇన్‌స్పెక్టర్ పరమేశ్వర్ దుర్గాదేవి విగ్రహాన్ని సందర్శించి అమ్మవారిని దర్శించుకున్నారు. ప్రత్యేక పూజలు నిర్వహించి గ్రామ ప్రజలందరూ సుఖసంతోషాలతో, ఆయురారోగ్యాలతో ఉండాలని అమ్మవారిని ప్రార్థించారు.





ఈ సందర్భంగా జవాజీ శాంతమ్మ నాగభూషణం గౌడ్ కుటుంబ సభ్యుల ఆధ్వర్యంలో అన్నవితరణ కార్యక్రమం నిర్వహించారు. భక్తులకు అన్నప్రసాదాన్ని పంపిణీ చేశారు. నవరాత్రి ఉత్సవాల సందర్భంగా అన్నదాన కార్యక్రమాన్ని నిర్వహిం చడం అభినందనీయమని, ఇలాంటి ఆధ్యాత్మిక కార్యక్రమాలు ప్రజల్లో భక్తిభావాన్ని, ఐక్యతను, సోదరభావాన్ని పెంపొందిస్తాయని ఈ సందర్భంగా పేర్కొన్నారు.ఈ కార్యక్రమంలో గ్రామ పెద్దలు, స్థానిక నాయకులు, యువకులు, ఉత్సవ కమిటీ సభ్యులు, భక్తులు తదితరులు పాల్గొన్నారు.

## ఎన్ హెచ్ ఎం ఉద్యోగుల డిమాండ్లు న్యాయమైనవి

**నేషనల్ హెల్త్ మిషన్ లో పనిచేస్తున్న ఉద్యోగులు సమస్యలపై అధ్యయనం చేస్తాం**

**మాజీ మంత్రి, బీఆర్ఎస్ పార్టీ కార్యనిర్వాహక అధ్యక్షులు కల్వకుంట్ల తారక రామారావు**

కాజీపేట్, అక్షిత ప్రతినిధి: తెలంగాణ రాష్ట్రంలో నేషనల్ హెల్త్ మిషన్‌లో పనిచేస్తున్న ఉద్యోగుల డిమాండ్లు న్యాయమైనవని బీఆర్ఎస్ పార్టీ కార్యనిర్వాహక అధ్యక్షులు కల్వకుంట్ల తారక రామారావు అన్నారు. ప్రభుత్వ మాజీ చీఫ్ విప్ దాస్యం వినయ్ భాస్కర్ ఆధ్వర్యంలో ఎన్ హెచ్ ఎం ఉద్యోగుల జేఏసీ ప్రెసిడెంట్ డా.మహేందర్ రావు, అధికార ప్రతినిధి డా. బోడ శ్రీనివాస్, హనుమకొండ జిల్లా బాధ్యులు వినయ్ కుమార్, కేటీఆర్ ని హైదరాబాద్ లోని వారి నివాసంలో కలిశారు



ఈ సందర్భంగా ఎన్ హెచ్ ఎం ఉద్యోగుల జేఏసీ బాధ్యులు కేటీఆర్ దృష్టికి వారి సమస్యలు, డిమాండ్లను తీసుకెళ్లారు. ఇటీవల రాష్ట్ర వ్యాప్తంగా చేసిన కార్యక్రమాలను వివరించారు. ఎన్ హెచ్ ఎం ఉద్యోగుల సమస్యలు, డిమాండ్లను సంబంధించిన వినతి పత్రాన్ని కేటీఆర్ కి అందించారు. ఎన్ హెచ్ ఎం ఉద్యోగుల పోరాటానికి బీఆర్ఎస్ పార్టీ సంపూర్ణ మద్దతు ఉంటుందని స్పష్టం చేశారు. పార్టీ ఆధ్వర్యంలో నేషనల్ హెల్త్ మిషన్ లో పనిచేస్తున్న ఉద్యోగులు సమస్యలపై అధ్యయనం చేస్తామని హామీ ఇచ్చారు

## పట్టభద్రులు ఎమ్మెల్సీ ఓటు నమోదు చేసుకోవాలి

**-ఖమ్మం 39వ డివిజన్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు పాలకుర్తి వెంకన్న**



ఖమ్మం /అక్షిత బ్యూరో: ఖమ్మం నగరం 39వ డివిజన్ లో డిగ్రీ పాసైన ప్రతి ఒక్కరూ ఎమ్మెల్సీ ఓటు హక్కు కోసం ఆన్లైన్ లేదా ఆఫ్ లైన్ లో నమోదు చేసుకోవాలని ఖమ్మం నగరం కాంగ్రెస్ పార్టీ 39వ డివిజన్ అధ్యక్షులు పాలకుర్తి వెంకన్న పిలుపునిచ్చారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ త్వరలో జరగనున్న పట్టభద్రుల ఎమ్మెల్సీ ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ విజయం కోసం నాయకులు కార్యకర్తలు ఓటర్ల నమోదు చేసుకునేందుకు సహకరించాలని పిలుపునిచ్చారు.

## శ్రీ దుర్గాదేవి శరన్నవరాత్రి ఉత్సవాల్లో కరీంనగర్‌లో ప్రతిష్టించిన పలు దుర్గామాత మండపాలను దర్శించుకున్న డిప్యూటీ మేయర్

కరీంనగర్, అక్షిత బ్యూరో: శ్రీ దుర్గాదేవి శరన్నవరాత్రి ఉత్సవాల్లో భాగంగా కరీంనగర్ లోని కాశ్మీర్ గడ్డ ప్రాంతాల్లో ప్రతిష్టించిన పలు దుర్గామాత మండపాలను బీజేపీ రాష్ట్ర



అధికార ప్రతినిధి, నగర డిప్యూటీ మేయర్, మాజీ మేయర్ యాదగిరి సునీల్ రావు దర్శించుకున్నారు. ఈ సందర్భంగా వారు అమ్మవారికి ప్రత్యేక పూజలు నిర్వహించడం జరిగింది. ఈ సందర్భంగా కాశ్మీర్ గడ్డలోని కాశ్మీర్ గడ్డ యూత్, అంబేద్కర్ యూత్ ఆధ్వర్యంలో ప్రతిష్టించిన దుర్గామాత మండపాలను వారు సందర్శించారు. ఈ ఆధ్యాత్మిక కార్యక్రమంలో మాజీ కార్పొరేటర్ చంద్రమౌళి, మండప నిర్వాహకులు, కాలనీవాసులు మరియు పెద్ద సంఖ్యలో భక్తులు ఉత్సాహంగా పాల్గొన్నారు.

## ఎమ్మెల్సీ ఎన్నికల ఉమ్మడి జిల్లా సమన్వయ సమావేశంలో పాల్గొన్న హనుమకొండ డిసిసి అధ్యక్షులు ఇనగాల వెంకట్రామ్ రెడ్డి

కాజీపేట్,అక్షిత ప్రతినిధి: రాబోయే వరంగల్-ఖమ్మం-నల్గొండ పట్టభద్రుల (గ్రాడ్యుయేట్స్) ఎమ్మెల్సీ ఎన్నికల సన్నాహకాల్లో భాగంగా హనుమకొండ జిల్లా మడికొండలోని 'సత్యసాయి కన్వెన్షన్' వేదికగా ఉమ్మడి వరంగల్ జిల్లా కాంగ్రెస్ పార్టీ సమన్వయ సమావేశం నిర్వహించబడింది. ఈ సన్నాహక సమావేశంలో హనుమ




కొండ జిల్లా కాంగ్రెస్ కమిటీ అధ్యక్షులు ఇనగాల వెంకట్రామ్ రెడ్డి పాల్గొన్నారు.

ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా ఉమ్మడి వరంగల్ జిల్లా ఇంచార్జ్ మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి, రాజ్యసభ సభ్యులు వేం నరేందర్ రెడ్డి, మంత్రివర్యులు, పంచాయతీరాజ్, గ్రామీణాభివృద్ధి, గ్రామీణ తాగునీటి సరఫరా, మహిళా శిశు సంక్షేమ శాఖ మంత్రివర్యులు ధనసరి అనసూర్య, ఏఐసీసీ అధికారికంగా ఖరారు చేసిన కాంగ్రెస్ పార్టీ ఎమ్మెల్సీ అభ్యర్థి రాంరెడ్డి సర్వోత్తమ్ రెడ్డి హాజరయ్యారు.

సమావేశాన్ని ఉద్దేశించి డిసిసి అధ్యక్షులు ఇనగాల వెంకట్రామ్ రెడ్డి మాట్లాడుతూ... గత వరంగల్-ఖమ్మం-నల్గొండ పట్టభద్రుల ఎమ్మెల్సీ ఉప ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ బలపరిచిన అభ్యర్థిని పట్టభద్రులు భారీ మెజారిటీతో గెలిపించి, కాంగ్రెస్ ప్రభుత్వ ప్రజా రంజక పాలనపై నమ్మకాన్ని ఉంచారని గుర్తుచేశారు. ఆ విజయ పరంపరను రాబోయే సార్వత్రిక ఎమ్మెల్సీ ఎన్నికల్లోనూ కొనసాగించాల్సిన బాధ్యత పార్టీ శ్రేణులందరిపై ఉందన్నారు.

## అన్నదాన కార్యక్రమాన్ని ప్రారంభించిన సుడా చైర్మన్ పువ్వాళ్ళ దుర్గ ప్రసాద్

ఖమ్మం /అక్షిత బ్యూరో: ఖమ్మం నగరంలోని 34వ డివిజన్‌లో నవరాత్రి ఉత్సవాల్లో భాగంగా ఏర్పాటు చేసిన దుర్గామాత విగ్రహానికి ఖమ్మం సుడా చైర్మన్ పువ్వాళ్ళ దుర్గ ప్రసాద్ ప్రత్యేక పూజలు నిర్వహించి అమ్మవారి ఆశీస్సులు పొందారు.

అనంతరం ఉత్సవ కమిటీ సభ్యుల ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన అన్నదాన



కార్యక్రమాన్ని ఆయన ప్రారంభించారు. ఈ సందర్భంగా భక్తులకు అన్నదానం నిర్వహించడం అభినందనీయమని ఇలాంటి ఆధ్యాత్మిక కార్యక్రమాలు ప్రజల్లో భక్తిభావాన్ని ఐక్యతను పెంపొందిస్తాయని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో ఖమ్మం నగర ప్రెసిడెంట్ దీపక్ చౌదరి వన్ టౌన్ బ్లాక్ ఇన్‌చార్జ్ బాలగంగాధర్ ఉత్సవ కమిటీ సభ్యులు భక్తులు తదితరులు పాల్గొన్నారు.

## గాంధారి ఖిల్లాలో దుర్గాదేవికి తొలి బోనం సమర్పణ

మందమర్రి, అక్షిత ప్రతినిధి:

గాంధారి ఖిల్లాలో నూతనంగా ప్రతిష్ఠించిన దుర్గాదేవి అమ్మవారికి గురువారం క్యాతనపల్లి మున్సిపల్ చైర్‌పర్సన్ దంపతులు తొలి బోనం సమర్పించి, పట్టు వస్త్రాలు అందజేశారు. ఈ సందర్భంగా అమ్మవారి ఆశీస్సులు గ్రామ ప్రజలు, రైతులపై ఎల్లప్పుడూ ఉండాలని చైర్‌పర్సన్ ఆకాంక్షించారు. చెన్నూరు నియోజకవర్గ నాయకులు డాక్టర్ రాజారమేష్ మాట్లాడుతూ నూతనంగా వెలసిన అమ్మవారికి తొలి బోనం



సమర్పించడం సంతోషంగా ఉందన్నారు. అమ్మవారి ఆశీస్సులతో గ్రామ ప్రజలు, రైతుల కోరికలు నెరవేరాలని కోరుకున్నట్లు తెలిపారు. రానున్న రోజుల్లో గాంధారి ఖిల్లా ప్రాంతాన్ని మరింత అభివృద్ధి చేసి, పర్యాటక ప్రాంతంగా తీర్చిదిద్దేందుకు కృషి చేస్తామని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ వైస్ చైర్‌పర్సన్ మిట్టపల్లి సరిత, కౌన్సిలర్లు భీమా మల్లేష్, వెనంక శ్రీనివాస్, మాజీ కౌన్సిలర్లు అలుగుల శ్రీలత, పొలం సత్యం, బీఆర్ఎస్ నాయకులు అలుగుల సత్తయ్య, సీపీఐ నాయకులు, మిట్టపల్లి శ్రీనివాస్, కాంగ్రెస్ పట్టణ అధ్యక్షుడు వోడ్నాల శ్రీనివాస్, గ్రామ పెద్దలు బల్లికొండ కిషన్‌తో పాటు గ్రామ ప్రజలు, రైతులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.





# ఏళ్ల కల.. ఫలించిన వేళ

- దశాబ్దాల కల సాకారం
- జయమ్మ రిజర్వాయర్‌తో
- నారాయణపేటకు జలకళ!
- దివంగత చిట్టెం నర్సిరెడ్డి ఆశయశీ జయమ్మ చెరువు రిజర్వాయర్ సాధన
- భూములు కోల్పోయిన ప్రతి రైతుకు
- న్యాయం జరిగేలా కృషి చేస్తాంలి
- ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి సహకారంతో ప్రాజెక్టు పనులు వేగవంతం
- కుంభం శివకుమార్ రెడ్డి

నారాయణపేట,అక్షిత బ్యూరో:

నారాయణపేట ప్రాంతాన్ని సస్యశ్యామలం చేసి, రైతుల జీవితాల్లో వెలుగులు నింపాలన్న లక్ష్యంతో చేపట్టిన మక్తల్-నారాయణపేట-కొడంగల్ ఎత్తిపోతల పథకంలో భాగంగా జయమ్మ రిజర్వాయర్ నిర్మాణ పనులకు శ్రీకారం చుట్టారు. నారాయణపేట మండలం పేరపల్లి గ్రామంలోని జయమ్మ చెరువులో గురువారం నిర్వహించిన భూమిపూజ కార్యక్రమంలో జిల్లా మాజీ డీసీసీ అధ్యక్షుడు కుంభం శివకుమార్ రెడ్డి పాల్గొని,రైతులతో కలిసి రిజర్వాయర్ నిర్మాణ పనులకు భూమిపూజ చేశారు. జిల్లా అదనపు కలెక్టర్ శ్రీను,నీటిపారుదల శాఖ పర్యవేక్షక ఇంజినీర్ సత్యనారాయణ,గ్రామ సర్పంచ్ ఆంజనేయులు, ప్రజాప్రతినిధులు, రైతులు పాల్గొన్నారు.

అనంతరం సర్పంచ్ ఆంజనేయులు అధ్యక్షతన నిర్వహించిన బహిరంగ సభలో కుంభం శివకుమార్ రెడ్డి మాట్లాడుతూ.. జయమ్మ రిజర్వాయర్ ఈ ప్రాంత ప్రజల చిరకాల స్వప్నమని, ఎన్నో ఏళ్ల పోరాటం, రైతుల త్యాగాలు, ప్రజల ఆకాంక్షల ఫలితంగానే నిర్మాణ పనులు ప్రారంభమయ్యాయని తెలిపారు. ఈ ప్రాజెక్టు పూర్తయితే సాగునీటి సమస్యకు పరిష్కారం లభించడంతో పాటు వ్యవసాయ రంగం అభివృద్ధి చెందుతుందని, వలసలు తగ్గి గ్రామీణ ప్రాంతాల ఆర్థిక పరిస్థితులు మెరుగుపడతాయని ఆశాభావం వ్యక్తం చేశారు.

### దశాబ్దాల పోరాటానికి ప్రతిఫలం

జయమ్మ చెరువును రిజర్వాయర్‌గా అభివృద్ధి చేయాలన్న ఆలోచన ఒక్కరోజులో రూపుదిద్దుకోలేదని, దాని వెనుక దశాబ్దాల పోరాటం, ఎన్నో అవరోధాలు, అనేకమంది నాయకుల కృషి ఉన్నాయని కుంభం శివకుమార్ రెడ్డి పేర్కొన్నారు. గతంలో ఈ ప్రాంతానికి సాగునీరు అందించాలన్న లక్ష్యంతో ఎన్నో ప్రయత్నాలు జరిగాయని గుర్తుచేశారు. రాజకీయంగా ఎన్నో ఒడిదుడుకులు ఎదురైనా ప్రాంత అభివృద్ధి, రైతుల సంక్షేమమే లక్ష్యంగా ముందుకు సాగుతున్నామని తెలిపారు.

గతంలో అధికారంలో ఉన్న కొందరు జయమ్మ చెరువు అభివృద్ధి విషయంలో సరైన అవగాహన లేకుండా మాట్లాడారని, రాజకీయ విమర్శలకే పరిమితమయ్యారని పేర్కొన్నారు. ఆ సమయంలోనే అవకాశం లభిస్తే ఈ ప్రాంతానికి సాగునీరు తీసుకొచ్చి అభివృద్ధి ఎలా చేయవచ్చో చేసి చూపిస్తానని చెప్పానని, నేడు నిర్మాణ పనుల ప్రారంభంతో ఆ దిశగా అడుగులు పడుతున్నాయని అన్నారు.

తన బావ దివంగత చిట్టెం వెంకటేశ్వర్ రెడ్డి, మామ దివంగత చిట్టెం నర్సిరెడ్డి ఆశయాలను నెరవేర్చడమే తన లక్ష్యమని తెలిపారు. ముఖ్యంగా చిట్టెం నర్సిరెడ్డి ఈ ప్రాంత సాగునీటి అవసరాలను దృష్టిలో ఉంచుకొని ప్రాజెక్టు కోసం చేసిన కృషి చిరస్మరణీయమని పేర్కొన్నారు. జయమ్మ రిజర్వాయర్ నిర్మాణం ఆయన కలను సాకారం చేసే కీలక ఘట్టమని, ఈ ప్రాజెక్టును దివంగత చిట్టెం నర్సిరెడ్డి ఆశయాలకు అంకితం చేస్తున్నానని భావోద్వేగంగా ప్రకటించారు.

### ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డికి కృతజ్ఞతలు

మక్తల్-నారాయణపేట-కొడంగల్ ఎత్తిపోతల పథకం అమలుకు ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి అందిస్తున్న సహకారం కీలకమని కుంభం శివకుమార్ రెడ్డి తెలిపారు. ప్రాజెక్టుకు సంబంధించిన ప్రభుత్వ ఉత్తర్వులు, పనుల పురోగతికి అవసరమైన చర్యలు, గ్రీన్ ఛానల్ ద్వారా చెల్లింపులు, భూములు కోల్పోతున్న రైతులకు ఎకరాకు రూ.20 లక్షల పరిహారం అందించే అంశాలను ప్రస్తావించారు. ఈ ప్రాంత ప్రజల తరఫున ముఖ్యమంత్రికి కృతజ్ఞతలు తెలిపారు.

ప్రాజెక్టు నిర్మాణంలో ఎలాంటి అడ్డంకులు ఎదురైనా వాటిని అధిగమించి పనులు పూర్తి చేసే దిశగా కృషి చేస్తామని స్పష్టం చేశారు. ఈ ప్రాజెక్టు సాధనలో వివిధ రాజకీయ పార్టీల నాయకులు, ప్రజాప్రతినిధులు, రైతులు చేసిన కృషి అభినందనీయమని, అందరి సహకారంతోనే పనులు ప్రారంభమయ్యాయని పేర్కొన్నారు. సాగునీరు, తాగునీరు అందించడమే తమ ప్రధాన లక్ష్యమని తెలిపారు.

### రైతుల త్యాగాలకు వెలకట్టలేం.. ప్రతి ఒక్కరికీ న్యాయం

జయమ్మ రిజర్వాయర్ నిర్మాణం కోసం భూములు అందించిన రైతుల త్యాగాలను ఎప్పటికీ మరువబోమని కుంభం శివకుమార్ రెడ్డి స్పష్టం చేశారు. ప్రాజెక్టు నిర్మాణం వల్ల భూములు కోల్పోతున్న కుటుంబాలకు న్యాయం జరగాల్సిన బాధ్యత అందరిపైనా ఉందన్నారు. పరిహారం విషయంలో ఏ ఒక్క రైతుకూ అన్యాయం జరగకుండా సంబంధిత అధికారులతో సమన్వయం చేసుకుంటున్నామని తెలిపారు.

రైతుల భూముల్లో ఉన్న బావులు, బోర్లు, చెట్లు, షెడ్లు తదితర ఆస్తులను క్షేత్రస్థాయిలో పరిశీలించి, అర్హత కలిగిన ప్రతి ఆస్తినీ రికార్డుల్లో నమోదు చేయాలని అధికారులను కోరారు. భూములతో పాటు తమ జీవనాధారాలను కోల్పోతున్న కుటుంబాలు ఇబ్బందులు పడకుండా ప్రభుత్వం ప్రత్యేక శ్రద్ధ తీసుకోవాలని సూచించారు. రైతుల నమ్మకాన్ని నిలబెట్టుకుంటూ, పరిహారం అందించే ప్రక్రియలో పారదర్శకత ఉండేలా కృషి చేస్తామని హామీ ఇచ్చారు.

రైతులు తనపై, ఎమ్మెల్యే డాక్టర్ చిట్టెం పర్ణిక రెడ్డిపై ఉంచిన విశ్వాసాన్ని వమ్ము చేయబోమని అన్నారు. ఈ ప్రాంతంలో విద్య, వైద్య రంగాల అభివృద్ధికి కూడా పెద్ద ఎత్తున నిధులు తీసుకొచ్చి ప్రజలకు మెరుగైన సదుపాయాలు కల్పించే దిశగా ప్రయత్నాలు చేస్తున్నామని తెలిపారు. తన చివరి శ్వాస వరకు నారాయణపేట ప్రాంత ప్రజల అభివృద్ధి, సంక్షేమం కోసం కట్టుబడి పనిచేస్తానని స్పష్టం చేశారు.

### అడ్డంకులు అధిగమించి ప్రాజెక్టును పూర్తి చేస్తాం

ప్రజలకు సాగునీరు అందించాల్సిన ప్రాజెక్టులను అడ్డుకోవడానికి కొందరు ప్రయత్నిస్తున్నారని కుంభం శివకుమార్ రెడ్డి ఆరోపించారు. సామాజిక మాధ్యమాల్లో తప్పుడు ప్రచారంతో ప్రజల్లో అపోహలు సృష్టించే ప్రయత్నాలు జరుగుతున్నాయని పేర్కొన్నారు. ప్రజల ప్రయోజనాలను దృష్టిలో ఉంచుకొని ప్రతి ఒక్కరూ నిర్మాణ పనులకు సహకరించాలని కోరారు.

అప్పిరెడ్డిపల్లి రిజర్వాయర్ పనులను కూడా త్వరలో ముందుకు తీసుకెళ్తామని తెలిపారు. ఆ రిజర్వాయర్ నిర్మాణం వల్ల గ్రామానికి, రైతులకు అనవసర ఇబ్బందులు కలగకుండా, గ్రామానికి నష్టం వాటిల్లకుండా అవసరమైన జాగ్రత్తలు తీసుకోవాలని స్పష్టం చేశారు. అభివృద్ధి పనులపై అపోహలకు తావివ్వకుండా వాస్తవాలను ప్రజలకు వివరించాలని కోరారు.

### జయమ్మ రిజర్వాయర్ సాధన కోసం గతంలో జయమ్మ చెరువు నుండి అసెంబ్లీ వరకు సైకిల్ యాత్ర

**- గోపాల్, వెంకట్రామిరెడ్డి**

జయమ్మ చెరువును రిజర్వాయర్‌గా అభివృద్ధి చేయాలన్న డిమాండ్‌తో గతంలో హైదరాబాద్ అసెంబ్లీ వరకు సైకిల్ యాత్ర నిర్వహించినట్లు సీపీఎం నాయకులు గోపాల్, వెంకట్రామిరెడ్డి తెలిపారు. ఈ ప్రాంతానికి కృష్ణా జలాలు అందించి, సాగునీటి సమస్యను పరిష్కరించడం ద్వారానే వలసలను నివారించవచ్చని వారు పేర్కొన్నారు.

గతంలో జయమ్మ చెరువు రిజర్వాయర్ సాధన కోసం చేపట్టిన పోరాటంలో భాగంగా అప్పటి ముఖ్యమంత్రి వైఎస్ రాజశేఖర్ రెడ్డిని కలిసి సమస్యను వివరించామని, ఆ ప్రయత్నాల నేపథ్యంలోనే 69వ జీవోకు సంబంధించిన పరిణామాలు చోటుచేసుకున్నాయని వెంకట్రామిరెడ్డి గుర్తుచేశారు. ప్రాజెక్టు కోసం భూములు కోల్పోతున్న రైతుల త్యాగాలను కొనియాడుతూ,వారికి ఎంత పరిహారం ఇచ్చినా



వారి త్యాగాలకు వెలకట్టలేమని గోపాల్ అన్నారు.

### మీడియా మిత్రులకు క్షమాపణలు తెలిపిన కుంభం

జయమ్మ రిజర్వాయర్ నిర్మాణ పనులకు భూమిపూజ అనంతరం నారాయణపేట జిల్లా కేంద్రంలోని సీవీఆర్ భవన్‌లో కుంభం శివకుమార్ రెడ్డి విలేకరుల సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా గతంలో పేరపల్లి వద్ద జరిగిన కార్యక్రమంలో మీడియా ప్రతినిధుల పట్ల అసహనం వ్యక్తం చేసిన ఘటనపై ఆయన విచారం వ్యక్తం చేసి, మీడియా మిత్రులకు క్షమాపణలు తెలిపారు.

ఎన్నో సంవత్సరాల కల నెరవేరుతున్న కీలక సమయంలో కొందరు రాజకీయ నాయకులు రైతులను రెచ్చగొట్టి ప్రాజెక్టును అడ్డుకునే ప్రయత్నాలు చేస్తున్నారనే ఆవేదనతోనే ఆ సందర్భంలో స్పందించానని వివరించారు. మీడియా ప్రతినిధులపై తనకు ఎలాంటి వ్యతిరేక భావన లేదని స్పష్టం చేశారు. ప్రజా సమస్యలను వెలుగులోకి తీసుకొస్తూ, అభివృద్ధి కార్యక్రమాలను ప్రజలకు చేరవేయడంలో మీడియా పాత్ర కీలకమని పేర్కొన్నారు.

తాను 1994లో ప్రత్యక్ష రాజకీయాల్లోకి వచ్చానని, 2005లో దివంగత చిట్టెం నర్సిరెడ్డి మరణానంతరం ఆయన ఆశయాలను నెరవేర్చేందుకు మరింత పట్టుదలతో పనిచేయాలని నిర్ణయించుకున్నానని తెలిపారు. జయమ్మ రిజర్వాయర్ నిర్మాణం ఆ ఆశయ సాధనలో ముఖ్యమైన ముందడుగు అని పేర్కొన్నారు. ఈ ప్రాజెక్టు సాధనకు సహకరించిన అన్ని రాజకీయ పార్టీల నాయకులు, ప్రజాప్రతినిధులు, రైతులకు మరోసారి కృతజ్ఞతలు తెలిపారు.

### ప్రజల సహకారంతోనే ప్రాజెక్టు నిర్మాణం సాధ్యం

జయమ్మ రిజర్వాయర్ నిర్మాణ పనులు నిర్ణీత సమయంలో పూర్తయి నారాయణపేట ప్రాంతం సాగునీటితో కళకళలాడాలని కుంభం శివకుమార్ రెడ్డి ఆకాంక్షించారు. ప్రాజెక్టు కోసం భూములు ఇచ్చిన రైతులు, పేరపల్లి గ్రామ సర్పంచ్ ఆంజనేయులు, నీటిపారుదల, రెవెన్యూ శాఖల అధికారులు, ప్రజాప్రతినిధులు, మాజీ ప్రజాప్రతినిధులు, కాంగ్రెస్ నాయకులు, రైతులు, కార్యక్రమానికి సహకరించిన ప్రతి ఒక్కరికీ ధన్యవాదాలు తెలిపారు. జయమ్మ రిజర్వాయర్ నిర్మాణం పూర్తయితే వ్యవసాయానికి భరోసా లభించడంతో పాటు ప్రాంతీయ అభివృద్ధికి కొత్త మార్గాలు ఏర్పడతాయని, రైతుల జీవితాల్లో స్థిరత్వం వస్తుందని ఆశాభావం వ్యక్తం చేశారు. ప్రజల ఆకాంక్షలను నెరవేర్చడం, రైతులకు న్యాయం చేయడం, నారాయణపేట ప్రాంతాన్ని అభివృద్ధి పథంలో ముందుకు తీసుకెళ్లడం కోసం నిరంతరం కృషి చేస్తానని కుంభం శివకుమార్ రెడ్డి పునరుద్ఘాటించారు.

# మహిళల ఆర్థిక స్వావలంబన, సాధికారతే లక్ష్యం

**రూ.25 లక్షల ముడా నిధులతో నిర్మించిన మెప్మా అదనపు భవనం ప్రారంభం**

**ప్రభుత్వ విప్ శ్రీ యెన్నం శ్రీనివాస్ రెడ్డి**

మహబూబ్ నగర్,అక్షిత న్యూస్:

మహిళలు ఆర్థికంగా స్వావలంబన సాధించి, స్వయం ఉపాధి ద్వారా తమ కుటుంబాల అభివృద్ధికి తోడ్పడేలా నైపుణ్య శిక్షణ కార్యక్రమాలను విస్తృతం చేస్తామని ప్రభుత్వ విప్, మహబూబ్‌నగర్ ఎమ్మెల్యే యెన్నం శ్రీనివాస్ రెడ్డి తెలిపారు. మహబూబ్‌నగర్ పట్టణంలోని మెప్మా కార్యాలయ ప్రాంగణంలో ముడా నిధులు రూ.25 లక్షలతో నిర్మించిన



మెప్మా అదనపు భవనాన్ని ఆయన ముఖ్య అతిథిగా హాజరై ప్రారంభించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ, నేటి పోటీ ప్రపంచంలో యువత, మహిళలు తమకు ఆసక్తి ఉన్న రంగాల్లో నైపుణ్యాలను పెంపొందించుకుంటే మెరుగైన ఉపాధి అవకాశాలను అందిపుచ్చుకోవచ్చని అన్నారు. మహిళల ఆర్థిక స్వావలంబన, సాధికారతే లక్ష్యంగా 'మహబూబ్‌నగర్ ఫస్ట్' ఆధ్వర్యంలో వివిధ స్వయం ఉపాధి రంగాల్లో ఉచిత సాంకేతిక, వృత్తి నైపుణ్య శిక్షణ తరగతులు నిర్వహించనున్నట్లు తెలిపారు. మహిళలు ఆర్థిక ఇబ్బందులను అధిగమించి, సొంతంగా ఉపాధి అవకాశాలను సృష్టించుకోవడంతోపాటు తమ కుటుంబాలకు ఆర్థికంగా అండగా నిలవాలన్నారు. మహిళలకు ఉపాధి అవకాశాలను




మరింత పెంచేందుకు ప్రత్యేక నైపుణ్య శిక్షణ కార్యక్రమాలను ఏర్పాటు చేస్తున్నట్లు పేర్కొన్నారు.

మహిళలు ఈ అవకాశాలను సద్వినియోగం చేసుకుని శిక్షణ ద్వారా పొందిన నైపుణ్యాలను ఉపాధి మార్గాలుగా మలుచుకోవాలని పిలుపునిచ్చారు. మహిళల అభ్యున్నతి, యువతకు ఉపాధి కల్పన, ప్రజల జీవన ప్రమాణాల మెరుగుదలకు అవసరమైన కార్యక్రమాలకు ప్రాధాన్యమిస్తామని స్పష్టం చేశారు. దసరా పండుగను పురస్కరించుకుని



మహిళా సంఘాల సభ్యులకు తన సొంత ఖర్చులతో చీరలను అందజేశారు. మహిళల సంక్షేమం, ఆర్థిక అభివృద్ధికి తన వంతు సహకారం అందిస్తానని ఈ సందర్భంగా పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో నగర మేయర్ శ్రీమతి గుమ్మాల మమత శ్రీనివాస్, డిప్యూటీ మేయర్ మారేపల్లి సురేందర్ రెడ్డి, ముడా చైర్మన్ లక్ష్మణ్ యాదవ్, కాంగ్రెస్ పార్టీ సోషల్ మీడియా కన్వీనర్ సీజే బెనహర్, వివిధ డివిజన్ల కార్పొరేటర్లు, స్థానిక ప్రజాప్రతినిధులు, మున్సిపల్ అధికారులు, మెప్మా ప్రాజెక్టు అధికారులు, మహిళా సమాఖ్య ప్రతినిధులు, కాంగ్రెస్ పార్టీ నాయకులు, మహిళలు తదితరులు పాల్గొన్నారు.



## రైతులపై అమ్మవారి ఆశీస్సులు ఉండాలి

**పుష్కలంగా పాడిపంటలు పండాలి**

**బిఆర్ఎస్ సీనియర్ నేత వై. రవీందర్ యాదవ్**

**షాద్‌నగర్ దుర్గామాత అమ్మవారి వద్ద ప్రత్యేక పూజలు చేసిన వై.రవీందర్ యాదవ్**

షాద్ నగర్, అక్షిత ప్రతినిధి: తెలంగాణ సాంస్కృతి సంప్రదాయాలకు దసరా పర్వదినం, బతుకమ్మ ఉత్సవాలు ప్రతిక అని, దుర్గామాత అమ్మవారి ఆశీస్సులతో పాడిపంటలు పుష్కలంగా పండి, రైతులు సుభిక్షంగా ఉండాలని బీఆర్ఎస్ సీనియర్ నేత వై. రవీందర్ యాదవ్ అమ్మవారిని కోరుకున్నారు. షాద్ నగర్ మున్సిపాలిటీ ఆరెకటిక సంఘం ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన దుర్గామాత మండపం వద్ద అమ్మవారికే ప్రత్యేక పూజలు చేసిన అనంతరం అన్నదాన కార్యక్రమాన్ని ప్రారంభించి మాట్లాడారు. ఏలినో పరిస్థితుల వల్ల రైతులు ఆందోళన చెందుతున్నారని, యాసంగి పంటకైన వాతావరణ అనుకూలించే విధంగా అమ్మవారు కటాక్షించాలని ఆకాంక్షించారు. దసరా నవరాత్రి ఉత్సవాల్లో భాగంగా అన్ని వర్గాల ప్రజలు అమ్మవారి సేవలు పాల్గొనడం మన హిందూ ధర్మానికి నిదర్శనమని, ఆధ్యాత్మిక కార్యక్రమాలలో యువత పాల్గొనడం సంతోషకరమని అభిప్రాయపడ్డారు. ఈ కార్యక్రమంలో మాజీ జడ్పీ వైస్ చైర్మన్ ఈట గణేష్, సర్పంచ్ జెట్ట కుమార్, కౌన్సిలర్లు శారద శేఖర్, వసంత శ్రీనివాస్, మహమ్మద్ ఎజాజ్ (అడ్డు), పిన్నమోని గోపాల్, నాయకులు రవి యాదవ్, బల్లు బాలాజీ, నర్సింగ్, కొండ మల్లేష్, రాఘవేందర్ గౌడ్, మంగ శ్రీశైలం, పవన్ సింగ్, పిట్టల మల్లేష్, రహమత్ అలీ, వినోద్, సాదిఖ్, వెంకటేష్ గుప్తా, విజయ్, శ్రీకాంత్, రాజశేఖర్, శివ, ప్రవీణ్, సతీష్, ఆరె కటిక సంఘం ప్రతినిధులు, స్థానిక నాయకులు, భక్తులు తదితరులు పాల్గొన్నారు.



# కస్టమర్ల మన్ననలు పొందాలి

- ముని్సపల్ చైర్ పర్సన్ మొరిశెట్టి నివేదిత లక్షాది

**సూర్యాపేట, అక్షిత బ్యూరో:** వ్యాపారంలో నాణ్యత ప్రమాణాలను పాటిస్తూ వినియోగదారుల మన్ననలు పొందాలని మున్సిపల్ చైర్ పర్సన్ మొరిశెట్టి నివేదిత లక్షాది అన్నారు. గురువారం జిల్లా కేంద్రంలోని ఎంజీ రోడ్ లో జి ఎన్ జి( గర్ల్స్ ఎన్ గైస్ ) రెడీమేడ్ ఫ్యాషన్ షో రూమ్ ని ఆమె ప్రారంభించి మాట్లాడారు. సూర్యాపేట పట్టణం వ్యాపార కూడలిగా నిలిచి దినదినాభివృద్ధి చెందుతుందని, పెద్ద నగరాలకు వెళ్లకుండా సూర్యాపేటలోనే సరసమైన ధరల్లో ప్రతి ఒక్క వస్తువు లభించడం శుభ పరిణామం అన్నారు.షాపు నిర్వాహకులు బొజ్జ జ్యోతి కిరణ్ అధ్యక్షతన జరిగిన ఈ కార్యక్రమంలో మున్సిపల్ వైస్ చైర్మన్ షఫీఉల్లా,కాంగ్రెస్ పార్టీ పట్టణ అధ్యక్షుడు వెలుగు వెంకన్న, కౌన్సిలర్ గుణగంటి హేమా సతీష్, కాంగ్రెస్ పార్టీ జిల్లా నాయకులు నూకల సుదర్శన్ రెడ్డి, చింతలపాటి చిన్న శ్రీరాములు,వెంపటి గురూజీ,డా.సునీల్ కుమార్,బొజ్జ ఎడ్వర్డ్, ఊటుకూరి రవీందర్, సంధ్య, సునీత, శ్రావణి, రాజు, ధనమ్మ, జ్యోతి, సుచిత్ర పాల్గొన్నారు.

# పేదింటి బిడ్డల పెళ్లిలకు ఆసరా

- కళ్యాణలక్ష్మి, షాదీ ముబారక్ 150మందికి రూ.1.50 కోట్ల చెక్కులు
- ఎమ్మెల్యే బిఎల్ఆర్

**మిర్యాలగూడ, అక్షిత ప్రతినిధి:** మిర్యాలగూడ పట్టణం ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో మిర్యాలగూడ శాసనసభ్యులు బత్తుల లక్ష్మారెడ్డి బిఎల్ఆర్ ఆధ్వర్యంలో గురువారం కళ్యాణలక్ష్మి, షాదీ ముబారక్ పథకాల లబ్ధిదారులకు చెక్కుల





పంపిణీ కార్యక్రమం నిర్వహించారు. ఇందులో భాగంగా మిర్యాలగూడ పట్టణానికి చెందిన 150 మంది లబ్ధిదారులకు మొత్తం రూ.1,50,17,400 విలువైన చెక్కులను పంపిణీ చేశారు.

ఆర్థికంగా వెనుకబడిన కుటుంబాలకు అండగా నిలుస్తూ, ఆడబిడ్డల వివాహాల సమయంలో ఆర్థిక భరోసా కల్పించేందుకు కళ్యాణలక్ష్మి, షాదీ ముబారక్ పథకాలు ఎంతగానో ఉపయోగపడుతున్నాయన్నారు. అర్హులైన లబ్ధిదారులకు ప్రభుత్వ సంక్షేమ పథకాల ప్రయోజనాలు అందేలా కృషి చేస్తామన్నారు. కార్యక్రమంలో మున్సిపల్ చైర్మన్ చిలుకూరి సుధా బాలకృష్ణ, వైస్ చైర్మన్ గుడిపాటి శిరీష నవీన్, కౌన్సిలర్లు, ఇంచార్జులు, సంబంధిత అధికారులు పాల్గొన్నారు.

# నిబంధనలకు అనుగుణంగా జిల్లాలో భూముల రీ సర్వే ప్రక్రియ

**జిల్లా అదనపు కలెక్టర్ రెవెన్యూ వెంకటాచారి**

**వికారాబాద్,అక్షిత బ్యూరో:** కలెక్టరేట్ కార్యాలయ సమావేశము హాలు నందు తహసిల్దార్లు, డిప్యూటి తహసిల్దార్లు, రెవెన్యూ ఇన్స్పెక్టర్ లు గ్రామా పంచాయతి అధికారులు,సర్వేయర్లుకు భూముల రి సర్వే పై శిక్షణ కార్యక్రమం నిర్వహించారు.

ఈ కార్యక్రమం లో పాల్గొన్న అదనపు కలెక్టర్ మాట్లాడుతూ భూముల రీ సర్వే కు సంబంధించి శిక్షణా కార్యక్రమంలో నేర్చుకున్న అంశాలను క్షేత్ర స్థాయిలో సమర్థవంతంగా అమలు చేయాలనీ ,భూ సర్వే ప్రక్రియను నిర్దేశిత మార్గ దర్శకాల ప్రకారం చేపట్టాలని సూచించారు. భూముల రీ సర్వే నిర్వహణలో




అనుసరించాల్సిన విధానాలు,తీసుకోవలసిన జాగ్రతలు, సంబంధిత రాకర్డుల నిర్వహణ, క్షేత్ర స్థాయిలో ఎదురయ్యే సమస్యలపై పలు సూచనలు చేశారు.

సర్వే నిర్వహించే సమయంలో భూముల సరిహద్దులు విస్తీర్ణం, అందుబాటులో ఉన్న రెవెన్యూ రికార్డులు, సంబంధిత వివరాలను క్షుణంగా పరిశీలించాలని సూచించారు.

రీ సర్వే ప్రక్రియలో ఎలాంటి పొరపాట్ల కు తావు లేకుండా ప్రతి అంశాన్ని నిశితంగా పరిశీలిస్తూ బాద్యాత యుతంగా విధులు నిర్వహించాలని ఆదేశించారు.

కార్యక్రమంలో సాంకేతిక అంశాలు, విధి విధానాలపై పూర్తి అవగాహనా కలిగి ఉండాలని సూచించారుఈ శిక్షణ కార్యక్రమం లో సర్వే ల్యాండ్ ఎ డి మధుసూదన్, సంబంద్ధిత అధికారులు పాల్గొన్నారు.

# దళిత ఉద్యోగికి న్యాయం చేయాలని విజ్ఞప్తి....!

**జక్రాన్‌పల్లి పంచాయతీ కార్యదర్శి డిప్యూటేషన్‌పై వివాదం....!**

**డిప్యూటేషన్‌ను రద్దు చేసి ఇక్కడే కొనసాగించాలి....!**

**గ్రామ పంచాయతీ పాలకవర్గ సభ్యుల వినతి....!**

**ఆర్మూర్, అక్షిత బ్యూరో:** ఆర్మూర్ డివిజన్ పరిధిలోని జక్రాన్‌పల్లి మండల కేంద్రంలో పంచాయతీ కార్యదర్శి డిప్యూటేషన్ వ్యవహారం చర్చనీయాంశంగా మారింది. ఇటీవల సాధారణ బదిలీపై జక్రాన్‌పల్లికి వచ్చిన పంచాయతీ కార్యదర్శి సౌద రంజిత్ కుమార్‌ను మరో ప్రాంతానికి డిప్యూటేషన్‌పై పంపించే ప్రయత్నాలు జరుగుతున్నాయనే ఆరోపణలు వినిపిస్తున్నాయి. పంచాయతీ కార్యదర్శి పార్వతి రాజేశ్వర్ ఈ విషయంలో ప్రయత్నాలు చేస్తున్నారని సంబంధిత వర్గాలు పేర్కొంటున్నాయి.

ప్రస్తుతం రాష్ట్రంలో బదిలీలపై నిషేధం ఉన్న సమయంలో, సాధారణ బదిలీపై వచ్చిన ఉద్యోగిని తిరిగి మరో ప్రాంతానికి డిప్యూటేషన్‌పై పంపించే ప్రయత్నాలపై పలువురు అభ్యంతరం వ్యక్తం చేస్తున్నట్లు సమాచారం. ఈ నేపథ్యంలో సౌద రంజిత్ కుమార్‌ను జక్రాన్‌పల్లిలోనే కొనసాగించాలని, డిప్యూటేషన్ ప్రతిపాదనను రద్దు చేయాలని కోరుతూ గ్రామ పంచాయతీ పాలకవర్గ సభ్యులు జిల్లా ఉన్నతాధికారులకు వినతిపత్రం అందజేశారు.

ఈ సందర్భంగా పంచాయతీ కార్యదర్శి సౌద రంజిత్ కుమార్ తన ఆవేదనను వ్యక్తం చేసినట్లు తెలిపారు,తాను జక్రాన్‌పల్లి మండల కేంద్రానికి వచ్చి కేవలం నాలుగు నెలలే అవుతోందని



తన డిప్యూటేషన్‌ని రద్దు చేయాలని ఎంపీడీవో కి వినతి పత్రం అందజేస్తున్న రంజిత్ కుమార్




పేర్కొన్నారు. ఇంత తక్కువ సమయంలోనే తనను మరో ప్రాంతానికి డిప్యూటేషన్‌పై పంపించే ప్రయత్నాలు చేయడం వల్ల మానసిక ఇబ్బందులకు గురవుతున్నానని ఆవేదన వ్యక్తం చేశారు.

తాను ప్రస్తుతం పనిచేస్తున్న స్థానంలోకి మరో కార్యదర్శిని డిప్యూటేషన్‌పై తీసుకురావడం,తన పనితీరును పరిగణనలోకి తీసుకొని, డిప్యూటేషన్‌ను రద్దు చేసి జక్రాన్‌పల్లిలోనే కొనసాగించేలా అధికారులు చర్యలు తీసుకోవాలని విజ్ఞప్తి చేసినట్లు తెలిపారు.

**దళిత ఉద్యోగికి న్యాయం చేయాలని విజ్ఞప్తి....!**

తాను దళిత కుటుంబానికి చెందిన వ్యక్తినని పేర్కొంటూ, తనకు న్యాయం జరిగేలా ఉన్నతాధికారులు స్పందించాలని సౌద రంజిత్ కుమార్ కోరినట్లు సమాచారం. ఉద్యోగుల పనితీరు, నిబంధనలు, పరిపాలనా అవసరాలను పరిగణనలోకి తీసుకొని నిర్ణయం తీసుకోవాలని గ్రామ పంచాయతీ పాలకవర్గ సభ్యులు కోరుతున్నారు.

ఈ వ్యవహారంపై జిల్లా ఉన్నతాధికారులు ఏ విధంగా స్పందిస్తారు? డిప్యూటేషన్‌ను రద్దు చేసి సౌద రంజిత్ కుమార్‌ను జక్రాన్‌పల్లిలోనే కొనసాగిస్తారా? అన్నది వేచి చూడాల్సి ఉంది.

# తప్పు సర్కార్‌ది.. శిక్ష ఉద్యోగులకా?

- రాష్ట్ర ప్రభుత్వం బొగ్గు సరఫరా చేయదు
- విద్యుత్తుత్పత్తికి సహకరించదు
- అధికారులు, ఉద్యోగులపై బాధ్యులు చేయడం తగదు
- వైటిపిఎస్ వద్దన్నా కాంగ్రెస్ ను నేడు ఆదుకుంటుంది
- కార్మికుల హక్కులు, రైతుల ప్రయోజనాలు, రాష్ట్ర విద్యుత్ భద్రతను కాపాడాలి
- మాజీ ఎమ్మెల్యే భాస్కర్ రావు

**మిర్యాలగూడ, అక్షిత ప్రతినిధి :** రాష్ట్ర ప్రభుత్వం బొగ్గు తగ్గించడం, విద్యుత్పత్తి పెంచే ప్రయత్నాలు చేయకపోవడం వల్ల రాష్ట్రంలో అభివృద్ధి కుంటుపడుతున్నదని మాజీ ఎమ్మెల్యే నల్లమోతు భాస్కర్ రావు ఆరోపించారు. గురువారం బిఆర్ఎస్ కార్యాలయంలో జరిగిన విలేఖరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ వైటిపిఎస్ కు బొగ్గు సరఫరా చేయని కారణంగా ఉత్పత్తి తగ్గితే అంతా సిఎం, ఇందన శాఖ మంత్రి చేసిన తప్పిదానికి రాజీనామా చేయాలని కోరారు. వారు తప్పు చేసి ఒక గిరిజన అధికారి అయిన చీఫ్ ఇంజనీర్ సురేష్ నాయక్ ను సస్పెండ్ చేయడం దారుణమన్నారు. గిరిజన జాతి తగువిధంగా బుద్ధి చేబుతుందన్నారు.




రాష్ట్ర ఆర్థిక వ్యవస్థకు, విద్యుత్ రంగానికి కీలకమైన సింగరేణి సంస్థకు సంబంధించిన ఆర్థిక వివరాలను ప్రభుత్వం ప్రజలకు పారదర్శకంగా వెల్లడించాలన్నారు.

సింగరేణి బొగ్గు ఉత్పత్తి తగ్గడానికి గల కారణాలను ప్రభుత్వం వెల్లడించాలని, బొగ్గు గనుల అభివృద్ధికి చేపడుతున్న చర్యలు, భవిష్యత్ ఉత్పత్తి లక్ష్యాలపై స్పష్టమైన ప్రణాళిక ప్రకటించాలని కోరారు. రాష్ట్ర విద్యుత్ అవసరాలకు సింగరేణి బొగ్గు ఉత్పత్తి ఎంత మేరకు ఉపయోగపడుతోంది,

ఉత్పత్తి తగ్గుదల వల్ల విద్యుత్ సరఫరాపై ఎలాంటి ప్రభావం పడుతోం దనేది గణాంకాలతో ప్రజలకు తెలియజేయాలని డిమాండ్ చేశారు. నిరంతర విద్యుత్ సరఫరా, పరిశ్రమల అభివృద్ధి, వ్యవసాయ రంగానికి విద్యుత్ లభ్యత వంటి అంశాల్లో ప్రభుత్వం బాధ్యతాయుతంగా వ్యవహరించాలన్నారు. విద్యుత్ ఉత్పత్తి, సరఫరా విషయంలో ముందస్తు ప్రణాళిక లేకపోతే ప్రజలు, రైతులు, పరిశ్రమలు ఇబ్బందులు ఎదుర్కొనే ప్రమాదం ఉందన్నారు.

రైతులకు సాగునీరు, పంటలకు అవసర విద్యుత్ సరఫరాలో ఎలాంటి అంతరాయం కలగకుండా ప్రభుత్వం చర్యలు తీసుకోవాలన్నారు. సాగునీరు, విద్యుత్ అందక పంటలు ఎండి పోతున్నాయని, నష్టపోయే పరిస్థితులు ఏర్పడకుండా చూడాలని, వ్యవసాయ రంగానికి ఇచ్చిన హామీలను ఆచరణలో అమలు చేయాలన్నారు. రైతుల సమస్యలను పట్టించుకోకుండా ఉన్నారని ఆరోపించారు.

సింగరేణి కార్మికుల ఉద్యోగులు, కార్మికులకు జీతాలిచ్చే పరిస్థితి లేదన్నారు. ఉద్యోగ భద్రత, వైద్య సదుపాయాలు, గృహ వసతి, లాభాల వాటా వంటి సంక్షేమ ప్రయోజనాలను పరిరక్షించాలని కోరారు. సంస్థలో పనిచేస్తున్న కార్మికుల కష్టానికి తగిన గుర్తింపు, న్యాయమైన లాభాల వాటా అందేలా చర్యలు తీసుకోవాలన్నారు.

సింగరేణి సంస్థను ఆర్థికంగా బలోపేతం, బొగ్గు ఉత్పత్తిని పెంచేందుకు అవసర చర్యలు చేపట్టాలని, కార్మికుల ప్రయోజనాలకు నష్టం కలిగించే నిర్ణయాలు తీసుకోరాదని స్పష్టం చేశారు. సింగరేణి లాభాల తగ్గుదల, బొగ్గు ఉత్పత్తి, విద్యుత్ సరఫరా, రైతుల సమస్యలు, కార్మికుల సంక్షేమంపై కాంగ్రెస్ ప్రభుత్వం ప్రజలకు సమాధానం చెప్పాలని ఆయన డిమాండ్ చేశారు. ఆర్థిక వివరాలను పారదర్శకంగా వెల్లడించి, వచ్చిన ఆరోపణలపై విచారణ జరిపి, రైతులు, కార్మికులు, సామాన్య ప్రజల ప్రయోజనాలను కాపాడాలని కోరారు. సమావేశంలో మాజీ ఎమ్మెల్యే తిప్పన విజయ సింహ రెడ్డి, చింతరెడ్డి శ్రీనివాస రెడ్డి,ఎం.డి. యూసుఫ్, జొన్నలగడ్డ రంగా రెడ్డి,ఎండి. ఇలియాస్ ఖాన్, ధనావత్ బాలాజీనాయక్, నామిరెడ్డి కరుణాకర్రెడ్డి, ఎండి.మగ్దూంపాషా, అంగోతు హాతిరాంనాయక్, ఎండి.మాజీద్, కుర్రా శ్రీను నాయక్, దీపికవిజయ్, గుడిసె దుర్గాప్రసాద్, తిరుమలగిరి వజ్రం, పునాటి లక్ష్మీనారాయణ, పిసికె.ప్రసాద్, వడ్డేపల్లి శ్రీనివాస్, చిర్ర మల్లయ్యయాదవ్, కట్టా మల్లేష్ గౌడ్, నేనావత్ కొట్య నాయక్, కనిగిరి శ్రీను, అలకాని రమణ, రమావత్ వినోద్ నాయక్, కాతోజు వినోద్ కుమార్, చంద్రశేఖర్, షేక్ మస్తాన్ , షేక్ ఫయాజ్, మధుసూదన్ ఉన్నారు.

# దుర్గా మాత ఆశీస్సులతో ప్రజలు సుభిక్షంగా ఉండాలి

**ఆధ్యాత్మిక కార్యక్రమాలకు సహాయ సహకారాలు అన్ని వేళలా ఉంటాయి**

**అన్నదానాలు పుణ్య కార్యాలు**

**బతుకమ్మ పండుగ తెలంగాణ ప్రజల ఆత్మ గౌరవానికి ప్రతీక.**

**కోదాడ నయా నగర్ రెండోవీధిలో దుర్గా మాత విగ్రహం వద్ద అన్నదాతగా మహా అన్నదానం ప్రారంభించిన బీజేపీ రాష్ట్ర కార్య వర్గ సభ్యు రాలు బండారు కవితా అమరేందర్ రెడ్డి**

**కోదాడ, అక్షిత ప్రతినిధి:** దుర్గా మాత ఆశీస్సులతో ప్రజలందరూ సుఖసంతోషాలతో, ఆయురారోగ్యాలతో, సుభిక్షంగా ఉండాలని బీజేపీ రాష్ట్ర కార్యవర్గ సభ్యురాలు బండారు కవిత అమరేందర్ రెడ్డి ఆకాంక్షించారు. ఆధ్యాత్మిక కార్యక్రమాలకు తన వంతు సహాయ సహకారాలు అన్ని వేళలా అందిస్తానని, భక్తి భావంతో నిర్వహించే పూజా కార్యక్రమాలు, అన్నదానాలు సమాజంలో ఐక్యతను, సేవా భావాన్ని పెంపొందిస్తాయని అన్నారు. అన్నదానం మహోన్నతమైన పుణ్యకార్యమని, ఆకలితో ఉన్నవారికి అన్నం పెట్టడం కంటే గొప్ప సేవ మరొకటి లేదని పేర్కొన్నారు.

గురువారం కోదాడ పట్టణంలోని నయానగర్ రెండో వీధి, మదర్ థెరిస్సా బజార్‌లో ప్రతిష్ఠించిన దుర్గా మాత విగ్రహం వద్ద స్థానిక కౌన్సిలర్ కందుల కోటేశ్వరరావు, విద్యా వేత్త బాణాల వసంత వెంకట్ రెడ్డి,ఉత్సవ కమిటీ సభ్యులతో కలిసి ఆమె అన్నదాన కార్యక్రమాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా భక్తులకు అన్నప్రసాదాన్ని పంపిణీ చేశారు. పండుగలు, ఆధ్యాత్మిక ఉత్సవాలు ప్రజల మధ్య సోదరభావాన్ని పెంపొందించడంతో పాటు మన సంస్కృతి, సంప్రదాయాలను భావితరాలకు అందించడంలో కీలక పాత్ర పోషిస్తాయని తెలిపారు. భక్తిశ్రద్ధలతో దుర్గా మాతను ఆరాధిస్తూ ప్రజలంతా సుఖశాంతులతో జీవించాలని ఆకాంక్షించారు.

తెలంగాణ సంస్కృతి, సంప్రదాయాలకు బతుకమ్మ పండుగ ప్రత్యేక గుర్తింపు అని ఆమె అన్నారు. ప్రకృతిని పూల రూపంలో ఆరాధిస్తూ మహిళలు అత్యంత వైభవంగా జరుపుకునే బతుకమ్మ పండుగ తెలంగాణ ప్రజల ఆత్మగౌరవానికి ప్రతీకగా నిలుస్తుందని పేర్కొన్నారు. వివిధ రకాల పూలతో బతుకమ్మలను పేర్చి, ఆటపాటలతో సంబరాలు నిర్వహించడం మన ప్రాంతీయ సంస్కృతిలోని ప్రత్యేకతను చాటుతుందని వివరించారు. మహిళల ఐక్యతకు,





కుటుంబ బంధాలకు, సామాజిక సమైక్యతకు బతుకమ్మ వేడుకలు ప్రతీకలుగా నిలుస్తాయని అన్నారు. ప్రకృతిని గౌరవించడం, పర్యావరణ పరిరక్షణ ప్రాధాన్యతను గుర్తుచేయడం ఈ పండుగలోని గొప్ప సందేశమని పేర్కొన్నారు.

ప్రజలంతా పండుగలను భక్తిశ్రద్ధలతో జరుపుకుంటూ, ఒకరికొకరు సహకరించుకుంటూ ముందుకు సాగాలని ఆమె పిలుపునిచ్చారు. ఆధ్యాత్మిక కార్యక్రమాల నిర్వహణలో యువత, స్థానిక ప్రజలు చురుకుగా పాల్గొనడం అభినందనీయమని అన్నారు. సమాజంలో సేవా దృక్పథాన్ని పెంపొందించేందుకు అన్నదానాలు, సేవా కార్యక్రమాలు దోహదపడతాయని పేర్కొన్నారు. దుర్గా మాత కృపతో కోదాడ పట్టణ ప్రజలతో పాటు తెలంగాణ రాష్ట్ర ప్రజలందరూ సుఖసంతోషాలతో, సిరిసంపదలతో వర్ధిల్లాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో విద్యా వేత్త బాణాల వసంత వెంకట్ రెడ్డి,స్థానిక కౌన్సిలర్ కందుల కోటేశ్వరరావు, మాజీ కౌన్సిలర్ చందర్ రావు,శ్రీ దేవి శరన్నవరాత్రి ఉత్సవ కమిటీ కమిటీ సభ్యులు పగిడిమర్రి మదన్ మోహన్, కక్కిరేణి రామారావు, రామినేని శ్రీనివాస్ రావు, ఈదుల కృష్ణయ్య, బొలిశెట్టి కృష్ణయ్య, షేక్ మదీనా మీరా,మద్దిరెడ్డి శ్రీనివాస్ రెడ్డి, కోళ్లూరి వేణు, బాలకృష్ణ, కక్కిరేణి నరేష్, మర్రు రవీందర్ సార్, కక్కిరేణి లచ్చయ్య, నర్సింహా రావు, కట్టమూరి సత్యనారాయణ, కవిత అమరేందర్ రెడ్డి కుటుంబ సభ్యులు నారాయణ రెడ్డి మొదలగు వారు ఉత్సవ , యూత్ సభ్యులు,భక్తులు, స్థానిక ప్రజలు పాల్గొన్నారు. కాగా మూడు వేల మందికి అన్న దానం చేశారు.



# భూగర్భ జలాల పునరుద్ధరణ నిర్మాణాలు పనులను వేగవంతం చేయాలి

**- జిల్లా కలెక్టర్ ఖుష్బూ గుప్తా**

**మహబూబ్‌నగర్,అక్షిత న్యూస్:** జిల్లాలో వి.బి.జి. రామ్ జీ పథకం కింద చేపడుతున్న వ్యక్తిగత ఇంకుడు గుంతలు, కమ్యూనిటీ ఇంకుడు గుంతలు, వ్యవసాయ కుంటలు, భూగర్భ జలాల పునరుద్ధరణ నిర్మాణాలు తదితర పనులను వేగవంతం చేసి, నిర్దేశించిన లక్ష్యాలను సాధించాలని జిల్లా కలెక్టర్ ఖుష్బూ గుప్తా అధికారులను ఆదేశించారు. అలాగే, గ్రామాల్లో తాగునీటి సమస్యలు తలెత్తకుండా ముందస్తు ప్రణాళికలు సిద్ధం చేసుకోవాలని సూచించారు. బుధవారం కలెక్టర్ కార్యాలయం వీడియో కాన్ఫరెన్స్ హాల్ నుంచి జిల్లాలోని అన్ని మండలాల ఎం.పి.డి ఓ లు, ఏ.పి.ఓ లు, ఇతర సంబంధిత అధికారులతో కలెక్టర్ వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించారు. ఈ సందర్భంగా వి.బి.జి. రామ్ జీ పథకం పనుల పురోగతి, గ్రామాల్లో తాగునీటి వనరుల లభ్యత, ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణాల పురోగతిపై మండలాల వారీగా సమీక్షించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ, వి.బి.జి. రామ్ జీ పథకం కింద వ్యక్తిగత, సామూహిక ఇంకుడు గుంతల



నిర్మాణాలకు సంబంధించి మంజూరైన పనులను వెంటనే ప్రారంభించి, నిర్ణీత గడువులోగా పూర్తి చేయాలని ఆదేశించారు. పనుల పురోగతిలో జాప్యాన్ని సహించబోమని స్పష్టం చేశారు. ప్రతి ఎం.పి.డి ఓ తమ పరిధిలోని గ్రామ పంచాయతీలను క్రమం తప్పకుండా సందర్శించి, పనుల స్థితిగతులను పరిశీలించాలని సూచించారు. పనులు ప్రారంభించిన, పూర్తిచేసిన వివరాలతో పాటు ఫొటోలను ప్రతిరోజూ ఆన్‌లైన్‌లో అప్‌లోడ్ చేయాలని ఆదేశించారు. పంచాయతీ కార్యదర్శులు, క్షేత్రస్థాయి సిబ్బంది పనితీరును పర్యవేక్షించి, నిర్లక్ష్యంగా వ్యవహరించే వారిపై నివేదికలు సమర్పించాలని స్పష్టం చేశారు.

తాగునీటి సమస్యల పరిష్కారానికి అధికారులు సమన్వయంతో పనిచేయాలని, అత్యవసర పరిస్థితులు తలెత్తకుండా నిరంతరం పర్యవేక్షించాలని కలెక్టర్ స్పష్టం చేశారు. గ్రామాల్లో తాగునీటి సరఫరాను ప్రభుత్వం అత్యంత ప్రాధాన్యతతో తీసుకుంటున్నందున, అందుబాటులో ఉన్న నిధులను సమర్థంగా వినియోగించాలని సూచించారు.

ఈ సమావేశంలో అసిస్టెంట్ కలెక్టర్ అండర్ ట్రైనీ సాయి శివాని, జెడ్. పి. సి.ఈ.ఓ,ఇంచార్జి డి. పి.ఓ వెంకట్ రెడ్డి, డి.ఆర్. డి.ఓ నరసింహులు, గృహనిర్మాణ పి.డి ఉపేందర్ రెడ్డి, ఆర్. డబ్లు. ఎస్ ఇంజనీర్లు, ఎం. పి. డి. ఓ లు, ఎ.పి.ఓ లు తదితరులు పాల్గొన్నారు.

# హెయిర్ అడ్డ సెలూన్ ప్రారంభించిన మార్కెట్ చైర్మన్ హనుమంతరావు

**ఖమ్మం /అక్షిత బ్యూరో:** ఖమ్మం నగరం గట్టయ్య సెంటర్ సమీపంలో ఖమ్మం ఎస్ఐ మార్కెట్ కమిటీ చైర్మన్ వై హనుమంతరావు ఖమ్మం కాంగ్రెస్ పార్టీ నగర నాయకులు మిక్కిలినేని నరేందర్ తో కలిసి రిబ్బన్ కట్ చేసి ప్రారంభించారు.

ఈ సందర్భంగా హనుమంతరావు మాట్లాడుతూ ఆధునిక యువత ఫ్యాషన్ ట్రెండింగ్ కి తగ్గట్టు సెలూన్స్ లో నాణ్యమైన సేవలందించాలని మంచి పేరు తెచ్చుకోవాలని ఆకాంక్షించారు.

సెలూన్ నిర్వాహకులు బి హరి అంగోతు బాబు లను అభినందించారు. ఈ కార్యక్రమంలో భాష నిర్వాహకుల కుటుంబ సభ్యులు పాల్గొన్నారు.



# సతీష్ సొసైటీలో సయ్యద్ రజాక్ భూమిపై కబ్జాకు ప్రయత్నం

- పీపుల్స్ ప్రోగ్రెస్ ట్రస్ట్ పేరుతో ఫేక్ డాక్యుమెంట్ సృష్టించి భూములు ఆక్రమించే కుట్ర
- బౌరంపేట సర్వే నంబర్ 259 సతీష్ సొసైటీలో సయ్యద్ రజాక్ కుటుంబ సభ్యులు విలేకరుల సమావేశంలో వెల్లడి



**మేడ్చల్, అక్షిత బ్యూరో:** దుండిగల్ గండి మైసమ్మ మండల పరిధి బౌరంపేట్ సర్వే నంబర్ 259 సతీష్ సొసైటీ లో సయ్యద్ రజాక్ కుటుంబ సభ్యులు విలేకరుల సమావేశంలో పీపుల్స్ ప్రోగ్రెస్ ట్రస్ట్ పేరుతో భూములు ఆక్రమిస్తూ బడా నిర్మాణ సంస్థలకు అప్పచెపుతూ ప్రగతి నగర్ కు చెందిన దయాకర్ రెడ్డి,అధికార పార్టీ నాయకుడు అక్రమాలకు పాల్పడుతున్నారని పోలీస్ లు విచారణ జరిపి చర్యలు తీసుకోవాలని బౌరంపేట సర్వే నంబర్ 259 బాధితులు మీడియా ముందు వాపోయారు. బౌరంపేట సర్వే నంబర్ 259 సతీష్ సొసైటీలో సయ్యద్ రాజాక్ కుటుంబ సభ్యులు విలేకరుల సమావేశం ఏర్పాటు చేసి వివరాలు వెల్లడించారు.

ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ పీపుల్స్ ప్రోగ్రెస్ ట్రస్ట్ పేరుతో భూములు ఆక్రమించడం ఫేక్ డాక్యుమెంట్స్ సృష్టించి ఇతరులకు విక్రయించడం అలవాటుగా పెట్టుకున్న దయాకర్ రెడ్డి,భూపతి రెడ్డి తదితరులు 2025 లో సర్వే నంబర్.259 ఐదు ఎకరాల 27 గుంటలపై కన్నేసారన్నారు ఇందులో భాగంగా ఫేక్ డాక్యుమెంట్స్ ద్వారా అప్పటి తహసీల్దార్ మతీన్ ద్వారా ల్యాండ్ కన్వర్షన్ చేయించుకున్నారని కోర్టును ఆశ్రయించామన్నారు. కోర్టులో పీపుల్స్ ప్రోగ్రెస్ ట్రస్ట్‌కు వ్యతిరేకంగా తీర్పు వచ్చిందన్నారు.

కమ్యూనిస్టు పార్టీ నాయ కులను అడ్డంపెట్టుకొని అల్లర్లు సృష్టిస్తున్నారని,ప్రైవేట్ భూమిపై కమ్యూనిస్ట పార్టీ నాయకులు జెండా పాతే ప్రయత్నం చేయడం ఎంతవరకు సమంజసం అన్నారు,గత 40 సంవచ్చారాలుగా మేమె పొజిషన్‌లో ఉన్నామని ఏపీ గ్లాస్ ఫ్యాక్టరీ ఏర్పాటు చేసి టాక్స్,విద్యుత్ బిల్లులు చెల్లిస్తున్నట్లు తెలిపారు,అధికారులు ఇరువురి డాక్యుమెంట్లు పరిశీలించాలని మేము తప్పు చేస్తున్నట్లు తేలితే స్వచ్ఛందంగా తప్పుకుంటామన్నారు. దాయాకర్ రెడ్డిపై పలు కేసులు నమోదయ్యాయని పోలీస్‌లు విచారణ జరిపి చర్యలు తీసుకోవాలన్నారు. 1988లో టేనెంట్ సర్టిఫికెట్ ఉన్న పాల్వనూరు చంద్రా రెడ్డి ద్వారా కొనుగోలు చెసామన్నారు. అప్పటి నుండి ఇప్పటి వరకు మేము పొజిషన్‌లో ఉన్నామన్నారు.

రెండు రోజుల క్రితం ర్యాలీగా వచ్చిన సిపిఎం నాయకులు రక్షణ కోసం ఏర్పాటు చేసుకున్న సిసి కెమెరాలను ధ్వంసం చేసి ఎటువంటి సంబంధం లేని బలమూరు వెంకట్ ను మధ్యలోకి లాగడం సంజసం కాదన్నారు,సాదా బైనామా ద్వారా రిజిస్ట్రేషన్ సైతం చేసుకున్నామని తెలిపారు,డాక్యుమెంట్స్ పరిశీలించి తగిన న్యాయం చేయాలని విజ్ఞప్తి చేశారు.

# కరెంట్ కోతలు – ఎండిపోతున్న పంటలు

**తెలంగాణను చీకట్లోకి నెడుతున్న కాంగ్రెస్ ప్రభుత్వం**

**రంగారెడ్డి బిఆర్ఎస్ అధ్యక్షులు మంచిరెడ్డి కిషన్ రెడ్డి**

**రంగా రెడ్డి అక్షిత బ్యూరో:**

జిల్లా వ్యాప్తంగా కరెంట్ కోతలు విధించి రైతుల జీవితాలతో చెలగాటం ఆడుతున్న కాంగ్రెస్ ప్రభుత్వం అని రంగా రెడ్డి జిల్లా బిఆర్ఎస్ అధ్యక్షులు మంచిరెడ్డి కిషన్ రెడ్డి అన్నారు. ఇబ్రహీంపట్నం బి ఆర్ ఎస్ పార్టీ కార్యాలయంలో గురువారం రోజు విలేకరుల సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ జిల్లాలో కరెంట్ కోతలు భయంకరంగా ఉన్నాయి. జిల్లా వ్యాప్తంగా రైతులు, ప్రజలు కరెంట్ కష్టాలతో అల్లాడిపోతున్నారు. పంటలు చేతికొచ్చే సమయంలో కరెంట్ లేక పంటలు ఎండిపోతున్నాయి. రైతులు నెలల తరబడి పెట్టిన పెట్టుబడి అంతా బూడిదపాలవుతోంది. కరెంట్ సరిగ్గా లేక మోటార్లు కాలిపోతున్నాయి, ట్రాన్స్‌ఫార్మర్లు పేలిపోతున్నాయి. వాటిని రిపేర్చేసేవారు లేక రైతులు తీవ్రఇబ్బందులు పడుతున్నారు.

పొలాలకు నీళ్లు పెట్టుకోవడానికి రైతులు అర్ధ రాత్రులు కూడా ఎదురుచూడాల్సిన పరిస్థితి వచ్చిశీది. ఎప్పుడు కరెంట్ వస్తుందో, ఎప్పు డు పోతుందో తెలియని దుస్థితి నెలకొంది. కొన్ని ప్రాంతాలలో ట్యాంకర్లతో పొలాలు తడపాల్సిన పరిస్థితి నెలకొంది. కొన్ని ప్రాంతాల్లో నాలుగైదు గంటలు కూడా సక్రమంగా కరెంట్ వచ్చే పరిస్థితి లేదని రైతులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. రైతుల పంటలు ఎండిపోతుంటే, పెట్టుబడులు నాశనమవుతుంటే ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డికి కనీసం సోయి లేదు, స్పృహ లేదు, ముందస్తు ప్రణాళిక లేదు, సమస్యను పరిష్కరించాలనే చిత్తశుద్ధి లేదు. రైతుల సమస్యలను పరిష్కరించాల్సిన ముఖ్యమంత్రి రాజకీయాలు చేసుకుంటూ కాలం వెళ్లదీస్తున్నారు, రైతులకు కరెంట్ ఇవ్వలేని ఈ కాంగ్రెస్ ప్రభుత్వానికి అధికారంలో కొనసాగే నైతిక హక్కు ఏముంది?



**ఎల్ నినో కాదు.. - కాంగ్రెస్ ప్రభుత్వ వైఫల్యం!**

కరెంట్ కోతలన్నింటికీ ఎల్ నినో కారణమని, ప్రకృతి పరిస్థితుల వల్లే ఈ సమస్య వచ్చిందని ప్రజలను, రైతులను తప్పుదోవ పట్టించే ప్రయత్నం చేస్తున్నారు. ఎల్ నినో ఉందని, వర్షాలు తగ్గాయని ముందే తెలిసినప్పుడు ప్రత్యామ్నాయ విద్యుత్ ఉత్పత్తికి ప్రణాళికలు సిదశీ చేసుకోవాల్సిన బాధ్యత ప్రభుత్వానికి, ఈ ముఖ్యమంత్రికి లేదా? ప్రకృతి పరిస్థితులు ఎలా ఉన్నా ప్రజలకు, రైతులకు కరెంట్ అందించడానికి ముందస్తు ఏర్పాట్లు చేయాలి. కానీ రేవంత్ రెడ్డి ప్రభుత్వం ఆ పని చేయలేకపోయింది.

కేసీఆర్ భవిష్యత్తులో ఇలాంటి పరిస్థితులు ఎదురైనా తెలంగాణకు విద్యుత్ కొరత రాకూడదనే లక్ష్యంతో భద్రాద్రి, యాదాద్రి వంటి థర్మల్ విద్యుత్ ప్రాజెక్టులను నిర్మించారు. వర్షాలు తగ్గినా, జలవిద్యుత్ ఉత్పత్తి పరిమితమైనా బొగ్గు ఆధారిత థర్మల్ విద్యుత్ ద్వారా రాష్ట్ర అవసరాలను తీర్చాలనే ఆలోచనతో విద్యుత్ రంగాన్ని బలోపేతం చేశారు. మరి కేసీఆర్ గారు నిర్మించిన విద్యుత్ కేంద్రాలకు అవసరమైన బొగ్గును సరఫరా చేసుకోలేని పరిస్థితి ఎందుకు వచ్చింది? థర్మల్ విద్యుత్ కేంద్రాలు పూర్తి సామర్థ్యశీతో పనిచేయడానికి అవసరమైన ఏర్పాట్లు ఎందుకు చేయలేదు? విద్యుత్ కేంద్రాలు ఉండి, ఉత్పత్తి సామర్థ్యం ఉండి కూడా కరెంట్ కోతలు ఎందుకు వస్తున్నాయి? దీనికి రేవంత్ రెడ్డి ప్రభుత్వం సమాధానం చెప్పాలి.

**విద్యుత్ అధికారులను బలిచేసిముఖ్యమంత్రి తప్పించుకోలేరు!**

కరెంట్ కోతలతో రాష్ట్రం అల్లాడుతుంటే ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి తన ప్రభుత్వ వైఫల్యాన్ని కప్పిపుచ్చు కోవడానికి విద్యుత్ అధికారులపై నెపం నెట్టే ప్రయత్నం చేస్తున్నారు. విద్యుత్ వ్యవస్థను నిర్వహించలేకపోయినా ప్రభుత్వమే బాధ్యత తీసుకోవాలి. అధికారులను సస్పెండ్ చేసినంతమాత్రాన రైతుల పొలాలకు కరెంట్ రాదు అనే విషయాన్ని ఈ రాష్ట్ర ప్రభుత్వం తెలుసుకోవాలి. అధికారులపై చర్యలు తీసుకోవడం ద్వారా ప్రజలకు ఏం సందేశం ఇవ్వాలనుకుంటున్నారు.

కేసీఆర్ హయాంలో ఇదే విద్యుత్ రంగంలో పనిచేసిన అధికారులు రాష్ట్రానికి విద్యుత్ సరఫరా చేయలేదా? తెలంగాణ ఏర్పడిన తర్వాత కేసీఆర్ నాయకత్వంలో విద్యుత్ రంగాన్ని బలోపేతం చేయడానికి బీఆర్ఎస్ ప్రభుత్వం చర్యలు చేపట్టింది. విద్యుత్ ఉత్పత్తి సామర్థ్యాన్ని సుమారు 7,000 మెగావాట్ల స్థాయి నుంచి 20,000 మెగావాట్లకు పైగా పెంచింది.

ఇకనయినా ఈ కాంగ్రెస్ ప్రభుత్వం కళ్ళు తెరిచి వ్యవసాయానికి సక్రమంగా విద్యుత్ సరఫరా చేయాలి. కరెంట్ కోతల వల్ల పంటలు ఎండిపోతున్న రైతులకు తక్షణ సహాయం అందించాలి.

లేని పక్షాన బీఆర్ఎస్ పార్టీ పెద్ద ఎత్తున నిరసన కార్యక్రమాలు చేపడుతుంది అని ప్రభుత్వాన్ని హెచ్చరించారు.



## పడమటి తండాలో సేవా సంకల్ప అభియాన్ నీటి సంరక్షణ - జల వనరుల శుభ్రత కార్యక్రమం

**మహేశ్వరం, అక్షిత ప్రతినిధి:**

రంగారెడ్డి జిల్లా, భారతీయ జనతా పార్టీ ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న సేవా సంకల్ప అభియాన్లో భాగంగా, గిరిజన మోర్చా ఆధ్వర్యంలో రంగారెడ్డి జిల్లా, మహేశ్వరం మండలంలోని పడమటితండాలో నీటి సంరక్షణ జల వనరుల శుభ్రత కార్యక్రమాన్ని చేపట్టడం జరిగింది.

ఈ కార్యక్రమం ద్వారా నీటి వనరులను పరిశుభ్రంగా ఉంచడం, నీటి ప్రాముఖ్యతపై ప్రజల్లో అవగాహన కల్పించడం, పర్యావరణ పరిరక్షణకు ప్రతి ఒక్కరూ బాధ్యతగా ముందుకు రావాలనే సందేశాన్ని అందించడం జరిగింది.

నీటిని కాపాడుకుందాం – పర్యావరణాన్ని పరిరక్షిద్దాం! ఈ కార్యక్రమంలో మెదక్ పార్లమెంట్ ఇంచార్జ్ బొక్క నర్సింహా రెడ్డి, జాతీయ కిసాన్ మోర్చా నాయకులు పాపయ్య గౌడ్ , రాష్ట్ర కార్యవర్గ సభ్యులు కదారి జంగయ్య యాదవ్ , గిరిజన మోర్చా రాష్ట్ర అధ్యక్షులు రవి నాయక్ , రాష్ట్ర ఓబీసీ మోర్చా కార్యదర్శి కుండే వెంకటేష్ , గిరిజన మోర్చా రాష్ట్ర కార్యదర్శి పాండు నాయక్, రాష్ట్ర గిరిజన మోర్చా మీడియా కన్వీనర్ విశాల్ నాయక్, రాష్ట్ర గిరిజన మోర్చా కార్యవర్గ సభ్యులు పంతు నాయక్, జిల్లా ఓబీసీ మోర్చా అధ్యక్షులు పోతర్ల సుదర్శన్ యాదవ్ , గిరిజన మోర్చా జిల్లా అధ్యక్షులు మోహన్ సింగ్ నాయక్, హన్మాత్ నాయక్, మండల అధ్యక్షులు తెల్గామల్ల యాదిష్ , ప్రధాన కార్యదర్శులు ఉపేందర్, మండల మీడియా కన్వీనర్ మోతే యాదయ్య, మండల గిరిజన మోర్చా అధ్యక్షులు అంగోత్ కృష్ణ నాయక్, మండల యువ మోర్చా అధ్యక్షులు మరియు సర్పంచ్ వినోద్ నాయక్, గిరిజన మోర్చా మండల ప్రధాన కార్యదర్శి రామావత్ హరిలాల్, మునవత్ దేవేందర్, సర్పంచులు, మాజీ సర్పంచులు మరియు ఎంపీటీసీలు,శక్తి కేంద్ర ఇన్చార్జిలు, బూత్ అధ్యక్షులు, మరియు పార్టీ సీనియర్ నాయకులు, కార్యకర్తలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

## ఖమ్మం 48వ డివిజన్ గణేష్ నగర్‌లో అంబరాన్నంటిన బతుకమ్మ సంబరాలు



**అల్లే సాయికిరణ్ - రూపాదేవి దంపతుల ఆధ్వర్యంలో ఘనంగా బతుకమ్మ వేడుకలు**

**ఖమ్మం /అక్షిత బ్యూరో:**

ఖమ్మం నగరంలోని 48వ డివిజన్ గణేష్ నగర్‌లో ఖమ్మం డివిజన్ కాంగ్రెస్ అధ్యక్షులు అల్లే సాయికిరణ్– రూపాదేవి దంపతుల ఆధ్వర్యంలో బతుకమ్మ సంబరాలను అత్యంత వైభవంగా ఉత్సాహభరితంగా నిర్వహించారు. మహిళలు పెద్ద సంఖ్యలో పాల్గొని రంగురంగుల పూలతో బతుకమ్మలను పేర్చి సంప్రదాయ పాటలు పాడుతూ ఆటపాటలతో వేడుకలను ఘనంగా జరుపుకున్నారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా సుడా చైర్మన్ పువ్వాళ్ల దుర్గాప్రసాద్ మున్సిపల్ కార్పొరేషన్ మాజీ చైర్‌పర్సన్ పూనుకొల్లు నీరజ ఖమ్మం జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ ఎస్కె. ఖాదర్ బాబా కాంగ్రెస్ జిల్లా నాయకులు కమర్తపు మురళి 3 టౌన్ డి-బ్లాక్ అధ్యక్షులు బాలగంగాధర్ తిలక్ బోజడ్ల సత్యనారాయణ ప్రసన్న రజ్జి యూసఫ్ సురేష్ హాజరై బతుకమ్మ వేడుకల్లో పాల్గొన్నారు.

ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ బతుకమ్మ పండుగ తెలంగాణ సంస్కృతి సంప్రదాయాలకు ప్రతీక అని పేర్కొన్నారు. పూలను పూజిస్తూ ప్రకృతిని ఆరాధించే ఈ పండుగ మహిళల ఐక్యతకు తెలంగాణ ఆత్మగౌరవానికి ప్రతిబింబమని అన్నారు. ఇలాంటి పండుగలను అందరూ కలిసిమెలిసి జరుపుకోవడం ద్వారా మన సంస్కృతి సంప్రదాయాలను భావితరాలకు అందించాలని పిలుపునిచ్చారు. బతుకమ్మ వేడుకలు పాల్గొన్న మహిళకు మహిళా మణులకు ఫస్ట్ సెకండ్ థర్డ్ ప్రైజ్ లను వచ్చిన ముఖ్య అతిథులు బహుమతి ప్రధానం చేశారు. పాల్గొన్న ప్రతి మహిళకు కన్సోలేషన్ ప్రైజ్ అందించారు. ఈ వేడుకల్లో ఖమ్మంకాంగ్రెస్ పార్టీ సెక్రటరీ బోజడ్ల సత్యనారాయణ కాంగ్రెస్ డివిజన్ నాయకులు పాలకుర్తి నాగేశ్వరరావు మొక్క శేఖర్ కోయ బాలాజీ వార శివ సారంగపాణి బుడిగ వెంకన్న రాహుల్ రామకృష్ణ సతీష్ దాసు వంశీ హరీష్ సైదులుతదితరులు పాల్గొన్నారు.

# స్వయం ఉపాధి కల్పనలో శిక్షణ

**నడిగూడెం, అక్షిత న్యూస్:**

స్థానిక సాంఘిక సంక్షేమ గురుకుల బాలికల కళాశాలలో ఇంటర్మీడియట్ ప్రథమ సంవత్సరం చదువుతున్న బాలికలకు స్వయం ఉపాధి కల్పనలో శిక్షణ ఇస్తున్నారు. దసరా సెలవుల్లో వీరికి శిక్షణ ఇస్తూ కోర్సులపై అవగాహన కల్పిస్తున్నారు. ఎలక్ట్రానిక్, హార్డ్వేర్ కోర్సుల్లో శిక్షణ పొందుతున్నారు. విద్యార్థులకు పుస్తక జ్ఞానంతో పాటు క్షేత్రస్థాయిలో పని అనుభవం కల్పించాలని లక్ష్యంతో దసరా సెలవుల్లో ఇంటర్న్ షిప్ కార్యక్రమాన్ని అమలు చేస్తున్నారు. సూర్యాపేట, మునగాల తదితర ప్రాంతాలలో పలు స్టోర్లలో శిక్షణ ఇస్తున్నారు. చదువుతోపాటు ఉపాధి నైపుణ్యాలను పెంపొందించి ఉద్యోగాలకు సిద్ధం చేయడమే శిక్షణ లక్ష్యమని గురుకుల పాఠశాల ప్రిన్సిపాల్ చింతలపాటి వాణి అన్నారు. చదువుతున్న కోర్సుల్లో పని అనుభవాన్ని పొందుతూ ఉపాధి అవకాశాలను పొందేందుకు సెలవుల్లో ప్రత్యేకంగా ఇంటర్న్ షిప్ ఏర్పాటు చేసినట్లు పేర్కొన్నారు. వృత్తి నైపుణ్యాలను పెంపొందించేందుకు ఈ శిక్షణ ఉపయోగపడుతుందన్నారు. శిక్షణ అనంతరం విద్యార్థులకు సర్టిఫికెట్లు, స్కాలర్షిప్స్ అందజేయనున్నట్లు ఒకేషనల్ ట్రైనర్ వాగ్దేవి తెలిపారు. విద్యార్థుల మంచి భవిష్యత్తుకు ఈ శిక్షణ ఎంతగానో ఉపయోగపడుతుంది అన్నారు. ఈ కార్యక్రమంలో విద్యార్థులు పాల్గొన్నారు.







## సీఈఆర్ క్లబ్‌లో ఘనంగా ఫ్యామిలీ డే, బతుకమ్మ సంబరాలు

**మహిళలకు వృత్తి శిక్షణ సర్టిఫికెట్ల అందజేత**

**మందమర్రి, అక్షిత ప్రతినిధి:** మందమర్రి సింగరేణి ఏరియాలోని సీఈఆర్ క్లబ్‌లో ఫ్యామిలీ డే, బతుకమ్మ సంబరాలను ఘనంగా నిర్వహించారు. ఏరియా జీఎం ఎన్. రాధాకృష్ణ, సింగరేణి సేవా అధ్యక్షురాలు ఎన్. శ్రీవాణి రాధాకృష్ణ జ్యోతి ప్రజ్వలన చేసి వేడుకలను ప్రారంభించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. సింగరేణి ఉద్యోగులు, వారి కుటుంబ సభ్యులు, స్థానికులు ఒకే వేదికపై కలుసుకుని పండుగను జరుపుకోవడం ఆనందంగా ఉందన్నారు. బతుకమ్మ ఆటపాటలతో మహిళలు సందడి చేశారని, వృత్తిపరమైన ఒత్తిడులను మరచి కుటుంబ సభ్యులతో కలిసి ఉత్సాహంగా గడపడం సంతోషకరమని పేర్కొన్నారు. 2025--26 సంవత్సరానికి సింగరేణి సేవా సమితి ఆధ్వర్యంలో నిర్వహించిన వివిధ వృత్తి శిక్షణ కోర్సులను పూర్తి చేసిన మహిళలకు అతిథులు సర్టిఫికెట్లు అందజేసి అభినందించారు. మహిళలు, దంపతులకు ఆటల పోటీలు నిర్వహించగా, చిన్నారులు, మహిళలు ప్రదర్శించిన గ్రూప్ డ్యాన్స్‌లు ఆకట్టుకున్నాయి. సంప్రదాయబద్ధంగా అలంకరించిన ఉత్తమ బతుకమ్మలకు, వివిధ పోటీల్లో విజేతలకు బహుమతులు అందజేశారు. మహిళలు రంగురంగుల పూలతో బతుకమ్మల చుట్టూ తిరుగుతూ ఆటపాటలతో వేడుకలను ఉత్సాహంగా ముగించారు.కార్యక్రమంలో జీఎంకు ఎస్ఓ జి.ఎల్. ప్రసాద్, ఏఐటీయూసీ బ్రాంచ్ కార్యదర్శి సలేంద్ర సత్యనారాయణ, బెల్లంపల్లి రీజియన్ సేఫ్టీ జీఎం రఘుకుమార్, సీఐఎంఓఏ కార్యదర్శి నరేష్, సీనియర్ పీఓ సురేందర్, ఏరియా అధికారులు, ఉద్యోగులు, యూనియన్ నాయకులు, సేవా సమితి ప్రతినిధులు, మహిళలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

## మహేశ్వరం సామాజిక ఆరోగ్య కేంద్రాన్ని పరిశీలించిన అడిషనల్ కలెక్టర్ డా.కిరణ్మయి

**మహేశ్వరం, అక్షిత ప్రతినిధి:** రంగారెడ్డి జిల్లా, అడిషనల్ కలెక్టర్ డా. కిరణ్మయి కమ్యూనిటీ హెల్త్ సెంటర్ మహేశ్వరం ఆసుపత్రిని తనిఖీ చేసారు. విధుల్లో ఉన్న డాక్టర్లు సిబ్బంది హాజరు పట్టిక, ఆసుపత్రి రోగుల నమోదు రికార్డులు మందులు సౌకర్యాలపై ఆరా తీశారు. ఆసుపత్రిలో అందుబాటులో ఉన్న సౌకర్యాల గురించి ఆసుపత్రి ఇంచార్జి డా. రాజగోపాల్ ని అడిగి తెలుసుకున్నారు. 13వ తేది శస్త్ర చికిత్స కాన్పు జరిగి అడ్మిట్ అయి ఉన్న బాలింత పావనిని వైద్య సేవలు గురించి అడిగి తెలుసుకున్నారు.



పేద రోగులకు మరింత మెరుగైన వైద్య సేవలు అందించాలని ఆదేశించారు. ఈ కార్యక్రమంలో మహేశ్వరం సర్పంచ్ నవీన్, ఉప సర్పంచ్, డా. రవీంద్రబాబు, మహమ్మద్ రఫీయొద్దీన్, హెడ్ నర్స్ పార్వతి ఆసుపత్రి సిబ్బంది ఉన్నారు.

## మహేశ్వరం కోనేరు మెట్ల బావిని సర్వే నిర్వహించాలి

**- తాసిల్దార్‌కు వినతి పత్రం కాంగ్రెస్ పార్టీ నాయకులు**



**మహేశ్వరం, అక్షిత ప్రతినిధి:** రంగారెడ్డి జిల్లా, మహేశ్వరం నియోజకవర్గ కేంద్రంలో తాసిల్దార్ చిన్న అప్పలనాయుడు ను కలిసి కాంగ్రెస్ పార్టీ మహేశ్వరం పట్టణ నాయకులు పేరెడు నెంబర్ 1 మరియు పేరెడు నెంబర్ 2 కోనేరు మెట్ల బావి సర్వే నిర్వహించి హద్దులు నిర్మించి భూమి అన్యాకృతం కాకుండా కాపాడాలని దరఖాస్తు చేసిన కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకుడు తెలంగాణ ముదిరాజ్ సంఘం రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ కాకి ఈశ్వర్ ముదిరాజ్, మహేశ్వరం పట్టణ శాఖ అధ్యక్షులు బంగారు గాల్ల లాజర్. మహేశ్వరం అగ్రికల్చర్ మార్కెట్ కమిటీ డైరెక్టర్ అల్లే బిక్షపతి, మహేశ్వరం ముస్లిం వెల్ఫేర్ సొసైటీ మండల అధ్యక్షులు షేక్ హాజీ బాబా, మహేశ్వరం గ్రామ 10 వ వార్డ్ ఇన్చార్జ్ కాకి మల్లేష్ ముదిరాజ్, తదితరులు పాల్గొన్నారు.

## ప్రజలకు అందుబాటులో ఉచిత కంటి వైద్య సేవలు

**క్యాతనపల్లిలో లయన్స్ క్లబ్ ఆధ్వర్యంలో కంటి శిబిరం**

**మందమర్రి, అక్షిత ప్రతినిధి:**

ప్రజలకు మెరుగైన కంటి వైద్య సేవలు అందించడమే లక్ష్యంగా లయన్స్ క్లబ్ ఆఫ్ రామకృష్ణాపూర్ ఆధ్వర్యంలో గురువారం క్యాతనపల్లి మున్సిపాలిటీ 17వ వార్డులో ఉచిత కంటి వైద్య శిబిరం నిర్వహించారు. పి. సత్యనారాయణ లయన్స్ కంటి ఆసుపత్రి, బెల్లంపల్లి వారి సహకారంతో నిర్వహించిన ఈ శిబిరానికి ప్రజల నుంచి మంచి స్పందన లభించింది. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా మున్సిపల్ చైర్‌పర్సన్ గోడిసెల సంధ్యారాణి రాజారమేష్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా శిబిరంలో పలువురికి కంటి పరీక్షలు నిర్వహించారు. పరీక్షల్లో కంటి సమస్యలు ఉన్నట్లు గుర్తించిన వారికి లయన్స్ క్లబ్ అనుబంధ సంస్థల సహకారంతో అవసరమైన కంటి చికిత్సలు, ఆపరేషన్లు ఉచితంగా అందించనున్నట్లు నిర్వాహకులు తెలిపారు.




**లయన్స్ క్లబ్ సేవలు అభినందనీయం**

లయన్స్ క్లబ్ అందిస్తున్న సేవలు అభినందనీయమని చైర్‌పర్సన్ గోడిసెల సంధ్యారాణి రాజారమేష్ కొనియాడారు. ఇలాంటి సేవా కార్యక్రమాలను నిరంతరం కొనసాగిస్తూ ప్రజలకు అందుబాటులో ఉండాలని కోరారు.నియోజకవర్గ నాయకులు డాక్టర్ రాజారమేష్ మాట్లాడుతూ, లయన్స్ క్లబ్ సేవలు ప్రశంసనీయమని, పేదలకు ఉచిత కంటి పరీక్షలు, అవసరమైన వారికి చికిత్స అందించడం హర్షణీయమని పేర్కొన్నారు. క్యాతనపల్లి మున్సిపాలిటీలో ప్రతి 15 రోజులకు ఒకసారి వివిధ వార్డుల్లో ఉచిత కంటి శిబిరాలు నిర్వహించనున్నట్లు తెలిపారు. ప్రజలు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని కోరారు. సేవా కార్యక్రమాలు నిర్వహిస్తున్న లయన్స్ క్లబ్ సభ్యులకు ఆయన కృతజ్ఞతలు తెలిపారు.అనంతరం లయన్స్ క్లబ్ సభ్యులు చైర్‌పర్సన్ సంధ్యారాణి, డాక్టర్ రాజారమేష్ దంపతులను శాలువాతో సత్కరించారు.ఈ కార్యక్రమంలో లయన్స్ క్లబ్ అధ్యక్షుడు నులుగొండ సత్యం, కార్యదర్శి ఆశన వేణి సత్యనారాయణ, కోశాధికారి పిల్లి సతీష్, ప్రోగ్రాం చైర్మన్ సుదర్శన్ గౌడ్, లక్ష్మీకాంత్, మంద వేణుగోపాల్, నక్క శ్రీనివాస్, దేవేందర్ రెడ్డి, వేముల వెంకటేష్, గాజుల రాజేష్, గోక శ్రీనివాస్, ఆడెపు తిరుపతి తదితరులు పాల్గొన్నారు.

## ఉపాధి కూలీలకు పనులు కల్పించండి

**రోజు కూలి 600 ఇవ్వాలి - తెలంగాణ వ్యవసాయ కార్మిక సంఘం బి కే ఎం యు జిల్లా ఆర్గనైజింగ్ కార్యదర్శి దండు ఆదినారాయణ**



**సత్తుపల్లి, అక్షిత న్యూస్:** సత్తుపల్లి మండలంలో ఉన్న ఉపాధి హామీ కూలీలందరికీ పనులు వెంటనే కల్పించి రోజు కూలీ ఆరు వందలు ఇవ్వాలని తెలంగాణ వ్యవసాయ కార్మిక సంఘం బి కే ఎం యు ఖమ్మం జిల్లా ఆర్గనైజింగ్ కార్యదర్శి దండు ఆదినారాయణప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. సత్తుపల్లిలో ఎండిఓకార్యాలయంలో జరుగుతున్న సోషల్ ఆడిట్ సందర్భంగా డిఆర్డిఏ పిడి ని కలిసి వినతిపత్రం ఇచ్చారు.ఈ సందర్భంగా సోషల్ ఆడిట్ జరుగుతున్న తీరు బాగాలేదని కూలీలకు న్యాయం జరిగే పద్ధతుల్లో అధికారులు పనిచేయాలని,తూతూ మంత్రంగా జరిగే సోషల్ ఆడిట్ వల్ల కూలీలకు ఉప యోగం లేదని ఆయన అధికారులను నిలదీశారు. ఈ కార్యక్రమంలో ఎంపీడీవో నాగేశ్వరరావు ఈజీఎస్ ఏపీవో ఏపీవో టెక్నికల్ అసిస్టెంట్లు ఫీల్డ్ అసిస్టెంట్లు వ్యవసాయ కార్మిక సంఘం నాయకులు పాల్గొన్నారు.

www.aakshitha.com
People's voice
అక్షిత
జాతీయ దినపత్రిక
AKSHITHA NATIONAL DAILY



## భారతరత్న అబ్దుల్ కలాం దేశానికి చేసిన సేవలు మరువలేనివి

**- బీజేపీ జిల్లా అధ్యక్షులు సాయిని మల్లేశం**

**కరీంనగర్ అక్షిత బ్యూరో:** భారతదేశ మాజీ రాష్ట్రపతి, భారతరత్న డాక్టర్ ఏపీజే అబ్దుల్ కలాం జయంతి వేడుకలను బీజేపీ మైనారిటీ మోర్చా మాజీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ఎండి ముజీబ్ ఆధ్వర్యంలో కరీంనగర్లోని పార్లమెంట్ కార్యాలయంలో ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి బీజేపీ జిల్లా అధ్యక్షులు సాయిని మల్లేశం ముఖ్య అతిథిగా విచ్చేసి, అబ్దుల్ కలాం చిత్రపటానికి పూల మాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు.



ఈ సందర్భంగా సాయిని మల్లేశం , మైనార్టీ మోర్చా మాజీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ఎండీ ముజీబ్ లు మాట్లాడుతూ.. డాక్టర్ ఏపీజే అబ్దుల్ కలాం కేవలం ఒక శాస్త్రవేత్త మాత్రమే కాదని, కోట్ల మంది యువతకు రోల్ మోడల్, నిరుపమాన దేశభక్తుడని కొనియాడారు. దేశ ప్రగతికి యువత శక్తి ఎంతో కీలకమని నమ్మిన కలాం , విద్యార్థుల్లో ఉన్నతమైన ఆలోచనలు నింపడానికి తన జీవితాంతం కృషి చేశారని గుర్తుచేశారు. ఆయన చూపిన బాటలో నడుస్తూ, దేశాభివృద్ధికి ప్రతి ఒక్కరూ తమ వంతు కృషి చేయడమే ఆయనకు అందించే నిజమైన నివాళి అని పిలుపునిచ్చారు. రాష్ట్రపతిగా అబ్దుల్ కలాం దేశానికి అందించిన సేవలు,దేశ రక్షణ కోసం అబ్దుల్ కలాం చేసిన కృషి మరువ లేనివన్నారు.

ఈ కార్యక్రమంలో పలువురు బీజేపీ నాయకులు, సమీయుల్లా అహ్మద్, సైద్, ఫయాజ్, అబూ బకర్, అమేర్, రౌఫ్,తదితరులు కార్యకర్తలు స్థానిక ప్రజలు పెద్ద సంఖ్యలో పాల్గొని అబ్దుల్ కలాం చిత్రపటానికి పూలమాలలు సమర్పించి నివాళులు అర్పించారు.

## ఎంబీబీఎస్ సీటు సాధించిన మాజీ ఎంపీపీ కుమార్తె యాతాకుల వేరోనిక

**ఆనందోత్సవాలతో ఎంపీపీ యాతాకుల జ్యోతి మధుబాబు కుటుంబ సభ్యులు**

**నడిగూడెం, అక్షిత న్యూస్:** నడిగూడెం మాజీ ఎంపీపీ యాతాకుల జ్యోతి మధుబాబు దంపతుల పెద్ద కుమార్తె యాతాకుల వేరోనిక ఇటీవల విడుదల చేసిన నీట్ ఫలితాల్లో ఎంబిబిఎస్ సీట్ సాధించి మండల విద్యార్థులకు ఆదర్శంగా నిలిచింది, ఎంబిబిఎస్ (డాక్టర్ )సీటు సాధించడం ప్రతి విద్యార్థికి ఒక కల అని తన కూతురు ఎంబిబిఎస్ సీటు సాధించడం పట్ల తల్లిదండ్రులు ఆనందం వ్యక్తం చేశారు, వేరునితో మాట్లాడుతూ తల్లిదండ్రుల మరియు ఉపాధ్యాయుల ప్రోత్సాహంతో నేను ఈ సీటు సాధించానని అన్నారు, మాజీ ఎంపీపీ యాతాకుల జ్యోతి మధుబాబు గార్ల కూతురు ఎంబిబిఎస్ సీటు సాధించడం పట్ల మండలంలో నాయకులు , అధికారులు మండల ప్రజలు శుభాకాంక్షలు తెలియజేశారు.



## సింగరేణి కార్మికుల సంక్షేమానికి పెద్దపీట!

**ఆదాయపు పన్ను భారం నుంచి ఉపశమనం..**

**భూపాలపల్లి అభివృద్ధికి రూ.73 కోట్లు..**

**ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణరావు**

**అక్షిత ప్రతినిధి, భూపాలపల్లి:** సింగరేణి కార్మికుల సంక్షేమం, హక్కుల పరిరక్షణకు కాంగ్రెస్ ప్రభుత్వం ప్రాధాన్యమిస్తోందని భూపాలపల్లి ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణరావు తెలిపారు. ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి, ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్క నేతృత్వంలో కార్మికుల సమస్యల పరిష్కారానికి పలు నిర్ణయాలు తీసుకున్నట్లు వెల్లడించారు. భూపాలపల్లిలో నిర్వహించిన మీడియా సమావేశంలో ఆయన మాట్లాడారు.

**కార్మికులకు మెరుగైన సదుపాయాలు**

కార్మికుల ఆదాయపు పన్నును కంపెనీ భరించేలా నిర్ణయం తీసుకున్నట్లు ఎమ్మెల్యే తెలిపారు. అర్హులైన అన్‌ఫిట్ కార్మికుల వారసులకు ఉద్యోగావకాశాలు కల్పించేందుకు ప్రతి నెలా మెడికల్ బోర్డు



నిర్వహించనున్నట్లు చెప్పారు. డిస్మిస్ కార్మికుల పునర్నియామకం, కార్మిక కుటుంబాలకు ఇంటి స్థలాలు, రూ.25 లక్షల వరకు వైద్య సదుపాయం కల్పించే అంశాలపై ప్రభుత్వం ప్రకటన చేసిందన్నారు. సింగరేణి ఏరియా ఆసుపత్రిలో క్యాథ్‌ల్యాబ్, కార్డియాక్ యూనిట్‌తోపాటు ప్రత్యేక వైద్య సేవలను అందుబాటులోకి తీసుకొస్తామని పేర్కొన్నారు.

**బీఆర్ఎస్ హయాంలో సింగరేణికి నష్టం**

గత బీఆర్ఎస్ ప్రభుత్వ హయాంలో సింగరేణి బకాయిలు పెరిగాయని, కార్మికుల ఉద్యోగాలు తగ్గాయని ఎమ్మెల్యే ఆరోపించారు. ప్రస్తుతం కొత్త గనులు, ఓపెన్‌కాస్ట్ ప్రాజెక్టుల అభివృద్ధితో ఉద్యోగావకాశాలు పెంచేందుకు చర్యలు తీసుకుంటున్నట్లు తెలిపారు. సింగరేణి ప్రైవేటీకరణపై బీఆర్ఎస్ చేస్తున్న ఆరోపణలను ఖండించారు..

**భూపాలపల్లి అభివృద్ధికి రూ.73 కోట్లు**

భూపాలపల్లి మున్సిపాలిటీ అభివృద్ధికి రూ.73 కోట్ల నిధులు కేటాయించినట్లు ఎమ్మెల్యే వెల్లడించారు. అంబేద్కర్ జంక్షన్ నుంచి ఓసీటు, సింగరేణి గ్రౌండ్ వరకు రహదారుల విస్తరణ చేపట్టనున్నట్లు తెలిపారు. సింగరేణి జూనియర్ కళాశాల అభివృద్ధికి రూ.3 కోట్లు మంజూరైనట్లు పేర్కొన్నారు. డీఎంఎఫ్‌టీ, సీఎస్ఆర్ నిధులను సింగరేణి ప్రభావిత ప్రాంతాల అభివృద్ధికి వినియోగిస్తామని చెప్పారు. అభివృద్ధి కార్యక్రమాలకు ప్రజలు సహకరించాలని, అవినీతికి తావులేకుండా పనులు చేపడతామని స్పష్టం చేశారు..ఈ సమావేశంలో డిసిసి అధ్యక్షులు బట్టు కరుణాకర్ , కాంగ్రెస్ పార్టీ పట్టణ అధ్యక్షులు దాట్ల శ్రీనివాస్ ,మున్సిపల్ చైర్మన్ బుర్ర కొమురయ్య, వైస్ చైర్మన్ అంబాల శ్రీనివాస్,కాంగ్రెస్ నాయకులు, మున్సిపల్ ప్రజాప్రతినిధులు, సింగరేణి కార్మిక సంఘాల నాయకులు పాల్గొన్నారు.

## అర్హులైన ప్రతి ఒక్కరు ఓటును మీ సేవ కేంద్రంలో నమోదు చేసుకోవాలి

**- బిఆర్ఎస్ పార్టీ జిల్లా నాయకులు పల్లె గోపాల్ గౌడ్**

**రంగా రెడ్డి అక్షిత బ్యూరో:** హైదరాబాద్, రంగారెడ్డి, మహబూబ్ నగర్ పట్టబద్రుల ఎమ్మెల్సీ ఎన్నికల నేపథ్యంలోఅర్హులైన పట్టబద్రులందరూ తమ ఓటు నమోదు ప్రక్రియను మీ సేవా కేంద్రంలో పూర్తి చేసుకోవాలని బిఆర్ఎస్ పార్టీ జిల్లా నాయకులు పల్లె గోపాల్ గౌడ్ విజ్ఞప్తి చేశారు. ఇప్పటికే ఓటరుగా నమోదు అయి ఉన్నవారు కూడా కొత్తగా ఫారం 18 ద్వారా దరఖాస్తు చేసుకోవాలని, దరఖాస్తు చేసుకోవడానికి చివరి తేదీ నవంబర్ 6,2026 కావున అర్హులైన ప్రతి ఒక్కరు గడువులోగా ఓటరుగా నమోదు చేసుకొని తమ ప్రజాస్వామ్య హక్కును వినియోగించుకోవాలని ఆయన అర్హులైన పట్టభద్రులకు సూచించారు. 2023 సంవత్సరంలో డిగ్రీ ఉత్తీర్ణులైన ప్రతి ఒక్కరూ ఓటును నమోదు చేసుకోవాలని ఆయన సూచించారు.



## వచ్చేది బిఆరెస్ ప్రభుత్వం, కేసులకు భయపడొద్దు

**దైర్యంగా ఉండండి, పార్టీ అండగా ఉంటది**

**గ్రామాల్లో కాంగ్రెస్ ప్రభుత్వానికి తీవ్ర వ్యతిరేకత**

**ఎమ్మెల్సీ ఎన్నికలు మనకు సెమీ ఫైనల్**

**పట్టభద్రుల ఎన్నికల ఓట్లు కీలకం**

**పట్టభద్రుల సన్నాహక సమావేశంలో మాజీ ఎమ్మెల్యే ఆల వెంకటేశ్వర్ రెడ్డి**

**వనపర్తి అక్షిత ప్రతినిధి :**

వచ్చేది బిఆరెస్ ప్రభుత్వం, కేసులకు భయపడొద్దు, దైర్యంగా ఉండండి, పార్టీ అండగా ఉంటదని దేవరకద్ర మాజీ ఎమ్మెల్యే ఆల వెంకటేశ్వర్ రెడ్డి కార్యకర్తలకు దైర్యం చెప్పారు. ఎమ్మెల్సీ ఎన్నికలు మనకు సెమీ ఫైనల్ లాంటిదని, పట్టభద్రుల ఎన్నికల ఓట్లు కీలకమన్నారు. గురువారం వనపర్తి జిల్లా కొత్తకోట మండలం కానాయపల్లి గ్రామంలో రాయిని పేట్, సంకిరెడ్డి పల్లి, ఈదుల బావి తండా, కానాయపల్లి గ్రామ పట్టభద్రుల ఎన్నికల సన్నాహక సమావేశం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి దేవరకద్ర మాజీ ఎమ్మెల్యే ఆల వెంకటేశ్వర్ రెడ్డి, యువ నాయకురాలు ఆల ప్రీతి రెడ్డి హాజరయ్యారు. ఈ సందర్భంగా ఆల మాట్లాడుతూ గ్రామాల్లో కాంగ్రెస్ ప్రభుత్వానికి తీవ్ర వ్యతిరేకత ఉందని కాంగ్రెస్ వ్యతిరేక విధాలను ప్రజల్లోకి తీసుకెళ్లాలని సూచించారు. వేల కోట్లు ప్రజలకు ఇవ్వాలంటే గుండె దైర్యం ఉండాలని కెసిఆర్ ఆ దైర్యంతో రైతు భీమా, కల్యాణ లక్ష్మి, రైతు బందులాంటి పథకాలు అమలు చేశాడని తెలిపారు. పేద ప్రజల దగ్గర ఉండి వారి కష్టాలు చూసిండు కాబట్టే కెసిఆర్ ఈ పథకాలు అమలు చేశాడని గుర్తు చేశారు. ఏ ఒక్క వర్గం కూడా సంతోషంగా లేరు

కురుమూర్తి స్వామి మీద ఒట్లు వేసి 100 రోజుల్లో చేస్తాని చెప్పి 1000 రోజులు అవుతున్న ఏ ఒక్క హామీ హమాలు కావడం లేదని విమర్శించారు. ప్రజలు కోపంగా ఉన్నారు, కాంగ్రెస్ మీద పూర్తిస్థాయిలో వ్యతిరేకత ఉంది. పట్టభద్రుల ఎన్నికల్లో కీలకంగా పని చేస్తే గెలుపు మనదే అని అన్నారు. పట్టభద్రులు ఏ గ్రామంలో ఎంత మంది ఉన్నారో లిస్టు రెడీ చెయండి వాళ్ళను పర్సనల్ గా కలవండి కాంగ్రెస్ వైపల్యాలు వివరించండి, వాళ్ళు ఎక్కడున్నా వాళ్ళ ఫోన్ నంబర్లు సేకరించి వాళ్ళతో మాట్లాడండి ఆన్లైన్ లో ఓటు నమోదు చేసుకొండని చెప్పాలన్నారు. గతంలో చేసిన తప్పును సరిదిద్దుకోవాలి రెండు ఎమ్మెల్సీ ఎన్నికల్లో కెసిఆర్ నిలబెట్టిన అభ్యర్థిని గెలిపించుకోవాలని పిలుపునిచ్చారు. బూత్ స్థాయి నుండి ప్రతి ఒక్క కార్యకర్త పని చేయలే వచ్చే ఎన్నికల్లో రాబోయేది బిఆరెస్ ప్రభుత్వం అదే కసితో పని





చేయలే, ప్రజల్లో కెసిఆర్ మీద ఉన్న అభిమానం ఇంకా చాలా ఉంది ఈ సారి తప్పనిసరిగా కెసిఆర్ ప్రభుత్వానికి మద్దతు ఇస్తారని ఆశాభావం వ్యక్తం చేశారు. ప్రతి ఒక్క కార్యకర్తను ఇబ్బందులకు గురి చేసి కేసులు పెట్టి ఇబ్బంది పెడుతున్నారో వాటన్నిటికీ త్వరలో సమాధానం చెప్తామని సూచించారు. వచ్చేది మన ప్రభుత్వమే మన సర్పంచులకు రెండంతలు నిధులు ఇచ్చి గ్రామాలను అభివృద్ధి చేసుకుందామని తెలిపారు. ఈ కార్యక్రమంలో మాజీ జడ్పీటీసీలు వామన్ గౌడ్, విశ్వేశ్వర్, మాజీ ఎంపీపీ గుంత మల్లేష్, మాజీ సీడీసీ చైర్మన్ చెన్నకేశవ రెడ్డి, కొండారెడ్డి, గుంత మల్లేష్, గాడిల ప్రశాంత్, వైస్ ఎంపీపీ వడ్డే శ్రీనివాసులు, కానాయపల్లి సర్పంచ్ బొంతం శిరీష సాయి, ఉప సర్పంచ్ అంజి నాయక్, వార్డు సభ్యులు కొత్త వెంకటయ్య, బుగ్గపల్లి చిన్న వెంకటయ్య, పద్మ, సరోజ, బిఆరెస్ గ్రామ అధ్యక్షులు హోటల్ రాజు, బిఆరెస్ నాయకులు నరోత్తమ్ రెడ్డి, రావుల గోపాల్ రెడ్డి, శేఖర్ గౌడ్, నక్కల శాంతన్న, అంజన్న, వెంకటేష్, గోవర్ధన్, రవీందర్ గౌడ్, మొగులయ్య, వాకిటి నర్సింహా, కొత్త నర్సింహా, నక్కల చిన్న నర్సింహా, బాజ గిరన్న, ఉప్పరి శ్రీను, పెద్ద కుర్మయ్య, బాబు, విజయ్, గంగాధర్, ప్రభుదాస్, లక్ష్మణ్ తదితరులు పాల్గొన్నారు.

## ఓపి సేవలు చేయనున్న వరంగల్ సూపర్ స్పెషాలిటీ

**దసరా రోజున ప్రారంభానికి చర్యలు**

**పూర్తిస్థాయి కార్పొరేట్ వైద్యం అందించనున్న ప్రభుత్వం : పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి**

**వరంగల్, అక్షిత బ్యూరో:** వరంగల్‌లో నిర్మాణంలో ఉన్న సూపర్ స్పెషాలిటీ ఆసుపత్రిని త్వరగా పూర్తి చేసి ప్రజలకు అందుబాటులోకి తీసుకురావడమే లక్ష్యంగా రాష్ట్ర ప్రభుత్వం ముందుకు సాగుతోంది. ఇందులో భాగంగా గురువారం ఆసుపత్రి నిర్మాణ పనులను వరంగల్ జిల్లా ఇన్‌చార్జి మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి, మంత్రి ధనసరి సీతక్క, ముఖ్యమంత్రి సలహాదారు వేం నరేందర్ రెడ్డి, వరంగల్ పశ్చిమ ఎమ్మెల్యే నాయిని రాజేందర్ రెడ్డి, కుడా చైర్‌పర్సన్ గుండు సుధారాణి తదితర రాష్ట్ర, జిల్లా నాయకులు, అధికారులు పరిశీలించారు. ప్రస్తుతం కొనసాగుతున్న నిర్మాణ పనుల పురోగతిని అధికారులను అడిగి తెలుసుకున్నారు. ఈ కార్యక్రమానికి స్థానిక ఎమ్మెల్యే కొండా సురేఖ గైర్హాజరు అయ్యారు.

**ఓపి సేవలు దసరాకు ప్రారంభం**

అనంతరం నిర్వహించిన మీడియా సమావేశంలో మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి మాట్లాడుతూ.. గత ప్రభుత్వం అసంపూర్తిగా వదిలేసిన నూతన ఆసుపత్రి నిర్మాణ పనులను వేగవంతం చేసి తుది దశకు తీసుకొచ్చామని తెలిపారు. దసరా సందర్భంగా నూతన ఆసుపత్రిలో ఓపీ సేవలను ప్రారంభిస్తామని వెల్లడించారు. ఈ ఆసుపత్రి అందుబాటులోకి వస్తే ఉత్తర తెలంగాణ ప్రజలకు మెరుగైన వైద్య సేవలు అందుబాటులోకి



వస్తాయని పేర్కొన్నారు.

**హైదరాబాద్ తరహాలో పూర్తిస్థాయి వైద్య సేవలు**

రాష్ట్ర ప్రభుత్వం విద్య, వైద్య రంగాలకు పెద్దపీట వేస్తోందని మంత్రి తెలిపారు. రాష్ట్రంలో ఆర్థిక సంక్షోభ పరిస్థితులు ఉన్నప్పటికీ ప్రజలకు మెరుగైన వైద్యం అందించాలనే లక్ష్యంతో ఆసుపత్రి నిర్మాణ పనులను పూర్తి చేసే దిశగా చర్యలు చేపట్టినట్లు వివరించారు. నూతన ఆసుపత్రిలో ఓపీ సేవలు ప్రారంభమైతే రోగుల సంఖ్య పెరిగే అవకాశం ఉందని, నిమ్స్‌లో ఎలాంటి వైద్య సేవలు అందుతున్నాయో అదే తరహాలో వరంగల్ సూపర్ స్పెషాలిటీ ఆసుపత్రిలోనూ సేవలు అందించేందుకు కృషి చేస్తామని మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి స్పష్టం చేశారు. ఉత్తర తెలంగాణ ప్రజలు మెరుగైన వైద్యం కోసం ఇతర ప్రాంతాలకు వెళ్లాల్సిన అవసరం తగ్గించి, వరంగల్‌లోనే ఆధునిక వైద్య సేవలు అందించాలనే లక్ష్యంతో ప్రభుత్వం ముందుకు సాగుతోందని ఈ సందర్భంగా తెలిపారు. పూర్తిస్థాయిలో నవంబర్లో గానీ డిసెంబర్ మొదటి వారంలో పూర్తిస్థాయి సేవలు అందించనున్నట్లు తెలిపారు.



## కరెంట్ సరఫరాలో కాంగ్రెస్ ప్రభుత్వం పూర్తిగా విఫలం

**వైఫల్యాన్ని అధికారులపై నెట్టడం దురదృష్టకరం**

**రైతులకు 24 గంటల ఉచిత విద్యుత్ అందించిన ఘనత కేసీఆర్ ప్రభుత్వానిదే**

**సత్తుపల్లి మాజీ ఎమ్మెల్యే సండ్ర వెంకట వీరయ్య**

**సత్తుపల్లి, అక్షిత న్యూస్:**

రాష్ట్రంలో విద్యుత్ సరఫరా విషయంలో కాంగ్రెస్ ప్రభుత్వం పూర్తిగా విఫలమైందని, తన వైఫల్యాలను కప్పిపుచ్చుకునేందుకు ముఖ్యమంత్రే అధికారులపై నెపం నెట్టే ప్రయత్నం చేయడం అత్యంత దురదృష్టకరమని బీఆర్ఎస్ రాష్ట్ర నాయకులు, సత్తుపల్లి మాజీ ఎమ్మెల్యే సండ్ర వెంకట వీరయ్య విమర్శించారు. గురువారం సత్తుపల్లిలో నిర్వహించిన విలేకరుల సమావేశంలో ఆయన రాష్ట్రంలో నెలకొన్న విద్యుత్ సమస్యలు, గత ప్రభుత్వ హయాంలో విద్యుత్ రంగంలో చేపట్టిన అభివృద్ధి కార్యక్రమాలను ప్రస్తావిస్తూ కాంగ్రెస్ ప్రభుత్వ తీరుపై తీవ్రస్థాయిలో మండిపడ్డారు.

రాష్ట్రంలో విద్యుత్ సమస్యలను పరిష్కరించి రైతులను ఆదుకోవాల్సిన ప్రభుత్వం, తన బాధ్యతను విస్మరించి అధికారులపై నెపం నెట్టడం బాధాకరమని సండ్ర వెంకట వీరయ్య అన్నారు. అధికారులపై పట్టు సాధించలేక పోతున్న ముఖ్యమంత్రి, "మీరు నా మాట వినట్లేదు" అంటూ వ్యాఖ్యానించడం పాలనలోని వైఫల్యానికి నిదర్శనమని విమర్శించారు. గోదావరిఖనిలో బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ సింగరేణి బొగ్గు ఉత్పత్తి, విద్యుత్ ఉత్పత్తికి సంబంధించిన వాస్తవాలను ప్రజల ముందుంచే ప్రయత్నం చేశారని గుర్తుచేశారు. గత నెల రోజులుగా రాష్ట్రంలోని పలు ప్రాంతాల్లో విద్యుత్ సమస్యలపై ప్రజలు, రైతులు సబ్‌స్టేషన్ల ఎదుట ఆందోళనలు చేస్తున్నా ప్రభుత్వం పట్టించుకోవడం లేదని ఆరోపించారు.

ప్రజా సమస్యల పరిష్కారంపై దృష్టి సారించకుండా ఢిల్లీ పర్యటనలు, రాజకీయ కార్యకలాపాలకే ప్రాధాన్యత ఇస్తోందని విమర్శించారు. ఈసమావేశంలో మాజీ మున్సిపల్ చైర్మన్ కూసంపూడి మహేష్, మాజీ జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ కొత్తూరు ఉమామహేశ్వరరావు, శీలపురెడ్డి హరికృష్ణ రెడ్డి, కూసంపూడి రామారావు, మల్లూరి అంకమ్మరాజు, అమరవరపు కృష్ణారావు, మోదుగు పుల్లారావు, బెల్లంకొండ రాము, చాంద్ పాషా, పర్వతనేని వేణు, వల్లభనేని పవన్, నడ్డి ఆనందరావు, మేకల నరసింహారావు, జొన్నలగడ్డ విజయ్, మోరంపూడి శివ తదితరులు పాల్గొన్నారు.



## గ్రాడ్యుయేట్ ఎమ్మెల్సీ ఓటర్ల నమోదు సహాయ కేంద్రాల ఏర్పాటు

**ప్రారంభించిన తెలంగాణ టూరిజం డెవలప్మెంట్ కార్పొరేషన్ చైర్మన్ పటేల్**

**సూర్యాపేట , అక్షిత బ్యూరో:** మన ప్రజాస్వామ్యంలో ఓటు హక్కు అత్యంత విలువైనదని,ఈ ఎమ్మెల్సీ ఎన్నికల వేళ అర్హులైన ప్రతి పట్టభద్రుడు తమ ఓటు హక్కును నమోదు చేసుకోవడం బాధ్యతగా భావించాలని తెలంగాణ టూరిజం డెవలప్మెంట్ కార్పొరేషన్ చైర్మన్ పటేల్ రమేష్ రెడ్డి కోరారు.అందుకోసం జిల్లా కేంద్రంలో 48వ వార్డు కౌన్సిలర్,కాంగ్రెస్ పార్టీ పట్టణ అధ్యక్షుడు వెలుగు వెంకన్న ఆధ్వర్యంలో నూతనశీగా ఏర్పాటు చేసిన ఉమ్మడి ఖమ్మం- వరంగల్- నల్గొండ జిల్లాల గ్రాడ్యుయేట్ ఎమ్మెల్సీ ఓటర్ల నమోదు సహాయ కేంద్రానికి ఆయన ముఖ్య అతిథిగా హాజరై మున్సిపల్ చైర్ పర్సన్ మొరిశెట్టి నివేదిత లక్ష్యాదితో కలిసి ప్రారంభించారు.అనంతరం ఆయన మాట్లాడుతూ ఓటర్ల నమోదు ప్రక్రియపై పట్టభద్రులకు అవగాహన కల్పించడంతో పాటు,నమోదు సమయంలో అవసరమైన సహకారశీ అందించేందుకు ఇటువంటి సహాయ కేంద్రాలు ఎంతగానో ఉపయోగపడతాయని పేర్కొన్నారు. గతంలో నియోజక వర్గంలో 19వేలు ఓటర్లు మాత్రమే ఓటు హక్కు నమోదు చేసుకో గలిగారని,ఈసారి 60 వేలకు పైచిలుకు ఓటర్లు నమోదు చేసుకునేలా ఆయా వార్డులతో పాటు,గ్రామాల్లోనూ హెల్ప్ డెస్క్ లను ఏర్పాటు చేయనున్నట్లు చెప్పారు.ఈ నమోదులో కుల,మత,లింగ భేదంతో సంబంధం లేకుండా ఈ ఓటర్ నమోదు ప్రక్రియలో పాల్గొనాల్సి అవసరం ఉందన్నారు.అందుకోసం అర్హత కలిగిన ప్రతి ఒక్కరూ ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకొని తమ ఓటును నమోదు చేసుకోవాలని కోరారు. గ్రాడ్యుయేట్ ఎమ్మెల్సీ ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ అభ్యర్థిగా నిలబడిన విద్యావేత్త, ఉత్తముడు,గోల్డ్ మెడలిస్ట్ రాంరెడ్డి సర్వోతమ్ రెడ్డిని అత్యధిక మెజారిటీతో గెలిపించాలని పట్టభద్రులను కోరారు.నవంబర్ 6వ తేదీలోపే ఈ ఓటర్ నమోదు ప్రక్రియలో భాగస్వాములు కావాలని కోరారు.ఈ కార్యక్రమంలో మున్సిపల్ వైస్ చైర్మన్ షఫీ ఉల్లా,కాంగ్రెస్ పార్టీ జిల్లా ఉపాధ్యక్షులు ముదిరెడ్డి రమణారెడ్డి, వార్డు కౌన్సిలర్లు నాగుల వాసు,బానోతు సైదులు,పార్టీ నాయకులు పోలగాని కృష్ణ,వల్దాస్ దేవేందర్,భైరబోయిన శ్రీనివాస్,తండు శ్రీనివాస్ గౌడ్,తప్పి గాంధీ,ఆలేటి మాణిక్యం,రాచకొండ శ్రీనివాస్,సికిందర్ అలీ,తాటిపాముల శ్రీనివాస్,తదితరులు పాల్గొన్నారు.



## లోకేశ్వరం బామ్ని,కె రూట్‌లో యథావిధిగా బస్సులు నడపాలి

**ఆర్టీసి డిపో మేనేజర్‌కు సర్పంచుల వినతి...**

**బస్సు ట్రిప్పుల తగ్గింపుతో అల్లాడుతున్న ప్రయాణికులు...**

**లోకేశ్వరం, అక్టోబర్ 15 అక్షిత న్యూస్ :** నిర్మల్ జిల్లా భైంసా నుంచి లోకేశ్వరం మండల కేంద్రం తో పాటు నగర్,గాడ్ చందా,బామ్ని,కె రూట్‌లో ఆర్టీసీ బస్సు ట్రిప్పులను తగ్గించడంతో ప్రయాణికులు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు.ఈ నేపథ్యంలో తగ్గించిన ట్రిప్పులను వెంటనే పునరుద్ధరించి, యథావిధిగా బస్సులు నడపాలని కోరుతూ ఆయా గ్రామాల సర్పంచులు భైంసా ఆర్టీసీ డిపో మేనేజర్‌కు వినతిపత్రం సమర్పించారు.



గతంలో ఈ మార్గంలో నడిచే బస్సు ట్రిప్పులను కుదించడంతో గ్రామీణ ప్రాంత ప్రజలకు రవాణా కష్టాలు మొదలయ్యాయని సర్పంచులు ఆవేదన వ్యక్తం చేశారు.గాడ్ చందా,బామ్ని కె,నగర్, పిప్రి,తదితర గ్రామాల ప్రజలు నిత్యవసర పనులు,వైద్యం,ఇతర అవసరాల నిమిత్తం రోజూ భైంసాకు వెళ్లేందుకు పూర్తిగా ఆర్టీసీ బస్సుల మీదే ఆధారపడుతున్నారని గుర్తుచేశారు. అకస్మాత్తుగా ట్రిప్పులు తగ్గించడంతో సమయానికి గమ్యస్థానాలకు చేరుకోలేక విద్యార్థులు, ఉద్యోగులు, వృద్ధులు నానాపాట్లు పడుతున్నారని వివరించారు. ప్రజల రవాణా ఇబ్బందులను అధికారులు సానుకూలంగా పరిశీలించాలని వారు కోరారు. గతంలో మాదిరిగానే బస్సు ట్రిప్పులను పునరుద్ధరించి, గ్రామీణ ప్రజలకు మెరుగైన రవాణా సౌకర్యం కల్పించేలా తక్షణ చర్యలు తీసుకోవాలని డిపో మేనేజర్‌ను విజ్ఞప్తి చేశారు.

ఈ కార్యక్రమంలో బామ్ని కె గ్రామ సర్పంచ్ శాపురం రాణి రాజు,నగర్ గ్రామ సర్పంచ్ గడ్డం బచ్చన్న తదితరులు పాల్గొన్నారు...

## వచ్చే ఎమ్మెల్సీ ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి సర్వోత్తమ్ రెడ్డి గెలుపు ఖాయం

**వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్ పర్సన్ వేపూరి తిరుపతమ్మ సుధీర్**

**నడిగూడెం, అక్షిత న్యూస్:** రాబోయే ఉమ్మడి నల్లగొండ జిల్లా ఖమ్మం వరంగల్ పట్టభద్రుల ఎమ్మెల్సీ కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి విద్యావంతుడు రామ్ రెడ్డి సర్వోత్తమ్ రెడ్డి గెలుపు ఖాయమని కోదాడ వ్యవసాయం మార్కెట్ కమిటీ చైర్ పర్సన్ వేపూరి తిరుపతమ్మ సుధీర్ అన్నారు.

గురువారం మండల కేంద్రంలో మండల యూత్ కాంగ్రెస్ అధ్యక్షులు, గుండు మహేందర్



గౌడ్,ఉపాధ్యక్షులు పగిళ్ల ఉపేందర్ ఆధ్వర్యంలో, ఎమ్మెల్సీ ఎన్నికల నమోదు కార్యక్రమ ప్రచార కార్యక్రమాన్ని మండల పార్టీ అధ్యక్షుడు బిక్షపతి తో కలిసి యూత్ కాంగ్రెస్ జెండా ఊపి ప్రచార కార్యక్రమాన్ని ప్రారంభించారు.అనంతరం చైర్ పర్సన్ మాట్లాడుతూ మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి ఎమ్మెల్యే ఉత్తమ్ పద్మవతి రెడ్డిల ఆధ్వర్యంలో కోదాడ హుజూర్ నగర్ తోపాటు సూర్యాపేట జిల్లా అన్ని రంగాలలో అభివృద్ధి చెందుతుందన్నారు గ్రాడ్యుయేషన్ పూర్తి చేసిన ప్రతి యువతి యువకులు ఓటు నమోదు కొరకు అప్లికేషన్ చేసుకోవాలని విజ్ఞప్తి చేశారు

ఈ కార్యక్రమంలో నడిగూడెం సర్పంచ్ దున్న శ్రీనివాస్,ఉప సర్పంచ్ నాగరాజు, గుండు శీను యూత్ కాంగ్రెస్ గ్రామ శాఖ అధ్యక్షుడు పల్లపు గోపాల్, వెంకట్ రెడ్డి, బీసీ సెల్ అధ్యక్షుడు కాసాని శివ, విజయ రామారావు, మండల వార్డు మెంబర్ ఫోరం అధ్యక్షుడు మిరియాల శీను,రామకృష్ణ కాంగ్రెస్ పార్టీ నాయకులు యూత్ కాంగ్రెస్ నాయకులు పాల్గొన్నారు.

Edited, Printed, Published & Owned by Mathangi Guruvaiah, and Printed at Spoorthi Publications, H.No.7-1059/1, Bangarugadda, Miryalaguda, Nalgonda District - Telangana, and Published at H.No.7-1059/1,Bangarugadda, Miryalaguda, Nalgonda District - Telangana. Editor : Mathangi Guruvaiah, Email : akshithadaily@gmail.com, Cell: 9000556444 RNI NO.APTEL/2011/37073